


న్యూస్-9 ®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 22 | వెల : 4 | శనివారం 04 జనవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

## నేను ఎలా జీవిస్తున్నానో ప్రజలకు తెలుసు

# కావాలంటే అద్దాల మేడలో ఉండేవాడ్నీ

### : ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 3:** మోదీ తన కోసం ఏమీ నిర్మించుకోలేదన్న విషయం ఈ దేశ ప్రజలకు తెలుసు అని, కానీ పేద ప్రజల కోసం మాత్రం నాలుగు కోట్ల ఇళ్లు నిర్మించినట్లు ప్రధాని తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. నేను కూడా అద్దాల మేడ కట్టుకునేవాడిని అంటూ ఆమ్ ఆద్మీ పార్టీని ఆయన విమర్శించారు. ఇటీవల నిర్మించిన ఢిల్లీ సీఎం నివాసం కోసం భారీ మొత్తంలో ఖరీదైన వస్తువులను వాడారు. దానిపై ఆరోపణలు వస్తున్నాయి. పబ్లిక్ వర్క్స్ శాఖ రిలీజ్ చేసిన ఇన్వెంటరీలో విస్తుపోయే లెక్కలు ఉన్నాయి. సీఎం బంగ్లా కోసం చాలా హైఎండ్ ఎలక్ట్రానిక్ వస్తువుల్ని వాడినట్లు ఉన్నది. దీంతో బీజేపీ, ఆమ్ ఆద్మీ మధ్య రాజకీయ వేడి చెలరేగింది. గత పదేళ్ల



నుంచి ఢిల్లీని ఆపద చుట్టేసిందని, అన్నాహజారేను ముందు పెట్టి, కొందరు నిజాయితీలేని వాళ్లు ఢిల్లీని ఆపదలోకి నెట్టేశారని, ఆప్ పార్టీ.. ఢిల్లీపై ఆపదలా పడి, మొత్తం దోచేసు కుంటోందని ప్రధాని విమర్శించారు. రాజకీయ, ఆర్థిక స్థిరత్వానికి ఇండియా సింబల్‌గా మారిందన్నారు. 2025లో భారత పాత్ర మరింత బలపడిందన్నారు. ఈ ఏడాది ప్రపంచ పట్టికలో ఇండియాను మరింత ఉన్నత స్థానంలో నిలపాలన్నారు. ఇండియాను అతిపెద్ద ఉత్పత్తి దేశంగా మార్చాలన్నారు. ఢిల్లీ అభివృద్ధికి ఇది చాలా ముఖ్యమైన రోజు అని ప్రధాని మోదీ తన ట్వీట్‌లో వెల్లడించారు. జుగ్గి-జోప్రి అర్బన్ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు చెందిన 1675 ఫ్లాట్లను ప్రధాని మోదీ ఆవిష్కరించారు. అశోక్ విహార్ ఏరియాలోని స్వాభిమాన్ అపార్ట్‌మెంట్‌లో నిర్మించిన ఈబ్ల్యూఎస్ ఫ్లాట్లకు చెందిన లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేశారు. **మహిళా సాధికారతలో సావిత్రీబాయి పూలే మార్గదర్శి: మోడీ** మహిళా సాధికారతలో సావిత్రీబాయి పూలే మార్గదర్శి అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. శుక్రవారం సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఆమెకు ప్రధాని నివాళులర్పించారు. ఆమె విద్య, మార్గదర్శి అని ఎక్స్‌లో పేర్కొన్నారు.

## చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

### ప్రతి ఒక్కరూ పూలేను ఆదర్శంగా తీసుకోవాలని : సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 3 :** ప్రతి ఒక్కరూ చదువుల తల్లి, భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఆమె విద్యాభివృద్ధికి కెంతో కృషి చేశారని కొనియాడారు. ఆ రోజుల్లోనే మహిళా సాధికారిత కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. శుక్రవారం ఆమె జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆ మహనీయురాలికి నివాళులు అర్పించారు. జూబ్లీహి ల్స్‌లోని



సీఎం నివాసంలో సావిత్రీ బాయి పూలే చిత్రప టానికి పూల మాలలు వేసి నివా ళులు అర్పించారు. సామాజిక అసమానతలు, లింగ వివక్ష వంటి అనేక సామాజిక రుగ్మ తలపై సావిత్రీబాయి పూలే అనేక పోరాటాలు చేశారని సీఎం రేవంత్ రెడ్డి కొనియా డారు సమాజ హితం కోసం ఆ మహనీయురాలు చేసిన సేవలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. కాగా, మహిళలు, ఆడపిల్లల చదువు కోసం చేసిన విశేష సేవలకు గానూ ప్రతి ఏటా జనవరి 3న వారి సేవలు స్మరించుకుంటూ అధి

## తెలంగాణలో పెరిగిన చలితీవ్రత



**హైదరాబాద్,జనవరి3:** తెలంగాణలో రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతోందని వాతావరణ శాఖ వెల్లడించింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదు అవుతున్నట్లు తెలిపింది. రాష్ట్రంలో ఈశాన్య గాలులు చురుకుగా వీస్తుండటంతో చలి తీవ్రత మరింత పెరిగిందని పేర్కొంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంది. ఆదిలాబాద్ జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రత 12.8 డిగ్రీల నుంచి 7.2 డిగ్రీలకు పడిపోయిందని తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాలకు రెండు రోజుల పాటు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. అత్యంత కనిష్ఠంగా హెచ్‌సీయూలో 8.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బీహెచ్‌ఈఎల్ వద్ద 8.8, రాజేంద్రనగర్‌లో 9.4, మౌలాలీలో 9.6, శివరాంపల్లిలో 10.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. దీంతో ప్రజలు చలికి వణికిపోయారు. శుక్రవారం రాత్రి కూడా ఇలాగే ఉంటుందని, ఉష్ణోగ్రతలు అతి తక్కువకు పడిపోతాయని వాతావరణ శాఖ తెలిపింది.

## నాలెడ్జ్ ఎకానమీలో

# ఉన్నత స్థితికి ఎదగాలి

### హెచ్ఐసీసీ వేదికగా ప్రపంచ తెలుగు సమాఖ్య వేడుకలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన చంద్రబాబు

**హైదరాబాద్,జనవరి3:** నాలెడ్జ్ ఎకానమీలో తెలుగువారు మరింత ఉన్నత స్థితికి ఎదగాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఏఐ, డీప్ టెక్నాలజీని తెలుగువాళ్లు అందిపుచ్చుకోవాలన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా ఏర్పాటు చేసిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభలను చంద్రబాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్టీ




ఆర్ చేతుల మీదుగా తొలిసారి ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. 'అనంతపురం నుంచి ఆదిలాబాద్ వరకు..శ్రీకాకుళం నుంచి పాలమూరు వరకు ఎక్కడ ఉన్నా తెలుగువారంతా ఒక్కటే.. అదే తెలుగుజాతి. తెలంగాణ, ఏపీ, ఆస్ట్రేలియా, అమెరికా.. ప్రపంచ నలుమూలల నుంచి ఇక్కడకు వచ్చారు. వివిధ దేశాల సమాఖ్యల అధ్యక్షులు ఇక్కడకు వచ్చారు. నా జీవితంలో ఇది ఎంతో సంతోషకరమైన రోజు. ప్రతి రెండేళ్లకు ఒకసారి ఈ ఉత్సవాలు నిర్వహిం చుకుంటున్నాం. తెలుగు భాష, సంప్రదాయాలు, సంస్కృతిపై ఇష్టం, గౌరవంతో ప్రపంచ నలుమూలల వచ్చారు.

## ఫార్ములా ఈ కార్ రేసు కేసులో

# అధికారులకు మళ్లీ పిలుపు

### 8,9 తేదీల్లో రావాలని ఆదేశం

**హైదరాబాద్, జనవరి 3 :** ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ విచారణ నిమిత్తం అధికారులకు మళ్లీ పిలుపునిచ్చింది. ఈనెల 8, 9 వ తేదీల్లో బీఎల్ఎన్‌రెడ్డి, అరవింద్‌కుమార్‌లకు రావాల్సిందిగా పిలిచింది. అయితే తమకు కొంత సమయం కావాలని, రెండు, మూడు వారాలపాటు సమయం కావాలని అధికారులు కోరారు. దీంతో ఈనెల 8, 9 తేదీల్లో తప్పకుండా హాజరుకావాలని ఈడీ నోటీసులు పంపింది. కాగా ఫార్ములా ఈ కారు రేసు కేసులో హెచ్ఎండీఏ మాజీ చీఫ్



ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి గురువారం ఈడీ విచారణకు హాజరు

కాలేదు. తనకు కొంత సమయం కావాలని ఆయన ఈ మెయిల్ ద్వారా ఈడీ అధికారులను కోరారు. దీనికి వారు సానకూలంగా స్పం దించి.. మరోసారి పిలుస్తామని జవాబు ఇచ్చారు. శుక్రవారం విచారణకు హాజరు కావాల్సిన సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ కూడా తాను రాలేనని, మరో తేదీ ఇవ్వాలని కోరారు. దీంతో ఆయనను కూడా మరో రోజు విచారణకు పిలుస్తామని అధికారులు తెలిపారు. ఫార్ములా-ఈ కారు రేసు వ్యవహారంలో ఏసీబీ కేసులో కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పు రిజర్వ్‌లో ఉంది. ఆ తీర్పు వచ్చిన తర్వాత విచారణకు హాజరయ్యే విషయంపై నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## గ్రేటర్ హైదరాబాద్‌లో పక్కాగా

# మంచినీటి వ్యవస్థ



- రాబోయే 25 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ప్లాన్
- జలమండిలి బోర్డు సమావేశంలో సిఎం రేవంత్ దిశానిర్దేశం

**హైదరాబాద్,జనవరి3:** రాబోయే 25 ఏండ్ల భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకొని, గ్రేటర్ హైదరాబాద్ సిటీలో మంచినీటి సరఫరాకు సరిపడే మౌలిక సదుపాయాల ప్రణాళికను తయారు చేయాలని ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి జలమండలి అధికా రులను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ సిటీ విస్తరణను దృష్టిలో పెట్టుకొని 2050 సంవత్సరం నాటికి పెరిగే జనాభా అవసరాలకు సరిపడేలా భవిష్యత్ ప్రణాళిక ఉండాలని దిశానిర్దేశించారు. ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ ప్లాన్ ను రూపొందించాలని, అవసరమైతే ఏజెన్సీలు, కన్సల్టెన్సీలతో అధ్యయనం చేయించాలని అన్నారు.

## నటుడు అల్లు అర్జున్‌కు ఊరట

### సంధ్యా థియేటర్ ఘటనలో రెగ్యులర్ బెయిల్ మంజూరు



**హైదరాబాద్,జనవరి3 :** సినీనటుడు అల్లు అర్జున్ కు నాంపల్లి కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. అల్లు అర్జున్ పిటిషన్‌పై ఇటీవల వాదనలు ముగియగా.. నాంపల్లి కోర్టు శుక్రవారం తీర్పు వెలువ రించింది. రూ.50వేలు, రెండు పూచీకత్తులను సమర్పించాల్సిందిగా న్యాయస్థానం ఆదేశించింది.'పుష్ప2' బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్‌పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. నాంపల్లి కోర్టు రిమాండ్ విధించడంతో పోలీసులు ఆయన్ను జైలుకు తరలించారు. హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో అల్లు అర్జున్ విడుదలయ్యారు.

## రెండు వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ

# పెట్టుబడులే లక్ష్యం

### : మల్లు భట్టి విక్రమార్క



**సంగారెడ్డి,జనవరి 3 :** కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ స్పీకర్ మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో 2030 నాటికి రెండు వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ సర్కార్ పనిచేస్తోందని తెలిపారు. కందిలోని ఐఐటీ హైదరాబాద్‌లో ఆస్ట్రేలియా-ఇండియా క్రిటికల్ మినరల్స్ హబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండ్రోజుల వర్క్‌షాప్ కార్యక్రమంలో భట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్క్ షాప్‌ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఖనిజ ఉత్పత్తుల కోసం ఐఐటీ హైదరాబాద్‌తో సింగరేణి ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. దేశ ప్రగతిలో ఐఐటీలది కీలక పాత్రని, మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఈ ఆధునిక దేవాలయాలైన ఐఐటీలకి అంకురార్పణ చేశారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఐఐటీ హైదరాబాద్ విద్యాసంస్థ కాదని, ఆవిష్కరణలకు కేంద్ర బిందువని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఫ్లోటింగ్ సోలార్‌పై పెట్టుబడులు పెడుతామని, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తెలంగాణను చెప్పుకొచ్చారు.

# మహిళా లోకానికి సావిత్రిబాయి పూలే స్ఫూర్తి

## కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలి

### జ్యోతిబా పూలే జయంతి అంటే ఆడబిడ్డల పండుగ : ఎంఎల్‌సీ కవిత



**హైదరాబాద్,జనవరి 3 :** కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆమె కోరారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఇందిరాపార్క్‌లో నిర్వహించిన బీసీ సంఘాల మహాసభలో ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిబాపూలే సతీమణి సావిత్రిబాయి పూలే 194వ జన్మదినమని, దేశంలోని ఆడబిడ్డలందరికీ నేడు పండగ దినమని కవిత చెప్పారు. సావిత్రబాయి పూలే పులి బిడ్డ అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. "సావిత్రిబాయిపూలే ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. చరిత్ర తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తు నిర్మాణం చేస్తారన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో బీసీలకు ఏం జరిగిందో ఒక్కసారి ఆలోచించాలని కోరారు. చాలా మంది కులం లేదని, కులరహిత సమాజం నిర్మిస్తామని గొప్పగొప్ప మాటలు చెప్తారు, కానీ భారతదేశంలో కులాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ కులాల ఆధారంగానే జీవిస్తు న్నారన్నారు. అందుకే ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం రాసిన పెద్దలు కొన్ని హక్కులు కల్పించారని కవిత గుర్తు చేశారు. రాజ్యాంగం రాసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కు దేశ ప్రజలందరూ చేతిలెత్తి మెక్కాలన్నారు. ఆయన హక్కులు కల్పించకపోతే ఎస్సీ, ఎస్టీలకు ఇప్పటికీ ఎటువంటి ఫలాలు దక్కేవి కాదని పేర్కొన్నారు. అలాగే బీసీలోని అన్ని కులాలకు రాజ్యాంగంలో రక్షణ కల్పిస్తే బాగుండేదని అన్నారు. 1953లో అప్పటి ప్రధాని నెహ్రూ బీసీలపై అధ్యయనం చేయడానికి కాకా కాలేల్కర్ కమిషన్ వేశారని, పాపం ఆ పెద్దమనిషి రెండేళ్లు శ్రమించి రిపోర్టు ఇస్తే నెహ్రూ దాన్ని తిరస్కరించారన్నారు. ఇది చరిత్ర, కాదనలేని వాస్తవం. మండల్ కమిషన్ రిపోర్టును పదేళ్లపాటు బీరువాలో పెట్టారన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాల



**వరంగల్:** వర్ధన్నపేట పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లైయ్ హమాలీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సివిల్ సప్లైయ్ గోదాంముందు కార్మికులు మూడోవ రోజు సమ్మెలో పాల్గొన్న కార్మికులు

## ప్రైవేట్ ఔట్సోర్సింగ్ మరియు స్వచ్ఛ భారత్ ఆటో ట్రాలీ డ్రైవర్స్ కార్మికుల సమస్యలు ఆందోళన



**వరంగల్.** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ప్రైవేట్ ఔట్సోర్సింగ్ మరియు స్వచ్ఛ భారత్ ఆటో ట్రాలీ డ్రైవర్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జేఏసీ వరంగల్ మరియు హనమకొండ శాఖ ఆధ్వర్యంలో ఆందోళన

## మహిళాభ్యున్నతికి కృషిచేసిన గొప్ప సంస్కర్త సావిత్రి భాయి పూలే



**దేశాయిపేట :** మహిళలలో విద్యాభ్యున్నతి కోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషి నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని సీకేఎం ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి శశిధర్ రావు కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం ఆదేశానుసారం దేశాయిపేట లోని సికేఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ. శశిధర్ రావు మాట్లాడుతూ జాతీయ ఉద్యమ కాలంలో స్త్రీ విద్య వ్యాప్తి కోసం బాలిక పాఠశాలలు స్థాపించి మహిళల్లో చైతన్య స్ఫూర్తిని రగిలించిన గొప్ప ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. నిమ్న, బలహీన వర్గాల అనుసరించిన వివక్షను నిరసించి విద్య ద్వారా చైతన్యం నింపారని ఇలాంటి గొప్ప సంస్కర్తల స్ఫూర్తిని యువ తరం అందిపుచ్చుకొని నిరంతరం అధ్యయనం చేయాలని సూచించారు. అనంతరం సావిత్రిబాయి పూలే పై డాక్యుమెంటరీ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ .ధర్మారెడ్డి, సహాయ ఆచార్యులు డాక్టర్ కే .ఎల్. వి .వరప్రసాదరావు, డాక్టర్ పి. సతీష్ కుమార్, గ్రంథ పాలకులు ఎస్. అనిల్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ ఎన్. స్రవంతి, పి. సుమన్, సూపరిండెంట్ జి శ్రీనివాస్, బోధన, బోధ నేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు



శుక్రవారం వరంగల్ పోలీసు కమీషనర్ అంబర్ కిశోర్ జా ఐ,పి,స్ ను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఏఐసిసి సభ్యులు, సీనియర్ కాంగ్రేసు నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.

## మేరీనా బీచ్ లో గల్లంతైన సాయి సంతోష్ రెడ్డి మృతదేహం లభ్యం

**– ప్రత్యేక చొరవ చూపిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి మృతుడి బంధువుల కృతజ్ఞతలు**



**తమిళనాడు** రాష్ట్రం చెన్నై నగరంలోని మేరీనా బీచ్ లో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఈ నెల 1 వ తేదీన గల్లంతైన విద్యార్థి సాయి సంతోష్ రెడ్డి మృత దేహాన్ని శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో ప్రత్యేక గాలింపు బృందాలు గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. సవిత యూనివర్షటిలో బి ఈ మొదటి సంవత్సరం చదువుతున్న సాయి సంతోష్ రెడ్డి (18) మొదటి సంవ త్సరం చదువుతూ నూతన సంవత్సర 2025 జనవరి 1న స్నేహితులతో కలిసి సముద్రం లొకేషన్‌ను సందర్శిస్తుండగా మెరీనా బీచ్ నీటిలో మునిగిపోయారని మృతుడి తండ్రి వెంగళరెడ్డి, బాబాయ్ పక్కిరెడ్డిలు శుక్రవారం చెప్పారు. మృతదేహాన్ని గుర్తించేందుకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక చొరవ తీసుకొని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ దృష్టికి తీసుకెళ్లడంతో సిటీ పోలీసులు (డి6 అన్నా స్క్వేర్ పోలీస్ స్టేషన్) పోలీసులు తమ సామర్థ్యాల మేరకు వెళ్లగా , నేవీ, కోస్ట్ గార్డ్ కూడా పాల్గొని మృత దేహం కనుగొన్నారని వారు వివరించారు. మా బాబు మృతదేహం లభించేందుకు కృషి చేసిన మా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శించిన బొంపెలి దేవేందర్ రావు



**వర్ధన్నపేట, జనవరి 3 (న్యూస్ 9)** పర్వతగిరి మండల పరిధిలోని మాల్య తండ గ్రామంలో పాల్య రాజారాం మరియు బానోతు సాలి అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన ప్రగాఢ సానుభూతి తెలియజేసేనా బొంపెలి దేవేందర్ రావు మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసేనారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్యా శ్రీనివాస్, ఉపసర్పంచ్ బానోతు హము, వార్డు మెంబర్లు నరసిమ్మ ఎస్టి సెల్ అధ్యుడు భూక్యా సోమ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్యా పంతులు లాలు ఈర్య తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ ఆత్రేయపురం మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఉమ్మిడిశెట్టి వెంకటేశ్వరరావు



**ఆత్రేయపురం** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా ఉమ్మిడిశెట్టి మండలం ర్యాలీ గ్రామానికి చెందిన మండల ప్రధాన కార్యదర్శి, సీనియర్ బిజెపి నాయకులు ఉమ్మిడిశెట్టి వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ర్యాలీ గ్రామంలో శుక్రవారం నాడు బిజెపి ఆత్రేయపురం మండల అధ్యక్షుడు నడింపల్లి సుబ్బరాజు అధ్యక్షతన నిర్వహించిన బిజెపి పార్టీ సంస్థాగత ఎన్నికలకు బిజెపి సీనియర్ నాయకులు ఇళ్ల సత్యనారాయణ ఎన్నికల పర్యవేక్షణ అధికారిగా, కొత్తపేట నియోజకవర్గ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు ఎన్నికల అధికారిగా, గూడవల్లి రాంబాబు సహాయ ఎన్నికల అధికారిగావ్యవహరించారు. యువతకు అవకాశాలు ఇవ్వాలనే పార్టీ జాతీయ నాయకత్వం సూచిండంతో వెంకటేశ్వరరావును ఎన్నుకున్నారన్నారు . పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తు ప్రస్తుత మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఉమ్మిడిశెట్టిని మండల అధ్యక్షునిగా కోనసీమ జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ అల్లు భాస్కరరావు ప్రతిపాదించగా మండలంలోని సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఏకగ్రీవంతో ఆమోదించారు ఈ సందర్భంగా 14 సంవత్సరాలుగా మండల బాధ్యతలు నిర్వహిస్తున్న నడుంపల్లి సుబ్బరాజు పార్టీకి చేసిన విశేష సేవలను కొనియాడుతూ పార్టీ మండల కమిటీ అభినందించారు. నూతనంగా ఎన్నికైన వెంకటేశ్వరరావుని మండలంలో పార్టీ బలోపేతానికి పాటుపడాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శిస్టా సూర్య కుటుంబరావు సూచించారు. బిజెపి జిల్లా ట్రెజరర్ చేకూరి రమేష్ వర్మ మాట్లాడుతూ వెంకటేశ్వరరావు గత 14 సంవత్సరాలుగా మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించడం, మండల పార్టీపై పూర్తి అవగాహన కలిగిన ఆయన మండల అధ్యక్షునిగా ఎన్నిక కావడం పార్టీ బలోపేతానికి దోహదపడుతుందన్నారు ఈ సందర్భంగా మండల నూతన అధ్యక్షుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలోని సీనియర్ నాయకులు, కార్యకర్తలు, జిల్లా కార్యవర్గంతో కలసి అందరి ఆశీస్సులతో బిజెపి పార్టీని ముందుకు తీసుకెళ్ళడానికి అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వెంకటేశ్వరరావును పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు. బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గండ్రోతు వీరగోవిందరావు. యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి కాలాబత్తుల చిన్నారి, పిటకా సత్యనారాయణ, పి రాజీవ్ గాంధీ, రావులపాలెం మండల అధ్యక్షుడు కొవ్వూరు వెంకటకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి మంచిగండి కృష్ణ, వానపల్లి శేషగిరిరావు, తాడాల సుబ్రమణ్యేశ్వరరావు, మద్దూరి నిర్మల్ కుమార్, యజ్ఞవరపు అప్పారావు, కాలా బత్తుల అభిరామ్, ప్రబల రవిశంకర్, కె పి శంకర్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు , పాల్గొన్నారు.

## విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలి

**కాఫీ విత్ టీచర్స్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**





**మంథని /పెద్దపల్లి,చేరాలరవీందర్ జనవరి -03 ( న్యూస్ 9):** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులలో ఉపాధ్యాయులు ఆత్మవిశ్వాసం పెంపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధర్మారం మండలాల ఉపాధ్యాయులతో నిర్వహించిన కాఫీ విత్ టీచర్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,.... విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించే ఉపాధ్యాయులు ప్రశంసనీయులని కలెక్టర్ అన్నారు. పాఠశాలకు హాజరైన విద్యార్థులలో ఉన్న ఆత్మ న్యూన్యత భావాన్ని తొలగించి వారిలో విశ్వాసం కలిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మేలు కోసం ఉపాధ్యాయులు చేస్తున్న శ్రమ ను జిల్లా యంత్రాంగం గుర్తిస్తుందని, బాగా పని చేసే ఉపాధ్యాయులకు సిబ్బందికి జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, జిల్లా అకాడమిక్ అధికారి పీఎం షేక్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆధునిక టెక్నాలజీపై ప్రేరణ కల్పించేందుకు సంచార ప్రయోగశాలను ప్రారంభించిన- ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు








**మంథని / హైదరాబాద్, చేర్యాల రవీందర్ నేత, జనవరి -03 (న్యూస్ 9)** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించి వారిలో ఆసక్తి కలిగించేందుకు రూపొందించిన ఫ్యూచరిస్టిక్ ల్యాబ్ ఆన్ వీల్స్ ( ఎఫ్ ఎల్ ఓ డబ్లు ) వాహనాన్ని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం సచివాలయంలో జెండా ఊపి ప్రారంభించారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, వర్చువల్ రియాలిటీ, రోబోటిక్స్, 3 డి ప్రింటింగ్, మెషిన్ లెర్నింగ్ లతో కూడిన పరికరాలు, నిపుణులతో కూడిన ఈ ప్రత్యేక వాహనం 33 జిల్లాల్లోని ప్రభుత్వ స్కూల్ విద్యార్థుల దగ్గరకు వెళ్తుంది. కలామ్ స్ఫూర్తి యాత్ర–33 పేరుతో ఒక స్వచ్ఛంద సంస్థ ఈ వాహనాన్ని రూపొందించింది. దీనికయ్యే వ్యయం లక్ష డాలర్ల సహాయాన్ని కార్పోరేట్ సామాజిక బాధ్యత కింద 'సేల్స్ ఫోర్స్ ఇండియా' సంస్థ అందించింది. ఆధునిక టెక్నాలజీపై విద్యార్థులకు ప్రేరణ కల్పించడంలో ఈ సంచార ప్రయోగశాల ఎంతో ఉపయోగపడుతుందని దానిని ప్రారంభించిన అనంతరం శ్రీధర్ బాబు కొనియాడారు. జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు, డిఇఓలు దీనిని విద్యార్థులకు చేరువయ్యేలా చూసి వారిలో టెక్నాలజీ పట్ల ఆసక్తి కలిగించేందుకు సాయపడాలని ఆయన సూచించారు. వారిలోని సృజనను, నూతన ఆలోచనలను వెలికి తీస్తాయి. కొత్త తరం విద్యార్థులకు ఈ కొత్త తరం టెక్నాలజీపై పరిజ్ఞానం వారికి భవిష్యత్తులో ఎంతో సహాయ పడుతుందని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం నుంచి ఈ కదిలే ప్రయోగశాల 45 రోజుల్లో 33 జిల్లాలకు చేరి విద్యార్థులకు అవగాహన కల్పిస్తుందని శ్రీదర్ బాబు వెల్లడించారు. రెండో దశలో వారికి ఆధునిక టెక్నాలజీని వినియోగించడంలో ప్రాక్టికల్ అనుభవం కలిగిస్తుందని తెలిపారు. తను చదువుకునే రోజుల్లో ఇటువంటి ల్యాబ్ లు అందుబాటులో ఉంటే ఇంకా ఉన్నత స్థాయికి చేరేవాడినని ఆయన అన్నారు. ఫ్యూచరిస్టిక్ ల్యాబ్ ఆన్ వీల్స్ సంస్థకు వందేమాతరం ఫౌండేషన్, తెలంగాణా ఇన్నోవేషన్ సెల్ లు సహకారాన్ని అందించినట్టు సిఇఓ మధులాష్, సలహాదారు వికాస్ కాట్రగడ్డ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహ భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని, చేరాలరవీందర్, జనవరి-03 ( న్యూస్ 9):** మంథని నియోజకవర్గం, రామగిరి మండలం సెంటనరీకాలనీ లోని సాయిరాం గార్డెన్ లో రామగిరి మండలం నాయకుల తో సమావేశం నిర్వహించి ఈనెల 9వ తారీఖున సెంటనరీకాలనీ తెలంగాణ చౌరస్తా లో ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం చేపడుతున్నామని, ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ,జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో రామగిరి మండలానికి చెందిన అన్ని గ్రామాల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కమాన్పూర్ మండలంలో పరామర్శలు... మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్





**మంథని/ పెద్దపల్లి, చేరాల రవీందర్ నేత, జనవరి -03(న్యూస్ 9):** పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం కమాన్పూర్ మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ కోలేటి మారుతి తల్లి సుశీలమ్మ , ఈదునూరి సదానందం లు ఇటీవల మరణించగా వారి చిత్రపటంలకు పూల మాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతి తెలియజేసిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్. వారి కుటుంబ సభ్యులతో పాటు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న మంత్రపురి టాటా ఏసీ డ్రైవర్ అట్టెం శ్రీనివాస్ ముదిరాజ్..



**మంథని, చేరాలరవీందర్ నేత, జనవరి -03 (న్యూస్ 9):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహార్ రావు మండలం తాడిచెర్లకు చెందిన తాండ్ర లక్ష్మణ్ తన స్వాగ్రామునకు వెళ్ళే తొందరలో మంథని ప్రయాణ ప్రాంగణం లో 45,500/- రూపాయల బ్యాగ్ ను పోగొట్టుకోవడం జరిగింది... ఆ సమయం లో మంత్రపురి టాటా ఏసీ యూనీయన్ కు సంబంధించిన బోయిన్ పేట్ కు చెందిన టాటా ఏసీ డ్రైవర్ అట్టెం శ్రీనివాస్ ముదిరాజ్ కి ఆ డబ్బుల బ్యాగ్ దొరకడంతో నిజాయితీ తో పోలీసు స్టేషన్ లో అప్పగించడం జరిగింది..ఈరోజుల్లో ఇంత పెద్ద మొత్తం డబ్బులు నిజాయితీ గా పోలీసు స్టేషన్ లో అప్పగించిన అట్టెం శ్రీనివాస్ ను పోలీసు ఉన్నతాధికారులు అభినందించటం జరిగింది...ఈ కార్యక్రమంలో మంత్రపురి టాటా ఏసీ యూనీయన్ అధ్యక్షులు తీగల సమ్మయ్య, కోశాధికారి రౌతు రమేష్ , మంథని మత్స్యశాఖ అధ్యక్షులు పోతరవేని క్రాంతి కుమార్, తాడిచెర్ల కు చెందిన ఇందారపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు....

**ఏసీపీ మడత రమేష్**




**మంథని / పెద్దపల్లి, చేరాల రవీందర్ నేత, జనవరి -03 ( న్యూస్ 9):** పెద్దపల్లి జిల్లా, గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో చైనా మాంజ పై నిషేధం. ఎవరైనా చైనా మాంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎసీపీ హెచ్చరించారు. సంక్రాంతి సందర్భంగా చైనా మాంజ విక్రయించే దుకాణాలపై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని, సంక్రాంతి పండుగ తర్వాత చైనా మంజా వ్యర్థాల వల్ల పక్షులతోపాటు మనుషులకు హాని కలుగుతోందని గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్ తెలిపారు. చైనా మాంజా అమ్మినా, నిలువ, రవాణా చేసినా ఐదేళ్లు జైలు శిక్ష, జరిమానా ఉంటుందని హెచ్చరించారు.

## జెన్‌కో కార్యాలయం వద్ద అభ్యర్థుల ధర్నా

**హైదరాబాద్, జనవరి 3 :** టీజీ జెన్‌కోలో కొలువుల భర్తీకి సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయి నాలుగు నెలలు గడుస్తున్నా.. ఇప్పటికీ ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో జెన్‌కో రాతపరీక్షలో ఉత్తీర్ణత సాధించి, సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిన అభ్యర్థులంతా.. నియామక పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిన్న జెన్‌కో కార్యాలయం వద్ద నిరసనకు దిగిన విషయం తెలిసిందే. జెన్‌కో అభ్యర్థుల ఆందోళనలపై బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. టీజీ జెన్‌కోలో ఏం జరుగుతుంది..? అపాయింట్‌మెంట్ లెటర్స్ ఎందుకివ్వడం లేదు? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూటిగా ప్రశ్నించారు. జెన్‌కోలో ఏఈ, కెమిస్ట్ పరీక్ష రాసి, ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులు ఎంతకాలం ఎదురుచూపులు చూడాలని ఆర్ఎస్పీ నిలదీశారు. టీచర్లు, స్టాఫ్ నర్సులు, డిగ్రీ కాలేజీ లెక్చరర్లు, ఫిజికల్ డైరెక్టర్లు, గ్రూప్ 4 అభ్యర్థులందరికీ నియామక పత్రాలు ఇచ్చి, వీరికి మాత్రమే ఎందుకు ఇవ్వడం లేదు? అని అడిగారు. సీఎండీ, ఇతర అధికారులేమో ప్రభుత్వం ఇవ్వాలి.. మా చేతిలో ఏం లేదంటరు.. సంబంధిత మంత్రి గారేమో నాలుగు సార్లు కలిసినా పట్టించుకోరు. పరీక్ష నిర్వహిస్తారు.. ఫలితాలు విడుదల చేస్తారు.. వెరిఫికేషన్ చేస్తారు.. ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకుంటరు.. ఆఖరికి బాండ్ పేపర్ కూడా రాయించుకోని రోడ్ల మీద వదిలేస్తరా..? వాళ్లు ఏం పాపం చేసిండ్రు..? వీళ్లు తెలంగాణ ప్రాంతీయులు కాదా..? లేదంటే వీల్లు కూడా నాలుగువేల మంది సర్వ శిక్ష అభియాన్ టీచర్ల మాదిరిగా, రోడ్ల మీద టెంట్లు వేసుకొని ధర్నాలు చేయాలా? ఆలస్యం వెనుక ఉన్న ఆంతర్యం ఏంటి? ఇదేనా ప్రజా ప్రభుత్వం అంటే??? ఇట్లనే ఉంటే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని పారదోలడం ఖాయం అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

# అమ్మతనాన్ని త్యాగం చేసిన త్యాగమూర్తి సావిత్రీబాయి పూలే..

- దేశానికి వెలుగులు అందించిన మహనీయురాలు
- చరిత్ర తెలుసుకుంటేనే గొప్ప వాళ్లుగా కీర్తించబడుతరు - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, చేరాల రవీందర్, జనవరి -03( న్యూస్ 9):** తల్లి అనే అమ్మతనాన్ని త్యాగం చేసిన త్యాగమూర్తి సావిత్రీబాయి పూలే అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల కళాశాలలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు సావిత్రీబాయి పూలే చరిత్ర పుస్తకాలను పంపిణీ చేసి, మహిళా అధ్యాపకులను సన్మానించారు..ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... తల్లి అనే గొప్ప అవకాశాన్ని ఏ ఆడబిడ్డ వదులుకోదని, అలాంటి మాతృత్వాన్ని సైతం లెక్క చేయకుండా దేశంలోని పేద పిల్లలంతా తన పిల్లలుగా బావించి చదువులు నేర్పించిన గొప్ప మహిళ అని ఆయన కొనియాడారు. పూలే అడుగుజాడల్లో నడిచి ఆయన ద్వారా అక్షరజ్ఞానం పొందిన సావిత్రీబాయి పూలే దేశానికే వెలుగులు అందించారని ఆయన గుర్తు చేశారు. అనేక అవమానాలు ఎదుర్కొంటూ ప్రతి మహిళకు అక్షరాలు నేర్పించిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలని ఆయన తెలిపారు. ఎంతో మంది వస్తుంటారు పోతుంటారు కానీ అందులో కొందరినే మనం గుర్తుంచుకుంటామని, అలాంటి వారిలో ప్రతి విద్యార్థి ఉండేలా నడుచుకోవాలన్నారు. ఒకప్పుడు లైబ్రరీల్లోని జ్ఞానం లభించేదని, కానీ ఈనాడు సెల్‌ఫోన్‌లో ఎంతో మంచి ఉంటుందని, అలాంటి మంచిని స్వీకరించాలని ఆయన సూచించారు. చరిత్ర తెలుసుకుంటేనే గొప్పవారిగా కీర్తించబడుతామనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. తాను సావిత్రీబాయి పూలే స్వగ్రామమైన పూనేకు వెళ్లానని, అక్కడ కొంతమంది వారి చరిత్రను వివరించారని ఆయన తెలిపారు. సమాజంలో కులం మతం ప్రబావితం చేస్తుందని, అంబేద్కర్ అందించిన రిజర్వేషన్‌లు లేకపోతే అణగారిన వర్గాలు పైకి వచ్చే అవకాశాలు ఉండవన్నారు. రిజర్వేషన్‌లు అవసరమున్నా కులం మాత్రమే ప్రబావితం చేస్తుందని, సావిత్రీబాయి పూలే ఒక అగ్రకులానికి చెంది ఉంటే సరస్వతీ మాత వచ్చేది కాదని, సరస్వతీ మాత సృష్టించబడిందన్నారు. సావిత్రీబాయి పూలే నిజంగానే చదువులు చెప్పి చదువుల తల్లిగా పేరుపొందిందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ఆనాడు అగ్రవర్ణాల్లోని మహిళలకు అక్షరాలు నేర్పించిన ఘనత సావిత్రీబాయి పూలే అని, ఆచారాలు, కట్టుబాట్లను రూపుమాపిన ఘనత కూడా ఆమెదేనని ఆయన తెలిపారు. సావిత్రీబాయి పూలే బీసీ సామాజిక వర్గానికి చెందడం మూలంగానే సరస్వతీ మాత పక్కన లేదని ఆయన అన్నారు. అంబేద్కర్, పూలే లాంటి గొప్ప మహనీయులు మన కోసం, మన భవిష్యత్ తరాల కోసం ఎన్నో చేశారని, కానీ అన్ని అనుభవిస్తూనే అంబేద్కర్ ఏం చేశాడని అనే వాళ్లు ఉన్నారని అన్నారు. అయినా ఇంకా పది తరాల వరకు అంబేద్కర్, సావిత్రీబాయి పూలేలను మరిచిపోమే ఆస్కారం మాత్రం కనిపించడం లేదన్నారు. పరిపాలించే నాయకుడు ఏ రాజ్యాంగంపై ప్రమాణం చేసి వస్తున్నాడో దాన్ని సరిగ్గా అనుసరించడం లేదనేది వాస్తవమన్నారు. ఈ క్రమంలో ప్రతి విద్యార్థి సావిత్రీ బాయి పూలే గురించి తెలుసుకోవాలని, చరిత్ర చదువాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ప్రాంతంలో అనేక ఏండ్లుగా చరిత్ర కనబడనీయలేదని, మనకు చూపించిన దాంట్లో యాబై శాతం మోసమున్న చరిత్రనే అని ఆయన వివరించారు. మహనీయుల చరిత్ర, వారి ఆశయాలను తెలుసుకుని భవిష్యత్ తరాలకు బాటలు వేయాల్సిన బాధ్యత నేటి తరం విద్యార్థులపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి తగరం సుమలత శంకర్లాల్,అరెల్లి కుమారు, సత్యం, శంకర్ గౌడ్, అనంతరెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కళాశాల అధ్యాపకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళ ఉపాధ్యాయురాల దినోత్సవం వేడుకలు

- విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పనిచేయాలి...
- ప్రతి మండలం నుండి ఒక ఉపాధ్యాయురాలికి సన్మానం - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మంథని / పెద్దపల్లి, చేరాల రవీందర్, జనవరి-03 ( న్యూస్ 9):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.
శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి , జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి మండలం నుంచి ఒక మహిళా ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని సత్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బాలికల విద్య కోసం సావిత్రిబాయి పూలే చాలా కృషి చేశారని, దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళల విద్య కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ప్రారంభించారని అన్నారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మనం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంచే దిశగా ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**మంథని/ పెద్దపల్లి, చేరాల రవీందర్, జనవరి -03 (న్యూస్ 9):** ఆధునిక భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయిని, సామాజిక విప్లవకారిణి, అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి, సమతా విధాత సావిత్రీబాయి పూలే 194 వ జయంతి ని లిమహిళ ఉపాధ్యాయ దినోత్సవం గా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించుకోవాలని ప్రకటించిన నేపథ్యంలో
తల్లీ సావిత్రీబాయి పూలే గారి జయంతి వేడుకలు ప్రభుత్వ ఐటిఐ కళాశాల పెద్దపల్లి లో ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి ,ట్రైనింగ్ ఆఫీసర్లు మల్లికార్జున్, శ్రీనివాస్ తో పాటు అధ్యాపక బృందం, విద్యార్తిని, విద్యార్థులు అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుక లో పలువురు తల్లీ సావిత్రి బాయి పూలే గారి త్యాగాలను కొనియాడారు. తర్వాత విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆటలపోటీలు నిర్వహించి పెన్నులు(కలములు) ప్రధానం చేశారు. కళాశాల లో పని చేస్తున్న మహిళా అధ్యాపకులకు శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.

# సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం

ప్రజా సంఘాల హర్షం... ప్రభుత్వ సామాజిక వైద్యశాలలో పండ్లు పంపని...



**మంథని, చేరాలరవీందర్, జనవరి -03 (న్యూస్ 9):** మంథని మున్సిపల్ పరిధిలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మంథని ప్రభుత్వ సామాజిక వైద్యశాలలో పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా డిమాండ్ చేయడం జరిగిందని,కాంగ్రెస్ ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతి ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. మంథనిలో నిరుపయోగంగా ఉన్న గ్రంథాలయాన్ని అందరికీ అందుబాటులో ఉండే విదంగా తీసుకువచ్చి విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు, మంథని ప్రజానీకానికి ఉపయోగపడేలా ఏర్పాటు చెయ్యాలని అన్నారు.మంథని కేంద్రంలో సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ను కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏల్పుల సురేష్, కెవిపిఎస్ మంథని లింగయ్య, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు బందెల రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# కారంపూడి సీఐ ను మర్యాపూర్వకంగా కలిసిన కాపు టిడిపి నాయకులు




**న్యూస్ 9 ప్రతినిధి:-** పల్నాడు జిల్లా కారంపూడి సర్కిల్ ఆఫీసు లో సీఐ శ్రీనివాసరావు ను మర్యాపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించిన కాపు టిడిపి నాయకులు. ఈ కార్యక్రమంలో బొమ్మిన శేషగిరిరావు, జక్కా నరసింహారావు, గణిత అమరయ్య, కాపు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డీటీఫ్ డైరీలు క్యాలెండర్ ఆవిష్కరణ



**వర్ధన్నపేట, జనవరి 3 (న్యూస్ 9)** ఉపాధ్యాయులకు దిక్సూచిగా డైరీలు క్యాలెండర్లు ఉపయోగపడతాయనిఎంఈఓ గాయపు లింగారెడ్డి అన్నారు పర్వతగిరి జడ్. పి. హెచ్. స్ పాఠశాల ఆవరణలో భోజనం విరామం సమయంలో డిటిఎఫ్ డైరీ క్యాలెండర్లను శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్వీసులకుసంబంధించినటువంటి వాటిని వివరంగా డైరీ రూపంలో పొందుపరచడం జరిగింది అన్నారు. నూతనంగా ఉపాధ్యాయా వృత్తిలోకి వచ్చిన వారితో పాటు ప్రతి ఉపాధ్యాయునికి జీవో ల పట్ల అవగాహన ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు అంకిత బావం తో పనిచేయాలాన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు మహంకాళి రామస్వామి మాట్లాడుతూ పెండింగ్ డి ఏ లను వెంటనే విడుదల చేయాలనీ, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జెడ్పిహేచెస్ పాఠశాల పర్వతగిరి ప్రధాన ఉపాధ్యాయులు పాక రమేశబాబు, ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానాఉపాధ్యాయులు ఎ. వెంకటరమణారెడ్డి, మండల ప్రధానా కార్యదదర్శి బోలుగొడ్డు శ్రీధర్, మండల ఉపాధ్యక్షులు పో శాలచంద్రశేర్, గాదే ఎల్లరాజు, గుగులోతు కిషన్, శ్రీధర్, శుభాషిణి, లలితదేవి, ప్రసాద్, నవీన్, రాజు, స్వామి, మొదలగువారు పాల్గొన్నారు

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**వర్ధన్నపేట,జనవరి 3 (న్యూస్ 9)**భారతీయ విద్య ఉద్యమం తలపెట్టిన తొలి వీరనారి సావిత్రిబాయి పూలే పర్వతగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సావిత్రిబాయి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మరియు మాదిగ ఐక్య సంక్షేమ సంఘంమండల అధ్యక్షుడు బొట్ల భాస్కర్ మాట్లాడుతూ. మనదేశంలోమొట్టమొద టిసారి పాఠశాలను స్థాపించిన భారతీయ శిరోమణిచీకట్లో మగ్గుతున్న మహిళల స్వేచ్ఛకు పూల దారులు వేసిన వీరవనిత, దళిత బహుజన జనోదరణకు మహిళా విద్యకు జీవితం అంకితం చేసిన త్యాగ మూర్తికనీస హక్కులను కాల రాస్తుంటే పోరాడిన ఉద్యమ ప్రభాత ప్రగతిశీల నారీ అన్నారు ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి జిల్లా ధర్మయ్య మాదిగ మాట్లాడుతూతన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే దగ్గర ఓనమాలు దిద్ది ఉన్నత విద్యను అభ్యసించి భర్త అడుగుజాడలో నడుస్తూ చదువు నేర్పేందుకు కంకణం కట్టుకున్న తొలి ఉపాధ్యాయినిసావిత్రిబాయి పూలేఎన్నో అవమానాలను ఎదుర్కొనిఅసమానతలను అధిగమించసమరస్యతను నెలకొల్పిన మహిళా మూర్తిఆడపిల్ల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళ చైతన్యమూర్తి, సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షులు జిల్లా శ్రీనివాస్ సింగారపు రమేష్, చల్ల రాజు , చిర్ర సురేష్, వీరపాక వెంకన్న, చిన్న పెల్లి అనిల్, పసుల కుమార్, వెంకటస్వామి, కాసర్ల రాములు, జిల్లా యాకయ్య , తదితరులు పాల్గొన్నారు

# మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ నేతలు



**న్యూస్ 9 ప్రతినిధి:-మాచర్ల** శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి గారిని నూతన సంవత్సర సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ నాయకులు మాచర్ల నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి, కారంపూడి మండల కార్యదర్శి షేక్ సైదా, మండల సహాయ కార్యదర్శి కూరాకుల వెంకట శివయ్య, మేకపోతు చిన్న కోటిరెడ్డి, కారంపూడి పట్టణ కార్యదర్శి సూరె హనుమంతరావు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య పల్నాడు జిల్లా కార్యదర్శి ఏకే నాగమణి, ఒప్పిచర్ల సిపిఐ శాఖ కార్యదర్శి ఇందూరు శ్రీనివాసరావు తదితరులు.

# కారంపూడి మీడియా సమావేశంలో టీడీపీ నాయకులు పంగులూరి. అంజయ్య, గోళ్లా. సురేష్ యాదవ్



**న్యూస్ 9 కారంపూడి ప్రతినిధి:-**వైసీపీ మహిళ కన్వీనర్ మేకపోతు. వెంకటరమణ చినకొదమగుండ్ల గ్రామంలో తన పొలంలో బంతితోటను తనే ధ్వంసం చేసుకొని టీడీపీ నేతల పై నిందలు వేయడం సరికదాని టీడీపీ నాయకులు పంగుళూరి. అంజయ్య గోళ్లా. సురేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం కారంపూడిలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీ మహిళ కన్వీనర్ మేకపోతు. వెంకటరమణ చినకొదమగుండ్లలో నాగులేరు వాగుకు చెందిన ఎకరా భూమిని వైసీపీ ప్రభుత్వంలో ఆక్రమించి బంతితోట సాగుచేసుకుంటూ పంచాయతీకి సంబంధించిన బోరును వాడుకుంటూ ఇటీవల పంచాయతీ బోరు చెడిపోవడంతో బంతితోటకు నీరు లేకపోవడంతో ఆమె అర్ధరాత్రి తోటను ద్వంసం చేసుకొని టీడీపీ నేతల పై నిందలు మోపడం సరికాదని వారు అన్నారు. వైసీపీ మహిళ కన్వీనర్ అయినప్పటికి కూటమి ప్రభుత్వంలో కూడా వారి కుటుంబంలో డ్వాక్రా యానిమేటర్ గా పనిచేస్తున్నారని అయినప్పటికీ ప్రభుత్వం మారిన వారినే కొనసాగిస్తున్నమంటే అది టీడీపీ కూటమి ప్రభుత్వం గొప్పతనమని వారు అన్నారు. గత వైసీపీ హయాంలో వైసీపీ పార్టీకి చెందిన వారే పనిచేసేవారు కూటమి ప్రభుత్వంలో వైసీపీ వారు కూడా ఇప్పటికి పనిచేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి. బ్రహ్మానందరెడ్డి మాకు నేర్పిన నీతి అని వారు అన్నారు. మాచర్ల నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుంటే ఓర్వలేక వైసీపీ నేతలు కావాలని టీడీపీ నేతల పై అసత్య ప్రచారాలు మొదలుపెట్టారని వారు అన్నారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు అబద్దపు ప్రచారాలు మానుకోవాలని వారు సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపి నాగుల్ నాయక్, టీడీపీ నాయకులు నాగరపు. రాముడు, తుపాకుల. రత్తయ్య, టీడీపీ దళిత నాయకులు కాల్వ. పేరయ్య, సుభాని తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట మండల బీజేపీ అధ్యక్షుడు గా సంపతి కనకేశ్వరావు





**కొత్తపేట :** భారతీయ జనతాపార్టీ కొత్తపేట మండల అధ్యక్షుడు గా సంపతి కనకేశ్వరావు నియమితులయ్యారు. శుక్రవారం కొత్తపేటలో మండల బీజేపీ అధ్యక్షుడు పాలాటి మాధవ స్వామి అధ్యక్షత న జరిగిన కార్యక్రమంలో కొత్తపేట ఎన్నికల పార్టీ అధికారిగా శిష్టా కుటుంబ రావు, ఎన్నికల పరిశీలకులు గా జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, అమలాపురం పార్లమెంట్ కన్వీనర్ ఇళ్ల సత్యనారాయణ, నియోజకవర్గ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు పాల్గొన్నారు. మండల బీజేపీ అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా సంపతి కనకేశ్వరావు ఒక్కరే నామినేషన్ వేయడంవల్ల బూత్ అధ్యక్షుడు, క్రియాశీలక సభ్యులు ఏకాభిప్రాయం తో కొత్తపేట మండల అధ్యక్షుడు గా సంపతి కనకేశ్వరావును ఎన్నుకున్నారు. కొత్తపేట మండల బిజెపి ప్రతినిధిగా రాష్ట్ర యువ మోర్చా అధికార ప్రతినిధి పాలూరి జయ ప్రకాష్ నారాయణ(జేపీ) ని ఎన్నుకున్నారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతనంగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కోటిపల్లి సుబ్రహ్మణ్యం, భమిడిపాటి లక్ష్మీనారాయణ,అసెంబ్లీ కో కన్వీనర్ కోటిపల్లి దామోదర్, జిల్లా బీజేపీ కార్యదర్శి గొలకోటి వెంకటేశ్వరరావు, ఎస్సీ మోర్చా కోశాధికారి బల్ల రాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఇళ్ల పల్లంశెట్టి , కంచుస్థంభం సతీష్ , యువ మోర్చా మండల అధ్యక్షుడు వి.కిరణ్, అన్యం సత్యనారాయణ, సలాది సత్యనారాయణ, నల్లా చిరు, సాగర్, మద్దింశెట్టి శ్రీనివాస్, నల్ల శ్రీరామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందడి

**తిరుమల,జనవరి3:** తిరుమలలో జనవరి 10 నుండి 19వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనానికి విచ్చేసే యాత్రికుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి చెప్పారు. తిరుమలలోని పలు ప్రాంతాలను అదనపు ఇఒ, జెఇఒ వీరబ్రహ్మం, జిల్లా ఎస్‌పి సుబ్బరాయుడు, సివిఎస్వో శ్రీధర్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియాతో అదనపు ఇఒ మాట్లాడుతూ.. వైకుంఠ ద్వార దర్శనానికి విచ్చేసే యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టిటిడి అధికారులు, విజిలెన్స్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో శ్రీవారి దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. జనవరి 10, 11, 12వ తేదీలలో అధిక సంఖ్యలో యాత్రికులు రానున్న నేపథ్యంలో అధికారులతో చర్చించి పూర్తి స్థాయిలో ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. దర్శనానికి విచ్చేసే విఐపిలకు వారికి అందించే పాసులలోనే దర్శన సమయం, పార్కింగ్ ప్రాంతం, ప్రవేశ, నిష్క్రమణ గేట్ల వివరాలు పొందిపరిచనున్నట్లు తెలిపారు. విఐపిలు, యాత్రికులు తమకు కేటాయించిన సమయం ప్రకారం మాత్రమే దర్శనానికి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. యాత్రికులు తమ పాదరక్షలను గదులలో, వారి వాహనాలలో వదలి రావాలన్నారు. అధిక రద్దీ నేపథ్యంలో తోటి యాత్రికులకు ఇబ్బంది లేకుండా పారిశుద్యాని పాటించాలని, వ్యర్థాలను టిటిడి ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లలోనే వేయాలని కోరారు.

# ఆత్మహత్యలే పరిష్కారం కాదు : ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్,జనవరి 3 :** చిన్న చిన్న విషయాలకే ఆత్మహత్యలకు పాల్పడవద్దని బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఇటీవల వరుసగా పోలీసుల ఆత్మహత్యల నేపథ్యంలో ఆయన స్పందించారు. అనవసర విషయాల్లో తలదూర్చి మనస్తాపాలకు లోను కావొవద్దన్నారు. ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే తమ కుటుంబాలతో చర్చించి తగిన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఎవరి ఎవరికి చెప్పకుండా ఉంటే అవి ఆత్మహత్యలకు పురిగొల్పుతాయన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పోలీసు సిబ్బందికి తగిన కౌన్సెలింగ్, సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. తెలంగాణలో గత 30 రోజుల్లోనే ఆరు మంది పోలీసులు తమ విలువైన ప్రాణాలను చేజేతులా నాశనం చేసుకున్నారని ఆర్ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న కూడా ఒక కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నారు. ఈ పరంపర ఇంతటితో ఆగాలి అని ఆయన అన్నారు.

# రాజకీయ స్వార్థం కోసమే జమిలి ఎన్నికలు : బీవీ రాఘవులు

**సంగారెడ్డి, జనవరి 3 :** రాజకీయ స్వార్థం కోసమే జమిలి ఎన్నికల కోసం బీజేపీ ప్రయత్నిస్తున్నదని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు విమర్శించారు. సంగారెడ్డి సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఢిల్లీ ఎన్నికల్లో ప్రయోజనం కోసమే ఒకే దేశం, ఒకే ఎన్నికని బీజేపీ కుట్రలు పన్నుతున్నది. పార్లమెంట్‌లో జమిలి బిల్లు పాస్ కాదని విషయం తెలిసినా హైలెట్ కావడం కోసమే బీజేపీ అబద్ధాలు ప్రచారం చేస్తున్నదని మండిపడ్డారు. రాష్ట్రంలో మంత్రులు కస్తూర్బా ఉద్యోగుల సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. పంజాబ్‌లో గత 39 రోజులుగా రైతులు ఉద్యమం చేస్తున్నారు. దలేవాల్ అనే రైతు నాయకుడు హాస్పిటల్‌లో నిరాహార దీక్ష చేస్తున్నారు . అయినా కేంద్ర ప్రభుత్వం రైతుల ఆందోళనలపై స్పందించకపోవడం దారుణమన్నారు. కస్తూర్బా గాంధీ ఉద్యోగులు గత 25 రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే వారి డిమాండ్‌లపై దృష్టి సారించాలి. ఉద్యోగులను చర్చలకి పిలిచి ప్రభుత్వం మాట్లాడాలని సూచించారు.

# మహాకుంభమేళా.. ప్రత్యేక వెబ్‌పేజీని ప్రారంభించిన ఐఎండీ



**ఉత్తరప్రదేశ్ :** జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే మహా కుంభమేళా ఉత్తరప్రదేశ్‌లోని గంగ, యమున, సరస్వతి (అంతర్వాహిని) నదుల సంగమ ప్రదేశం ప్రయాగ్ రాజ్ ముస్తాబవుతోంది. మహా కుంభమేళాకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ తాజాగా కీలక ప్రకటన చేసింది. కుంభమేళా నేపథ్యంలో ప్రత్యేక వెబ్‌పేజీని రూపొందించినట్లు తెలిపింది. అందులో ప్రతి 15 నిమిషాలకోసారి వాతావరణ పరిస్థితిని తెలుసుకోవచ్చని ఐఎండీ డైరెక్టర్ మనీశ్ రణాల్కర్ తెలిపారు. అంతేకాకుండా రోజుకు రెండు సార్లు వాతావరణ సూచనలను జారీ చేస్తామని వెల్లడించారు. 'రాబోయే మహా కుంభమేళాను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక వెబ్‌పేజీని ప్రారంభించాం. అందులో ప్రతి 15 నిమిషాలకోసారి వాతావరణ పరిస్థితిని తెలుసుకోవచ్చు. అంతేకాకుండా రోజుకు రెండు సార్లు వాతావరణ సూచనలు ఈ వెబ్‌పేజీలో అందుబాటులో ఉంటాయి' అని మనీశ్ రణాల్కర్ తెలిపారు.కాగా, మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకూ 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కుంభమేళాలో 45 కోట్లమంది భక్తులు పాల్గొని గంగాస్నానం ఆచరించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో పాల్గొనే భక్తుల సౌకర్యం కోసం 1,60,000 టెంట్లు, 1,50,000 మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. 15,000 మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తారు. 1,250 కిలోమీటర్ల పైప్‌లైనును సిద్ధం చేస్తున్నారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, 2 వేల సోలార్ లైట్లు, 3 లక్షల మొక్కలు ఏర్పాటవుతున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత కెమెరాలు, ఆర్ఎఫ్ఐడీ రిస్ట్‌బ్యాండ్స్, యాప్ ట్రాకింగ్‌లతో భక్తులను లెక్కిస్తారు.

# ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు ప్రమాణ స్వీకారం



**ఒడిశా :** ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన చేత ఒడిశా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చక్రధారి శరణ్ సింగ్ ప్రమాణం చేయించారు. రాజధాని భువనేశ్వర్ రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మోహన్ చరణ్, మాజీ సీఎం నవీన్ పట్నాయక్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, బీజేపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.కాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కంభంపాటి హరిబాబు 2021 జులైలో తొలిసారి మిజోరం గవర్నర్‌గా నియమితులైన విషయం తెలిసిందే. ఒడిశా గవర్నర్ రఘుబర్‌దాస్ రాజీనామాతో.. ఆయన స్థానంలో కంభంపాటి హరిబాబును నియమిస్తూ గతేడాది డిసెంబర్‌లో కేంద్రం ప్రకటించింది. అదేవిధంగా కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లా ఇవాళ మణిపూర్ గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది.దేశంలోని ఐదు రాష్ట్రాలకు కేంద్రం గవర్నర్లను నియమించిన విషయం తెలిసిందే. బీహార్ గవర్నర్‌గా ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్, కేరళ గవర్నర్‌గా రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్, ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు, మిజోరం గవర్నర్‌గా జనరల్ విజయ్ కుమార్ సింగ్, మణిపూర్ గవర్నర్‌గా కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లాను నియమించింది. ఈ మేరకు గత నెల 24న రాష్ట్రపతి భవన్ ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే.

# పేదలను మభ్యపెట్టి అవయవాలు తీసుకునే ఆస్పత్రులపై కఠిన చర్యలు : ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్



**అమరావతి :** పేదలను మభ్యపెట్టి అవయవాలు తీసుకునే ఆస్పత్రులపై నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటామని ఏపీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హెచ్చరించారు. గుంటూరు జిల్లా మెడికల్ కళాశాలలో అవయవదానంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవయవదానంపై ప్రజల్లో అవగాహన తీసుకురావడం అభినందనీయమన్నారు . ప్రభుత్వాసుపత్రిలో రోజుకు 5 బ్రెయిన్ డెడ్ కేసులు వస్తున్నాయని, బాధిత కుటుంబాలకు అవయవదానం చేసేలా అవగాహన కల్పించాలని సూచించారు. అవయవదానం వల్ల మరికొన్ని ప్రాణాలను కాపాడుకోవచ్చని వివరించారు. ప్రజలు కూడా అవయవదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# టీజీ జెన్‌కోలో ఏం జరుగుతుంది..? అపాయింట్‌మెంట్ లెటర్స్ ఎందుకివ్వడం లేదు..? : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్ :** టీజీ జెన్‌కోలో కొలువుల భర్తీకి సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయి నాలుగు నెలలు గడుస్తున్నా.. ఇప్పటికీ ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో జెన్‌కో రాతపరీక్షలో ఉత్తీర్ణత సాధించి, సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిన అభ్యర్థులంతా.. నియామక పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిన్న జెన్‌కో కార్యాలయం వద్ద నిరసనకు దిగిన విషయం తెలిసిందే. జెన్‌కో అభ్యర్థుల ఆందోళనలపై బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు.టీజీ జెన్‌కోలో ఏం జరుగుతుంది..? అపాయింట్‌మెంట్ లెటర్స్ ఎందుకివ్వడం లేదు? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూటిగా ప్రశ్నించారు. జెన్‌కోలో ఏఈ,




కెమిస్ట్ పరీక్ష రాసి, ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులు ఎంతకాలం ఎదురుచూపులు చూడాలని ఆర్ఎస్పీ నిలదీశారు.టీచర్లు, స్టాఫ్ నర్సులు, డిగ్రీ కాలేజీ లెక్చరర్లు, ఫిజికల్ డైరెక్టర్లు, గ్రూప్ 4 అభ్యర్థులందరికీ నియామక పత్రాలు ఇచ్చి, వీరికి మాత్రమే ఎందుకు ఇవ్వడం లేదు? అని అడిగారు. సీఎండీ, ఇతర అధికారులేమో ప్రభుత్వం ఇవ్వాలి.. మా చేతిలో ఏం లేదంటరు.. సంబంధిత మంత్రి గారేమో నాలుగు సార్లు కలిసినా పట్టించుకోరు. పరీక్ష నిర్వహిస్తారు.. ఫలితాలు విడుదల చేస్తారు.. వెరిఫికేషన్ చేస్తారు.. ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకుంటరు.. ఆఖరికి బాండ్ పేపర్ కూడా రాయించుకోని రోడ్ల మీద వదిలేస్తరా..? వాళ్లు ఏం పాపం చేసింర్రు..? వీళ్లు తెలంగాణ ప్రాంతీయులు కాదా..? లేదంటే వీల్లు కూడా నాలుగువేల మంది సర్వ శిక్ష అభియాన్ టీచర్ల మాదిరిగా, రోడ్ల మీద టెంట్లు వేసుకొని ధర్నాలు చేయాలా? ఆలస్యం వెనుక ఉన్న ఆంతర్యం ఏంటి? ఇదేనా ప్రజా ప్రభుత్వం అంటే??? ఇట్లనే ఉంటే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని పారదోలడం ఖాయం అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

# బాబోయ్ ఇదేం కక్కుర్తి.. తిని వదిలేసిన ఫుడ్ తో ఆయిల్ తయారీ

**చైనా :** ఒక వినియోగదారుడు ఇచ్చిన ఫిర్యాదును తీసుకున్న చైనా అధికారులు సదరు రెస్టారెంట్ మీద దాడి చేసి.. తనిఖీలు నిర్వహించారు.విన్నంతనే వికారంగా అనిపించే ఈ దారుణం చైనాలో చోటు చేసుకుంది. ఊహించేందుకే మనసు రాని ఈ దారుణాన్ని సదరు రెస్టారెంట్ కొన్ని నెలలుగా విజయవంతంగా ఈ విధానాన్ని అమలు చేస్తున్న వైనం వెలుగు చూసి విస్తుపోయేలా చేస్తోంది. కస్టమర్లు మిగిల్చిన ఆహారం నుంచి నూనెను సేకరిస్తున్న సదరు రెస్టారెంట్.. ఆ నూనెతో కొత్త కస్టమర్లకు వండే ఆహారంలో వినియోగిస్తున్న అరాచకం వెలుగు చూసింది.ఒక వినియోగదారుడు ఇచ్చిన ఫిర్యాదును తీసుకున్న చైనా అధికారులు సదరు రెస్టారెంట్ మీద దాడి చేసి.. తనిఖీలు నిర్వహించారు. అనంతరం సదరు రెస్టారెంట్ యజమాని తాను చేస్తున్న తప్పును ఒప్పుకోవటంతో ఈ వ్యవమారం ఇప్పుడు షాకింగ్ గా మారింది. ఎందుకిలా? చేస్తున్నావన్న ప్రశ్నకు సదరు హెూటల్ యజమాని సమాధానం షాక్ కు గురి చేస్తోంది. తానీ పనంతా.. ఫుడ్ ఫ్లేవర్ కోసమే చేస్తున్నట్లుగా పేర్కొన్నాడు. ఇంతకీ ఈ ఆరాచక ఘటనకు



కేరాఫ్ అడ్రస్ గా నిలిచింది సిచువాన్ ప్రావిన్సులోని ఒక ప్రముఖ రెస్టారెంట్ కావటం గమనార్హం.కస్టమర్లు మిగిల్చిన చిల్లీ ఆయిల్ సూప్స్. ఇతర ఆహార పదార్థాలను రీసైక్లింగ్ చేస్తోంది. దీంతో నూనెను సేకరించి.. సూప్స్ లోనూ.. ఇతర ఆహార పదార్థాల్లోనూ వినియోగిస్తోంది. ఈ విషయాన్ని గుర్తించిన ఒక కస్టమర్ అధికారులకు ఫిర్యాదు చేయటంతో అసలు విషయం వెలుగు చూసింది. ఈ తరహా ఆయిల్ కు సదరు రెస్టారెంట్ ఒక పేరు కూడా పెట్టేసింది. అదేమిటో తెలుసా? సలైవా ఆయిల్. ఇంత దారుణంగా నూనెలు సేకరించే విషయాన్ని అంగీకరించిన రెస్టారెంట్ యజమాని తాము గత సెప్టెంబరు నుంచి ఇలా చేస్తున్నట్లుగా పేర్కొన్నాడు.కొత్త ఆయిల్ తో కలిపి వంటలు చేస్తున్నామని.. బిజినెస్ తగ్గిపోవటంతో వంటకాల రుచిని పెంచేందుకు ఇలా చేస్తున్నట్లు చెప్పిన అతగాడి మాటలు విన్నంతనే ఒళ్లు మండే పరిస్థితి. రీ సైకిల్ చేసిన ఆయిల్ ను సీజ్ చేసిన అధికారులు.. తదుపరి దర్యాప్తుకోసం స్థానిక పోలీసులకు కేసు బదిలీ చేశారు. ఈ తరహాలో గతంలోనూ కొన్ని దారుణ ఘటనలు వెలుగు చూశాయి. దీంతో.. ఇలాంటి వాటికి చెక్ పెట్టేందుకు 2009లో చైనా ఫుడ్ సేఫ్టీ చట్టాన్ని తీసుకొచ్చి.. భారీ జరిమానా.. జైలుశిక్షలు విధిస్తామని చెప్పినా.. ఈ తరహా ఘటనలు వెలుగు చూడటం ఇప్పుడు సంచలనంగా మారింది.

# మహారాష్ట్రలో 'సింహా' తరహా సన్నివేశం... ఇక్కడ స్పీడ్ బ్రేకరే బాలయ్య!



**కొల్హాపూర్ :** అవును... ఒక్కోసారి పొరపాట్లు కూడా కలిసి వస్తుంటాయని.. వాటితోనూ మంచి జరుగుతుంటుందని చెబుతుంటారు.చాలా మంది బైక్స్ పై రయ్ రయ్ మంటూ దూసుకుపోతున్న సమయంలో ఎదురుగా స్పీడ్ బ్రేకర్ కనిపిస్తే.. తెగ చికాకు పడిపోతుంటారు.. మంచి సౌండ్ తో వెళ్తున్న బైక్ కి ఈ బ్రేకర్స్ ఎందుకు అడ్డు అని సణుగుకుంటుంటారు. అయితే.. వాటి ప్రాముఖ్యత తెలిసినవారికి తెలుస్తుంది! ఆ సంగతి అలా ఉంటే.. స్పీడ్ బ్రేకర్ పోసిన ప్రాణం వ్యవహారం తాజాగా తెరపైకి వచ్చింది.అవును... ఒక్కోసారి పొరపాట్లు కూడా కలిసి వస్తుంటాయని.. వాటితోనూ మంచి జరుగుతుంటుందని చెబుతుంటారు. ఈ నేపథ్యంలో... స్పీడ్ బ్రేకర్ ఉందనే విషయం గమనించకుండా రయ్యి మంటు దూసుకుపోయిన ఓ అంబులెన్స్ లో.. మరణించాడు అని భావించిన వ్యక్తి తిరిగి కదలడం ప్రారంభించాడు. ఆ కథేమిటో ఇప్పుడు చూద్దాం !మహారాష్ట్రలోని కొల్హాపూర్ లో అందరూ మరణించాడు అని అనుకొన్న వ్యక్తి ఊహించని విధంగా బతికి బట్టకట్టిన అరుదైన ఘటన జరిగింది. కొల్హాపూర్ కు చెందిన పాండురంగ్ అనే వ్యక్తి డిసెంబర్ 16న గుండెపోటుతో ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. దీంతో... కుటుంబ సభ్యులు హుటాహుటిన దగ్గర్లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఈ సమయంలో పాండురంగ్ ని పరిశీలించిన వైద్యులు.. అతడు మృతి చెందినట్లు చెప్పారు. దీంతో... కుటుంబ సభ్యులు, బంధువులు ఒక్కసారిగా శోక సంద్రంలో మునిగిపోయారు. మరోపక్క అంత్యక్రియలకు ఏర్పాటు చేశారు. గ్రామస్థులు, స్నేహితులు, మొదలైనవారు పాండురంగ్ ఇంటికి చేరుకున్నారు.ఆస్పత్రి నుంచి మృతదేహం వచ్చిన అనంతరం అంత్యక్రియల కార్యక్రమం మొదలుపెట్టాలని నిర్ణయించుకుని.. పాండురంగ్ ని కడసారి చూడటం కోసం ఎదురు చూడసాగారు. ఈ సమయంలో... ఆస్పత్రి నుంచి స్వగ్రామానికి మృతదేహాన్ని అంబులెన్స్ లో తరలిస్తున్నారు. ఈ సమయంలో మార్గ మధ్యలో ఓ స్పీడ్ బ్రేకర్ వచ్చింది. అయితే.. ఆ విషయం అంబులెన్స్ డ్రైవర్ గమనించలేదు.ఆ స్పీడ్ బ్రేకర్ పై నుంచి రయ్ మంటూ అంబులెన్స్ ను పోనిచ్చాడు. దీంతో... ఒక్కసారిగా భారీ కుదుపుకు లోనయ్యింది అంబులెన్స్. దీంతో.. అందులో ఉన్న పాండురంగ్ శరీరంలో చలనం మొదలైందట. ఈ సమయంలో మరణించాడనుకున్న పాండురంగ్.. చేతులు కదపడం గమనించారంట కుటుంబ సభ్యులు. దీంతో... అదే అంబులెన్స్ లో హుటాహుటిన మరో ఆస్పత్రికి తరలించారంట.దీంతో... అక్కడ పాండురంగ్ ను పరిశీలించిన వైద్యులు.. అతడిని ఆస్పత్రిలో చేర్చుకుని, యాంజియోప్లాస్టీ సర్జరీ నిర్వహించారు. ఈ ఆపరేషన్ జరిగిన రెండు వారాల అనంతరం కోలుకున్న పాండురంగ్.. ఇటీవల ఇంటికి చేరుకున్నారు. దీంతో.. ఈ విషయం వైరల్ గా మారింది. "ఇది స్పీడ్ బ్రేకర్ పోసిన ప్రాణం" అని కామెంట్లు పెడుతున్నారు నెటిజన్లు!ఇదే సమయంలో 'సింహ' సినిమాలో చాలా కాలంగా కోమాలో ఉన్న విలన్ పాత్రధారి... బాలకృష్ణ కొట్టిన ఒకే ఒక్క దెబ్బకు లేచి కూర్చున్న సన్నివేశాన్ని గుర్తు చేస్తూ... పాండురంగ్ వ్యవహారంలో స్పందిస్తున్నారు

# లేత వయసులో లివ్-ఇన్ రిలేషన్ షిప్... హైకోర్టు సంచలన తీర్పు!

**మధ్యప్రదేశ్ :** ఇటీవల కాలంలో చాప కింద నీరులా భారతీయ (వివాహ / దాంపత్య) వ్యవస్థలోకి విస్తరించిన అంశం లివ్-ఇన్ రిలేషన్ షిప్ అని చాలామంది అభిప్రాయ పడుతుంటారు.ఇటీవల కాలంలో చాప కింద నీరులా భారతీయ (వివాహ / దాంపత్య) వ్యవస్థలోకి విస్తరించిన అంశం లివ్-ఇన్ రిలేషన్ షిప్ అని చాలామంది అభిప్రాయపడుతుంటారు. ఇది సమాజానికి ఏమాత్రం మంచిది కాదని చాలా మంది చెబుతున్నా.. ఇది ఒక రకంగా ఒత్తిడి రహిత సంసార జీవితం అని సమర్థించేవారూ లేకపోలేదనే అంటుంటారు.ఇలా.. ఇటీవల కాలంలో లివ్-ఇన్ రిలేషన్ షిప్ పై ఆసక్తికర చర్చ బలంగా నడుస్తుంది. ఈ నేపథ్యంలో ఓ ఆసకికర పరిణామం తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా.. 18 ఏళ్లు మాత్రమే నిండిన ఇద్దరు పిటిషనర్ల లివ్-ఇన్ రిలేషన్ షిప్ పై మధ్యప్రదేశ్ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఇప్పుడు ఇది వైరల్ గా మారింది.అవును... మధ్యప్రదేశ్ హైకోర్టు తాజాగా లివ్-ఇన్ రిలేషన్ షిప్ కి సంబంధించిన పిటిషన్ పై కీలక తీర్పు



ఇచ్చింది. ఇందులో భాగంగా... మేజర్స్ అయిన వారు పెళ్లి చేసుకోకుండా కలిసి జీవించేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. అయితే.. ఈ సమయంలో పలు విషయాలను పరిగణలోకి తీసుకోవడం ముఖ్యమని అభిప్రాయపడింది!ఈ సందర్భంగా... పిటీషనర్లు ఇద్దరికీ 18 ఏళ్లు పైబడినవారేనని.. వారు స్వేచ్ఛగా జీవించే హక్కును కలిగి ఉన్నారని కోర్టు పేర్కొంది. ఈ కేసులో పిటిషనర్స్ తరుపున న్యాయవాది హేమంత్ సింగ్ రాణా వాదించగా.. ప్రతివాది తరుపున ప్రభుత్వ తరుపు న్యాయవాది మాన్ సింగ్ జాడోన్ వాదనలు వినిపించారు.ఈ కేసులో తీర్పును జస్టిస్ వివేక్ జైన్ సింగిల్ బెంచ్ వెల్లడించింది. ఇకపై ఈ మేజర్స్ అయిన వారిపై బయట వ్యక్తుల జోక్యం నుంచి జీవించే హక్కును కాపాడుకోవాలని స్పష్టం చేసింది. అయితే... యువతి చిన్న వయసులోనే లివ్-ఇన్ రిలేషన్ షిప్ లో ఉండాలని నిర్ణయించుకునే నిర్ణయంపై మాత్రం కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది.ప్రధానంగా... ఆర్థిక స్థోమత లేకుండా.. పరిణితి లేని దశలోనే ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం వారి వారి భవిష్యత్తుకు సవాలుగా మారవచ్చని కోర్టు తెలిపింది. ఈ సందర్భంగా స్పందించిన పిటిషనర్ అయిన బాలిక... తన పరిస్థితులు తనకు ఈ నిర్ణయం తీసుకోవడానికి బలవంతం చేశాయని కోర్టుకు తెలిపిందని అంటున్నారు.ఈ కేసులో అబ్బాయి, అమ్మాయి ఇద్దరి వయసూ 18 ఏళ్లు నిండినప్పటికీ.. ఇందులో అమ్మాయి వయసు కనీస వివాహ వయసు (21 సంవత్సరాలు) పూర్తి కాకపోవడం గమనార్హం.

# చైనాను వణికిస్తోన్న కొత్త వైరస్... మళ్లీ లాక్ డౌన్ రానుందా?



**చైనా:** ఐదేళ్ల క్రితం కోవిడ్-19 తర్వాత తాజాగా చైనాను మరో వైరస్ వణికిస్తోంది. ఇందులో భాగంగా.. .హెచ్.ఎం.పీ.వీ. (హ్యూమన్ మెటాఫ్ న్యూమో వైరస్) వ్యాప్తి చైనాలో పెను సమస్యగా మారుతుందని అంటున్నారు.'చైనా', 'వైరస్'... ఈ రెండు పదాలనూ కలిపి చదివితే ప్రపంచం వణికిపోతుంటుందని అంటారు. కారణం... సుమారు ఐదేళ్ల క్రితం చైనాలో పుట్టినట్లు చెప్పే కోవిడ్-19 వైరస్ ప్రపంచాన్ని వణికించింది. ఆ వణుకు ఛాయలు ఇప్పటికీ తగ్గలేదని చెప్పినా అతిశయోక్తి కాదేమో. ఈ నేపథ్యంలో తాజాగా మరోసారి ఓ వైరస్ చైనాను వణికించడం మొదలుపెట్టింది.అవును... ఐదేళ్ల క్రితం కోవిడ్-19 తర్వాత తాజాగా చైనాను మరో వైరస్ వణికిస్తోంది. ఇందులో భాగంగా.. .హెచ్.ఎం.పీ.వీ. (హ్యూమన్ మెటాఫ్ న్యూమో వైరస్) వ్యాప్తి చైనాలో పెను సమస్యగా మారుతుందని అంటున్నారు. వెలువడుతున్న నివేదికలు, సోషల్ మీడియా పోస్టులు ఈ వైరస్ వ్యాప్తి తీవ్రతను సూచిస్తున్నాయి.ఈ నేపథ్యంలో... ఈ వ్యాధి లక్షణాలు దాదాపు కరోనా వైరస్ ను పోలి ఉండటంతో.. ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతుందని అంటున్నారు. ఈ సమాంలో నెట్టింట దర్శనమిస్తున్న వీడియోలు... చైనాలోని ఆస్పత్రుల్లో మాస్కులు ధరించి, రద్దీగా ఉన్న దృశ్యాలను చూపిస్తున్నాయి. ఇదంతా కొత్త వైరస్ ఎఫెక్ట్ అని అంటున్నారు.మరికొంతమంది మాత్రం 2019 డిసెంబర్ 31న చైనాలో చిన్నగా మొదలైన కరోనా వైరస్.. మూడు నెలల్లోనే ప్రపంచమంతా వ్యాపించిన విషయాన్ని దృష్టిలో పెట్టుకుని.. ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారని తెలుస్తోంది. అలాకానిపక్షంలో... మళ్లీ లాక్ డౌన్ పరిస్థితులు వచ్చే అవకాశం ఉందని అంటున్నారంట.హ్యూమన్ మెటాఫ్ న్యూమో వైరస్ లక్షణాలు!:హ్యూమన్ మెటాఫ్ న్యూమో వైరస్ అనేది.. అది కలిగి ఉన్న వారితో ప్రత్యక్ష పరిచయం ద్వారా లేదా.. వైరస్ తో కలుషితమైన వస్తువులను తాకడం ద్వారా వ్యాపిస్తుందని చెబుతున్నారు.అంటే... ఉదాహరణకు... షేక్ హ్యాండ్స్ ఇచ్చుకోవడం, కౌగిలించుకోవడం, ముద్దు పెట్టుకోవడం తో పాటు ఫోన్స్, కీబోర్డ్స్, డోర్ హ్యాండిల్స్ వంటి వస్తు అంటున్నారు.

# లోకేశ్ వద్ద మంత్రుల పంచాయితీ.. వైసీపీ నేతల చేరికపై అభ్యంతరం



**అమరావతి :**అదేవిధంగా విశాఖ డెయిరీలో అక్రమాలపై శాసనసభా పక్షాన్ని నియమిస్తే, కూటమి పార్టీలతో కనీసం చర్చించకుండా డెయిరీ చైర్మన్ ను బీజేపీలో చేర్చుకోవడంపై మంత్రులు అసంతృప్తి వ్యక్తం చేశారు.కూటమి పార్టీల్లో వైసీపీ వలస నేతల చేరికపై టీడీపీ నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు మరోసారి వెల్లడైంది. జిల్లా, నియోజకవర్గ స్థాయిలో వైసీపీ నేతల చేరికను వ్యతిరేకిస్తున్న టీడీపీ నేతలు.. ఈ విషయంపై మిత్రపక్షాలతో చర్చించాలని మంత్రి నారా లోకేశ్ ను కోరారు. గురువారం క్యాబినెట్ భేటీకి ముందు మంత్రులకు లోకేశ్ అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లాల్లో తమకు ఎదురవుతున్న సమస్యలను మంత్రులు లోకేశ్ దృష్టికి తీసుకువెళ్లారు.

ఎన్నికల ముందు తమను ఇబ్బంది పెట్టిన వారిని కూటమిలోకి ఎలా చేర్చుకుంటారని నియోజకవర్గాల్లో నేతలు తమను ప్రశ్నిస్తున్నట్లు మంత్రులు యువనేత లోకేశ్ వద్ద ప్రస్తావించారు. ఈ విషయమై కొన్ని అంశాలను ప్రస్తావించినట్లు సమాచారం. విజయనగరం జిల్లాకు చెందిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సొంత నియోజకవర్గం గజపతినగరంలోకి చెందిన వైసీపీ నేతలు టీడీపీ, జనసేనలో చేరేందుకు ప్రయత్నిస్తే నియోజకవర్గ స్థాయిలో అడ్డుకున్నామని, అయితే వారు తమకు తెలియకుండా నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి సమక్షంలో జనసేనలో చేరినట్లు తెలిపారు.అదేవిధంగా విశాఖ డెయిరీలో అక్రమాలపై శాసనసభా పక్షాన్ని నియమిస్తే, కూటమి పార్టీలతో కనీసం చర్చించకుండా డెయిరీ చైర్మన్ ను బీజేపీలో చేర్చుకోవడంపై మంత్రులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా లోకేశ్ సొంత నియోజకవర్గం నుంచి గంజి చిరంజీవిని చేర్చుకోవడంపై ఆ విషయం మీకు తెలుసు కదా అంటూ సీనియర్ మంత్రి అచ్చెన్నాయుడు గుర్తు చేశారు.ఇలా రాష్ట్ర వ్యాప్తంగా తాము వ్యతిరేకించి ఐదేళ్లుగా పోరాడుతుంటే, వైసీపీ నేతలు అడ్డదారిలో అధికార కూటమిలో చేరిపోతున్నారని మంత్రులు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. దీనిపై స్పందించిన మంత్రి లోకేశ్.. కూటమి పార్టీలతో ఈ విషయం మాట్లాడతానని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే తనకు లేదా ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ కు తెలియజేయాలని సూచించారు.

# రెండు రోజుల్లో రేవంత్ సర్కారు అవినీతి స్కాంలను బయటపెడతాడట!

**అమరావతి :** తరచూ సంచలన వ్యాఖ్యలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచే తెలంగాణ బీజేపీ శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మరోసారి వార్తల్లోకి వచ్చారు.తరచూ సంచలన వ్యాఖ్యలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచే తెలంగాణ బీజేపీ శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మరోసారి వార్తల్లోకి వచ్చారు. మరో రెండు రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ అవినీతి కుంభకోణాల్ని తాను బయటపెడతానని పేర్కొన్నారు. ఇప్పటికే తన వద్ద కుంభకోణాలకు సంబంధించిన చాలా ఆధారాలు ఉన్నాయన్న ఆయన.. ఇందులో మంత్రుల హస్తం కూడా ఉందన్నారు.

తాను బయటపెట్టే స్కాంలకు సంబంధించిన అన్ని వివరాలు తన వద్ద ఉన్నట్లుగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సినిమా డైలాగులు బాగానే కొడుతున్నారన్న ఆయన.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా.. ఇప్పటివరకు ఒక్క హామీని నెరవేర్చలేకపోయిందన్నారు. గడిచిన ఏడాది మొత్తం ఎగవేతల నామ సంవత్సరంగా ముగిసిందన్న ఏలేటి.. కొత్త సంవత్సరంలో అయినా ఇచ్చిన హామీల్ని గుర్తు తెచ్చుకొని నెరవేర్చాలన్నారు. రైతు భరోసా ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి అమలు చేయకుండా.. ఇప్పుడు కమిటీల పేరుతో ప్రభుత్వం సమయాన్ని వేస్ట్ చేస్తుందన్నారు.ఏలేటి వ్యాఖ్యల్లో ఆసక్తికరమైన అంశం ఏమంటే.. రెండు రోజుల్లో భారీ కుంభకోణాల్ని బయటపెడతానని.. ప్రభుత్వాన్ని రోడ్డుకు ఈడుస్తానని హడావుడి చేసిన ఆయన.. వాటికి సంబంధించిన చిన్నపాటి క్లూ కూడా ఇవ్వలేదు. తన మాటలు మొత్తం రేవంత్ సర్కారును విమర్శించం.. హామీల అమలులోనూ.. ప్రభుత్వ వైఫల్యాల మీదనే ఆయన మాట్లాడటం గమనార్హం. మరి.. ఏలేటి చెప్పినట్లు రెండు రోజుల్లో



బయటపెట్టే సంచలన స్కాంలు ఏమిటో చూడాలి.

# మే(జో)కిన్ ఇండియా! 'మేకిన్ ఇండియా

**అమరావతి :**'మేకిన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' అంటూ గడిచిన పదేండ్లుగా ఊదరగొడుతున్న కేంద్రంలోని ఎన్డీయే సర్కారు ఆర్భాట ప్రచారమంతా ఉత్తదేనని తేటతెల్లమైంది. దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన తయారీ రంగం గతంలో ఎన్నడూ చూడని గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నది. ఉత్పాదక రంగంలో వృద్ధిరేటు ఏకంగా 12 నెలల కనిష్ఠాన్ని చేరుకోవడమే ఇందుకు రుజువు. డిసెంబర్‌లో మాన్యుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ) 56.4కే పరిమితమైంది. కొత్త ఆర్డర్లు లేకపోవడంతో ఉత్పత్తిలో పెరుగుదల కనిపించకుండా పోయిందని హెచ్‌ఎస్‌బీసీ తాజా సర్వే తేల్చిచెప్పింది.దేశ జీడీపీలో 17 శాతం వా టా కలిగిన తయారీ రంగం అంతకంత కూ కుదేలవుతున్నది. కొత్త ఆర్డర్లు లేకపోవడంతో పరిశ్రమల్లో ఉత్పత్తి దారుణంగా పడిపోతున్నది. దేశంలోని పరిశ్రమల్లో ఉత్పత్తి తీరుతెన్నులకు అద్దం పట్టే హెచ్‌ఎస్‌బీసీ-మాన్యుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ) గణాంకాలే ఈ విషయాన్ని ధ్రువపరుస్తున్నాయి. కేంద్రంలోని ఎన్డీయే సర్కారు తీసుకొంటున్న విధానపరమైన నిర్ణయాల్లో



లోపమే ఇందుకు కారణమని పారిశ్రామికవేత్తలు ఆరోపిస్తున్నారు.ఆర్డర్లు లేకపోవడంతో..తయారీ రంగానికి సంబంధించి పారిశ్రామిక ఉత్పత్తుల్లో వృద్ధిరేటును బేరీజువేసే మాన్యుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ మరింతగా పతనమైంది. గత నవంబర్‌తో పోలిస్తే మరింతగా తగ్గి డిసెంబర్‌లో 56.4కు పరిమితమైంది. ఇది 12 నెలల కనిష్ఠ స్థాయి కావడం గమనార్హం. తయారీ రంగంలో కొత్త అవకాశాలు సన్నగిల్లడంతో ఆర్డర్లు తగ్గి ఉత్పత్తిలో పెరుగుదల మందగించిందని సర్వే అభిప్రాయపడింది. భారతీయ మార్కెట్‌లో నెలకొన్న దుస్థితికి ఇది నిదర్శనంగా తెలుస్తున్నది. అంతకుముందు నెల నవంబర్‌లో 56.5 శాతంగా నమోదైన వృద్ధిరేటు మరింతగా తగ్గడంతో దేశంలో వ్యాపార-పారిశ్రామిక నిర్వహణ పరిస్థితులు ఇంకా దిగజారాయని సర్వే అభిప్రాయపడింది.పోటీ, ఒత్తిళ్లుతయారీరంగం ఈ స్థాయిలో గడ్డుపరిస్థితులు ఎదుర్కోవడానికి 5 శాతం కంటే ఎక్కువగా కొనసాగుతున్న ద్రవ్యోల్బణం, పోటీ, ఒత్తిళ్లే కారణమని సర్వే అభిప్రాయపడింది. ప్రతీ పది కంపెనీలో కేవలం ఒక్క కంపెనీ మాత్రమే అదనపు కార్మికులను నియమిస్తుండగా, ప్రతీ పదిలో రెండు కంపెనీలు ఉద్యోగులను తీసివేస్తున్నట్టు సర్వే పేర్కొంది.భవిష్యత్తులోనూ కష్టమే!'భారతీయ తయారీ రంగ కార్యకలాపాలు మందగమనంలో కొనసాగుతున్నాయి. గత ఏడాది వచ్చిన కొత్త ఆర్డర్లలో చెప్పుకోదగ్గ వృద్ధేమీ కనిపించలేదు. దీంతో ఉత్పాదక రంగంలో భవిష్యత్తు వృద్ధి బలహీనమే అని చెప్పవచ్చు'

# మన శరీరానికి క్యాన్సర్ రాకుండా చేస్తాయి ఇవి.. వీటిని పొందాలంటే తీసుకోవాల్సిన ఆహారాలు ఇవే..!




**హైదరాబాద్ :** మన శరీరంలో యాంటీ ఆక్సిడెంట్లు ముఖ్యపాత్ర పోషిస్తాయి. మనం తీసుకునే పలు ఆహారాల్లో రకరకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మనకు అనేక రకాలుగా ఉపయోగపడతాయి. మన శరీరంలో ఎప్పటికప్పుడు ఉత్పత్తి అయ్యే ఫ్రీ ర్యాడికల్స్‌ను యాంటీ ఆక్సిడెంట్లు నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా కణాలు డ్యామేజ్ అవకుండా చూసుకోవచ్చు. యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక వ్యవస్థను సైతం పటిష్టం చేస్తాయి. దీంతో తీవ్రమైన క్యాన్సర్, గుండె జబ్బులు వంటి వ్యాధులు రాకుండా అడ్డుకుంటాయి. కనుక మన శరీరానికి యాంటీ ఆక్సిడెంట్ల అవసరం ఎంతగానో ఉంది. ఇక పలు ఆహారాలను తీసుకోవడం వల్ల మన శరీరానికి యాంటీ ఆక్సిడెంట్లు లభించే విధంగా చర్యలు చేపట్టవచ్చు.బ్లూబెర్రీలు..బ్లూబెర్రీలు, దానిమ్మ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. కనుక ఈ పండ్లను ఆహారంలో భాగం చేసుకోవాలి. ఈ పండ్లను తినడం వల్ల ఫ్రీ ర్యాడికల్స్ నాశనం అవుతాయి. కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఈ పండ్లను మీరు రోజూ నేరుగా తినవచ్చు. లేదా జ్యూస్‌లు, సలాడ్స్, స్మూతీల రూపంలో తీసుకోవచ్చు. దీంతో ఆరోగ్యంగా ఉంటారు. అలాగే అకాయ్ బెర్రీస్ అనే ఓ రకమైన బెర్రీ పండ్లలోనూ యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. వీటిని 100 గ్రాముల వరకు తింటే సుమారుగా 400 నుంచి 500 మిల్లీగ్రాముల మేర యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. ఈ పండ్లలో ఆంథోసయనిన్స్ అనే సమ్మేళనాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. ఇవి మన శరీర రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, వాపులు తగ్గుతాయి.క్రాన్ బెర్రీలు..క్రాన్ బెర్రీలను తరచూ తీసుకోవడం వల్ల కూడా యాంటీ ఆక్సిడెంట్లను పొందవచ్చు. ఈ పండ్లలో ప్రో ఆంథోసయనైడిన్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. అందువల్ల ఈ పండ్లను 100 గ్రాముల మేర తింటే సుమారుఆ 250 నుంచి 300 మిల్లీగ్రాముల మేర యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడి నుంచి మనల్ని రక్షిస్తాయి. ఇక యాంటీ ఆక్సిడెంట్లు లభించాలంటే రోజూ ఒక నారింజ పండును తిన్నా చాలు. ఈ పండ్లలో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లలా పనిచేస్తాయి. 100 గ్రాముల నారింజ పండ్లను తింటే సుమారుగా 180 నుంచి 200 మిల్లీగ్రాముల మేర యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. వ్యాధుల నుంచి రక్షిస్తాయి.చెర్రీలు..చెర్రీ పండ్లలోనూ యాంటీ ఆక్సిడెంట్లు అధికంగానే ఉంటాయి. ఈ పండ్లలో ఆంథో సయనిన్స్, విటమిన్ సి అధికంగా ఉంటాయి. 100 గ్రాముల చెర్రీ పండ్లను తింటే 250 నుంచి 300 మిల్లీగ్రాముల మేర యాంటీ ఆక్సిడెంట్లను పొందవచ్చు. ఇవి ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షిస్తాయి. మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. అదేవిధంగా దానిమ్మ పండ్లను కూడా తినవచ్చు. ఈ పండ్లలో ఆంథో సయనిన్స్ ఉంటాయి. 100 గ్రాముల దానిమ్మ పండ్లను తింటే 250 నుంచి 300 మిల్లీగ్రాముల మేర యాంటీ ఆక్సిడెంట్లను పొందవచ్చు. ఇవి ఆక్సీకరణ ఒత్తిడి నుంచి మనల్ని రక్షించి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. స్ట్రాబెర్రీలలోనూ యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగానే ఉంటాయి. వీటిల్లో విటమిన్ సితోపాటు ఫినోలిక్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా మారి మనకు రక్షణను అందిస్తాయి. ఇలా పలు రకాల పండ్లను తినడం వల్ల యాంటీ ఆక్సిడెంట్లను పొందవచ్చు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా ఆరోగ్యంగా ఉండవచ్చు.

# దక్షిణ కొరియా అధ్యక్షుడి అరెస్టుకు ప్రయత్నం విఫలం



**సియోల్:** దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ అరెస్టుకు చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయి. దీంతో అరెస్టును వాయిదా వేస్తున్నట్లు పోలీసులు ప్రకటించారు. సుమారు ఆరు గంటల పాటు.. అధ్యక్షుడి భద్రతా సిబ్బందితో పోలీసులు వాగ్వాదానికి దిగారు. చివరకు పోలీసులు వెనక్కి వెళ్లిపోయారు. అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఘటనలో యూన్‌పై నిఘా సంస్థలు దర్యాప్తు చేపడుతున్నాయి.దేశంలో మార్షియల్ లాను అమలు చేయాలని గత డిసెంబర్‌లో యూన్ ప్రయత్నించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో అధ్యక్షుడు యూన్‌పై విపక్షాలు అభిశంసన ప్రకటించాయి. దీంతో దక్షిణకొరియాలో తీవ్ర రాజకీయ సంక్షోభం ఏర్పడింది. పలు కేసుల్లో విచారణకు హాజరుకావాలని సియోల్ కోర్టు ఇటీవల ఇచ్చిన సమన్లను యూన్ బేఖాతరు చేశారు. మూడు సార్లు ఆయన సమన్లను విస్మరించారు. దీంతో ఇటీవల సియోల్ కోర్టు.. యూన్ అరెస్టుకు వారెంట్ జారీ చేసింది.

## ప్రజా భవన్‌లో 2008 డీఎస్సీ అభ్యర్థుల ఆందోళన



**హైదరాబాద్ :** ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా రేవంత్ రెడ్డి సర్కార్ నెరవేర్చడం లేదంటూ ప్రజలు మండి పడుతున్నారు. అంతేకాకుండా ఎక్కడికక్కడ ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ప్రజా భవన్‌లో 2008 డీఎస్సీ అభ్యర్థులు ఆందోళనకు దిగారు. తమకు ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ నియామక పత్రాలు ఎప్పుడు ఇస్తారని నిలదీశారు.ఈ సందర్భంగా డీఎస్సీ అభ్యర్థులు మాట్లాడుతూ.. 2008 డీఎస్సీ అభ్యర్థుల కోసం జీవో నెంబర్ 9 తెచ్చి క్యాబినెట్ అప్రూవల్ చేసి కూడా సంవత్సరం గడిచింది.. అయినా తమకు ఉద్యోగాలు ఇవ్వలేదు అని తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రెండోసారి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి కూడా 100 రోజులు కావొస్తుంది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం ఒరిజినల్స్ తీసుకోని 4 నెలలు అవుతుంది.. ఒరిజినల్స్ సర్టిఫికెట్స్ లేనందున బయట ఉద్యోగాలు కూడా చేసుకోలేకపోతున్నామని, ఇంట్లో వాళ్లపై ఆధారపడలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందని డీఎస్సీ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఫూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలి : ఎమ్మెల్సీ మధుసూదనాచారి



**హైదరాబాద్ :** తెలంగాణ భవన్‌లో సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, తుల ఉమతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.మహిళా విద్య కోసం సావిత్రి బాయి ఎంతో కృషి చేశారు. ఎన్నో నిర్బంధాల మధ్య మహిళలకు విద్య అందించాలని సావిత్రి బాయి తపించి సొంత వనరులతో విద్యాలయాలు స్థాపించారు. ఆధునిక భారత తొలి మహిళా టీచర్‌గా అవతరించారు. పూలే దంపతుల స్ఫూర్తితో కేసీఆర్ రాష్ట్రంలో వందలాది గురుకులాలను స్థాపించారు. ప్రతికూలతలను ఎదిరించి బడుగు బలహీన వర్గాలకు విద్య నందించిన పూలే దంపతులను ఆదర్శంగా తీసుకుని వారి స్ఫూర్తితో పని చేయాలి. పూలే దంపతులకు భారతరత్న ఇచ్చి గౌరవించుకోవాలి. అదే వారికిచ్చే సముచిత గౌరవం.

దేశం అన్ని రంగాల్లో బాగుపడాలంటే చదువే ముఖ్యమైన ఆయుధం.దేశంలో అట్టడుగు వర్గాలకు విద్యావకాశాలకు నాంది పలికింది పూలే దంపతులే. రిజర్వేషన్ల కోసం, సామాజిక న్యాయం కోసం, మహిళలకు విద్యావకాశాల కోసం విశేషంగా కృషి చేశారు. తొలి మహిళా టీచర్‌గా బాలికల విద్యాభివృద్ధి కోసం సావిత్రి బాయి ఎంతో కృషి చేశారు. కేంద్రంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి. బీసీ గణన దేశవ్యాప్తంగా చేపట్టాలి. రాష్ట్రంలో బీసీలకు నాలుగు మంత్రి పదవులివ్వాలి.మా లాంటి మహిళలం రాజకీయాల్లో రాణిస్తున్నామంటే సావిత్రి బాయి స్ఫూర్తే కారణం. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడిన యోధురాలు సావిత్రి బాయి. కాంగ్రెస్ ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి.సావిత్రి బాయి పూలే జీవితం అందరికీ ఆదర్శ ప్రాయం. బీసీలకు విద్యనందించడంలో సావిత్రి బాయి పాత్ర ఎనలేనిది. విద్యతోనే ఏదైనా సాధ్యమని సావిత్రి బాయి ఆచరణలో నిరూపించారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించాలని బీఆర్ఎస్ దీక్ష



**జయశంకర్ భూపాలపల్లి :** డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు వెంటనే అందించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో లబ్ధిదారులతో కలిసి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ..సామాన్యుడి సొంతింటి కలను నిజం చేయాలని నాడు కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించిందన్నారు.రూపాయి ఖర్చు లేకుండా ఎంతో మంది పేదలకు ఇండ్లను పంపిణీ చేసిందని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం దేశానికే ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు.

అయితే జిల్లాలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన 419 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎంపిక చేసిన లబ్ధిదారులకు కేటాయించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అలసత్వాన్ని ప్రదర్శిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వెంటనే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చైనాలో మరో మహమ్మారి.. హెచ్ఎంపీవీ లక్షణాలు, నివారణ చర్యలు ఇవే..!




**చైనా:** ఐదేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారికి పుట్టినిల్లుగా చెప్పుకునే చైనాలో ఇప్పుడు మరో వైరస్ వ్యాప్తి కలవరానికి గురిచేస్తోంది. ప్రస్తుతం అక్కడ హ్యూమన్ మెటా ప్న్యూమోవైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందిందని, కొవిడ్ వెలుగులోకి వచ్చిన సరిగ్గా ఐదేండ్ల తర్వాత మరో ప్రమాదకర వైరస్ వ్యాప్తి చెందుతున్నదని స్థానిక, సామాజిక మాధ్యమాల్లో వార్తలు వస్తున్నాయి. ఈ వైరస్ బారినపడి అక్కడి ప్రజలు పెద్ద ఎత్తున ఆసుపత్రుల్లో చేరుతున్నట్లు సమాచారం. హెచ్ఎమ్పీవీతోపాటు ఇన్ఫ్లూయెంజా ఏ, మైకోప్లాస్మా, నిమోనియా, కొవిడ్ –19 వైరస్‌లు కూడా వ్యాప్తి చెందుతున్నట్లు తెలిసింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఆ దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ ప్రకటించినట్లు పలువురు నెటిజన్లు పేర్కొంటున్నారు. అయితే, దీనిపై స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో ఈ కొత్త వైరస్ లక్షణాలు, ఎలా వ్యాపిస్తుంది, నివారణ చర్యలు వంటి విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం. కొవిడ్ తరహా లక్షణాలేఈ వైరస్ సోకిన వారిలో కొవిడ్ తరహా లక్షణాలే కనిపిస్తాయని తెలిసింది. దగ్గు, జ్వరం, ముక్కు రంధ్రాలు మూసుకుపోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలు ఈ వైరస్ సోకిన వారిలో ప్రధానంగా కనిపిస్తుంటాయి. వైరస్ తీవ్రమైతే బ్రోన్కైటిస్, న్యుమోనియా వంటి సమస్యలకు దారితీస్తుంది. మూడు లేదా ఆరురోజుల వరకూ లక్షణాలు ఉంటాయి. ఇన్‌ఫెక్షన్ తీవ్రతను బట్టి లక్షణాలు వేర్వేరు వ్యవధిలో ఉంటాయి. కరోనా మాదిరిగానే ఒకరి నుంచి మరొకరికి ఈ వైరస్ ఈజీగా సోకుతుంది. చిన్న పిల్లలు, వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వాళ్లపై ఈ వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఈ వైరస్ దరి చేరకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. చేతులను తరచూ సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు నోరు, ముక్కును కప్పుకోవడం.. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, రద్దీ ఉన్న ప్రదేశాలకు దూరంగా ఉండడం వంటివి తప్పనిసరిగా పాటించాలి. తద్వారా వైరస్ వ్యాప్తిని కాస్తమేర కట్టడి చేసే అవకాశం ఉంటుంది.

# మహిళలు ఇంటికే పరిమితం కాదని నిరూపించిన సావిత్రీ బాయి పూలే: మంత్రి సీతక్క

**హైదరాబాద్:** దేశంలో మొదటి సారి సావిత్రీ బాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నామని మంత్రి సీతక్క అన్నారు. సామాన్య మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని చెప్పారు. స్త్రీలకు చదువు అవసరం లేదనే మూఢనమ్మకాల నుంచి ఇప్పుడిప్పుడే బయటపడ్డామని తెలిపారు. మహిళలు ఇంటికే పరిమితం కాదని సావిత్రీ బాయి పూలే నిరూపించారని వెల్లడించారు. చదువు గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి సావిత్రీ బాయి పూలే అన్నారు. ఆదివాసీ బిడ్డ రాష్ట్రపతిగా ఉన్నారని తెలిపారు.
భార్యాభర్తలు రోజంతా పనిచేసినా.. సాయంత్రం భార్య మాత్రమే ఇంట్లో పని ఎందుకు చేయాలని ప్రశ్నించారు. భార్యాభర్తలు ఇద్దరూ చేయాల్సిందేనని స్పష్టం చేశారు.



మహిళా సంఘాలకు లోన్‌బీమా పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. 17 రకాల వ్యాపారాలతో మహిళలకు ఉపాధి కల్పిస్తున్నామని వెల్లడించారు. నాణ్యత, మంచి రుచితో ఆరోగ్యకరమైన చేపల వంట కాలు తయారుచేయాలని సూచించారు. ఫిష్‌ఫుడ్‌కు మంచి బ్రాండ్ క్రియేట్ కావాలని, 100 శాతం సక్సెస్ రేట్ ఉండాలన్నారు. అమ్మ చేతి వంటకు మారుపేరుగా ఇందిరా మహిళా క్యాంటీన్లు ఉండాలని తెలిపారు. సంచార చేపల విక్రయ వాహనాల్లో వ్యాపారాలు విజయవంతం కావాలన్నారు. మండల కేంద్రం వరకు ఈ వ్యాపారం వెళ్లాలని ఆకాంక్షించారు. అంతకుముందు సావిత్రీబాయి పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా నిర్వహిస్తున్నందుకుగాను సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ మంత్రి సీతక్క ట్వీట్ చేశారు. ఇది మహిళలందరికి గర్వకారణమని చెప్పారు. సావిత్రీబాయిని స్పూర్తిగా తీసుకుని మహిళలందరినీ సాధికారత దిశగా నడిపించేందుకు ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# కస్తూర్బా గాంధీ ఉద్యోగులను చర్చలకు పిలువాలి : బీవీ రాఘవులు




**సంగారెడ్డి :** రాజకీయ స్వార్థం కోసమే జమిలి ఎన్నికల కోసం బీజేపీ ప్రయత్నిస్తున్నదని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు విమర్శించారు. సంగారెడ్డి సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఢిల్లీ ఎన్నికల్లో ప్రయోజనం కోసమే ఒకే దేశం, ఒకే ఎన్నికని బీజేపీ కుట్రలు పన్నుతున్నది. పార్లమెంట్‌లో జమిలి బిల్లు పాస్ కాదని విషయం తెలిసినా హైలెట్ కావడం కోసమే బీజేపీ అబద్ధాలు ప్రచారం చేస్తున్నదని మండిపడ్డారు. రాష్ట్రంలో మంత్రులు కస్తూర్బా ఉద్యోగుల సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. పంజాబ్‌లో గత 39 రోజులుగా రైతులు ఉద్యమం చేస్తున్నారు. దలేవాల్ అనే రైతు నాయకుడు హాస్పిటల్‌లో నిరాహార దీక్ష చేస్తున్నారు . అయినా కేంద్ర ప్రభుత్వం రైతుల ఆందోళనలపై స్పందించకపోవడం దారుణమన్నారు. కస్తూర్బా గాంధీ ఉద్యోగులు గత 25 రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే వారి డిమాండ్‌లపై దృష్టి సారించాలి. ఉద్యోగులను చర్చలకి పిలిచి ప్రభుత్వం మాట్లాడాలని సూచించారు.

# సావిత్రీ బాయి పూలేకు నివాళులు అర్పించిన సీఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్ :** చదువుల తల్లి, భారతదేశపు మ్నొట్టమ్నొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆ మహనీయురాలికి నివాళులు అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సామాజిక అసమానతలు, లింగ వివక్ష వంటి అనేక సామాజిక రుగ్మతలపై సావిత్రీబాయి పూలే అనేక పోరాటాలు చేశారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. సమాజ హితం కోసం ఆ మహనీయురాలు చేసిన సేవలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. కాగా, మహిళలు, ఆడపిల్లల చదువు కోసం చేసిన విశేష సేవలకు గానూ ప్రతి ఏటా జనవరి 3న వారి సేవలు స్మరించుకుంటూ అధికారికంగా టీచర్స్ డే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# ఇలా చేస్తే పోలీసుల ఆత్మహత్యలను ఆపవచ్చు.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కీలక సందేశం

**హైదరాబాద్ :** రాష్ట్రంలో వరుసగా చోటు చేసుకుంటున్న పోలీసుల ఆత్మహత్యలపై మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల ఆత్మహత్యలను ఆపేందుకు ఏం చేయాలనే విషయాలపై ఆయన ఓ కీలక సందేశం ఇచ్చారు. తన అనుభావాలను పంచుకుంటూ.. పోలీసు ఉన్నతాధికారులకు కీలక సూచనలు చేశారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. తెలంగాణలో గత 30 రోజుల్లోనే ఆరు మంది పోలీసులు తమ విలువైన ప్రాణాలను చేజేతులా నాశనం చేసుకున్నారని ఆర్ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న కూడా ఒక కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నారు. ఈ పరంపర ఇంతటితో ఆగాలి అని ఆయన అన్నారు. ప్రియమైన పోలీసు మిత్రులారా..గత ముప్పై సంవత్సరాలుగా నేనూ ఆయుధాల మధ్యనే బతుకుతున్నా. సర్వీసులో ఎన్నో చెప్పుకోలేని అవమానాలు, నిరాశలు, సహచరుల అకాల మరణాల్లాంటి ఎన్నో బాధలు ఎదురైనవి. కొన్ని నెలల తరబడి పోస్టింగ్ ఇవ్వకుండా నన్ను ఇంట్లో కూర్చోబెట్టారు కూడా. అయినా కూడా నేను ఎన్నడూ తాగుడుకు బానిస కాలేదు. నాకు ఎన్నడూ చావాలనిపించలేదు. భవిష్యత్తులో కూడా నాకు ఈ ఆలోచన రాదు. ఆ రహస్యం ఏంటో మీకు చెప్పాలని ఉంది. దీని వల్ల మీరు సజీవంగా, మీ కుటుంబాలు సంతోషంగా ఉంటాయనే చిన్న ఆశ నాకు ఉంది. నేను ఐపీయస్ అధికారిని ఐనా, నాదీ మీ అందరి లాంటి నేపథ్యమే. మారుమూల ప్రాంతాల్లో చదవడం, మంచి అవకాశాల కోసం నగరాలకు రావడం, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఏదో సాధించాలనే పట్టుదల తో రాత్రింబవళ్లు




చదవడం, చివరికి విజయం సాధించడం.. తరువాత పోలీసు అకాడమీలో ట్రైనింగ్ ఒక గొప్ప అనుభూతి. అది జీవితానికి ఒక గొప్ప క్రమశిక్షణను అలవాటు చేసింది. మూడు దశాబ్దాలుగా నాకు వచ్చిన ఈ అరుదైన అవకాశాన్ని (పోలీసు ఉద్యోగం) నిరంతరం ప్రజలకు నాకు చేతనైనంత మేలు చేయడానికే వాడాను. మీరు కూడా అలాగే వాడాలి. ఈ విషయాన్ని చాలా రోజుల తరువాత విక్టర్ ఫ్రాంకెల్ రాసిన 'అర్థం కోసం అన్వేషణ' పుస్తకం లో చదివాను. మీరు కూడా చదవండి. మీకు చావాలనిపించదు. నేను పోలీసు ఉన్నతాధికారి కావడం వల్ల నేను పుట్టి పెరిగిన ఊరు చివర్లో ఉన్న మా కాలనీ ప్రజలకు, నా స్నేహితులకు, ఒక గుర్తింపు దొరికింది. నేను పోలీసు వాహనంలో మా ఊరికి పోయినప్పుడు మా బస్తీ ప్రజల ఆనందానికి అవధుల్లేవు. మీ అందరికీ ఇలాంటి అనుభవాలే ఎదురై ఉంటయి. మీరందరూ, మీ మీ సమూహాల్లో సెలబ్రిటీలు. మీ గురించి మీ తల్లిదండ్రులు మీకు తెలవకుండా చాలా గొప్పగా ఊర్లో చెప్పుకుంటరు. ఒక్క మాటలో చెప్పాలంటే మీరు మీ కుటుంబాలకు, మీ సమాజానికి సమూహానికి ఒక గొప్ప బలం. మనంతటికి మనం ఆత్మహత్యలు చేసుకుంటే వాళ్ళ పరిస్థితి ఏంది? ఆలోచించండి. అసలు రోజూ చావులను ఎఫ్ఐఆర్‌లు, పంచనామాలు, పోస్టుమార్టంల రూపంలో చూసే మనకు చావాలన్న ఆలోచన రావడమే విడ్డూరంగా ఉంది! అయినా మనుషుల ప్రాణాలను కాపాడడానికి జీతం తీసుకునే మనం, మన ప్రాణాలు మనమే తీసుకొనుడేంది??మీకు తెలుసా?మన వల్ల మనకు తెలియకుండానే ఎన్నో జీవితాలు రోజూ సురక్షితంగా ఉంటాయో? గొప్ప విలువ ఉన్న ఇలాంటి జీవితాన్ని, ఒక పిరికి ఆలోచనతో క్షణికావేశంలో నాశనం చేసుకోకూడదు. మనం చేసే చిన్న చిన్న తప్పుల గురించి రోజుల తరబడి ఆలోచించే సమయం ఎవరికీ లేదు. తప్పులను డిలీట్ చేసుకొని మనం ముందుకు సాగాల్సిందే. నిజం చెప్పాలంటే ఎవరి బతుకుల్లో వారు బిజీగా ఉన్నారు. ఆరోగ్యం బాగాలేక పోతే డాక్టర్ దగ్గరికి పోవాలి. మరో మహిళ/పురుషుడు మన జీవితాల్లోకి అక్రమంగా ప్రవేశిస్తే అర్జెంటుగా మన జీవిత భాగస్వామితో ఆ విషయాన్ని నిర్మొహమాటంగా షేర్ చేసుకోవాలి.. పరిష్కారం కనుగొనాలి. అంతే గాని అందరికీ తెలుస్తదని భయపడి ప్రాణాలు తీసుకుంటే మీ పిల్లలు, తల్లిదండ్రులు రోడ్డు మీద పడరా? నా అనుభవంతో, కొంతమంది నిపుణులు, పోలీసు ఆఫీసర్లతో మాట్లాడి కింది సలహాలను ఇస్తున్నాను. దయచేసి చదవండి-పాటించండి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తన సందేశంలో పేర్కొన్నారు.

# మణిపూర్ గవర్నర్‌గా అజయ్ కుమార్ భల్లా ప్రమాణస్వీకారం

**న్యూఢిల్లీ:** కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లా ఇవాళ మణిపూర్ గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది. లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య స్థానంలో గవర్నర్‌గా భల్లా బాధ్యతలు చేపట్టనున్నారు. జూలై 2023 నుంచి లక్ష్మణ్ ప్రసాద్.. ఇంచార్జ్ గవర్నర్‌గా చేసిన విషయం తెలిసిందే. 1984 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన భల్లాది.. అస్సాం మేఘాలయా క్యాడర్. ఆగస్టు 2024 వరకు అయిదేళ్ల పాటు ఆయన కేంద్ర హోంశాఖ కార్యదర్శిగా చేశారు. వాస్తవానికి భల్లాది పంజాబ్‌లోని జలంధర్. అయితే మణిపూర్ గవర్నర్‌గా ఆయన్ను నియమించడం ఆసక్తిగా మారింది. 2023 మే నుంచి మణిపూర్ వర్గ హింసతో రగిలిపోతున్న విషయం తెలిసిందే. మణిపూర్ గవర్నర్‌గా భల్లాను నియమిస్తూ డిసెంబర్ 24వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధికారిక నోటిఫికేషన్ జారీ చేసింది. గురువారం ఇంఫాల్‌లో భల్లాకు అరుదైన గౌరవం దక్కింది. మణిపూర్ డీజీపీ రాజీవ్ సింగ్ నేతృత్వంలోని బృందం ఆయనకు స్వాగతం పలికింది.



# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. ముగ్గురు మావోలు హతం



**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్ మరోసారి ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. గరియాబాద్ జిల్లా ఇందగావ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సొర్నామల్ అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోలు హతమయ్యారు.
అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో స్థానిక పోలీసులు, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ జవాన్లు సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఒడిశాలోని నవరంగపూర్‌కు చెందిన సైనికులు కూడా ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టారు. ఈ ఆపరేషన్‌లో ముగ్గురు నక్సలైట్లు హతమైనట్లు పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగుతున్నట్లు తెలిపారు.

# దేశ ప్రగతిలో ఐఐటీలది కీలక పాత్ర : డిప్యూటీ సీఎం భట్టి




**సంగారెడ్డి :** తెలంగాణలో 2030 నాటికి 2 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులే లక్ష్యంగా పని చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖనిజ ఉత్పత్తుల కోసం ఐఐటీ హైదరాబాద్‌తో సింగరేణి ఒప్పందం చేసుకోవడం సంతోషకరమైన విషయం అన్నారు. దేశ ప్రగతిలో ఐఐటీలది కీలక పాత్ర అని పేర్కొన్నారు. జవహర్ లాల్ నెహ్రూ ఆధునిక దేవాలయాలు అయిన ఐఐటీలకి అంకురార్పణ చేశారని చెప్పారు. ఐఐటీ హైదరాబాద్ విద్యాసంస్థ కాదు ఆవిష్కరణలకు కేంద్ర బిందువని ప్రశంసించారు. ఫ్లోటింగ్ సోలార్ పై తెలంగాణలో పెట్టుబడులు పెడుతామని స్పష్టం చేశారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తెలంగాణను మారుస్తామని భట్టి విక్రమార్క తెలిపారు.

# చిక్కుకున్న నేవీ స్కైడైవర్స్ పారాచూట్‌లు.. తర్వాత ఏం జరిగిందంటే?



**అమరావతి:** విన్యాసాల కోసం నేవీ స్కైడైవర్స్ విమానం నుంచి దూకారు. అయితే ఇద్దరు స్కైడైవర్స్ గాలిలో ఉండగా వారి పారాచూట్‌లు చిక్కుకున్నాయి. దీంతో నియంత్రణ కోల్పోయారు. గాలిలో తిరుగుతూ వేగంగా భూమి మీదకు దూసుకొచ్చి సముద్రంలో పడ్డారు. అదృష్టవశాత్తు రెస్క్యూ బోట్లు అక్కడ ఉండ టంతో ఆ స్కైడైవర్స్‌ను వెంటనే కాపాడారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ప్రతి ఏటా డిసెంబర్ 4న నేవీ డే నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో ఉన్న ఈస్టర్న్ నేవల్ కమాండ్ తన శక్తి, సామర్థ్యాలను చాటేందుకు సన్నద్ధమైంది. కాగా, గురువారం విశాఖపట్నంలోని రామకృష్ణ బీచ్ వద్ద నేవీ సిబ్బంది రిహార్సల్ నిర్వహించారు.

# అక్కను ఎక్కువగా ఇష్టపడుతోందని.. తల్లిని చంపిన కుమార్తె




**ముంబై:** అక్క పట్ల ఎక్కువగా ఇష్టం చూపుతున్న తల్లిపై చిన్న కుమార్తె ద్వేషం పెంచుకున్నది. తనను చూసేందుకు ఇంటికి వచ్చిన ఆమెతో ఘర్షణ పడింది. ఈ నేపథ్యంలో కత్తితో పొడిచి తల్లిని హత్య చేసింది. అనంతరం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయింది. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. 63 ఏళ్ల సబీరా బానో తన కుమారుడితో కలిసి ముంబ్రాలో నివసిస్తున్నది. 41 ఏళ్ల చిన్న కుమార్తె రేష్మా ముజఫర్‌ను చూసేందుకు గురువారం రాత్రి కుర్లాలోని ఖురేషీ నగర్‌లోని ఆమె ఇంటికి వెళ్లింది. కాగా, తల్లి సబీరా అక్క పట్ల ఎక్కువ ప్రేమ చూపడంపై చిన్న కుమార్తె రేష్మా ద్వేషం పెంచుకున్నది. ఈ నేపథ్యంలో తనను చూసేందుకు ఇంటికి వచ్చిన ఆమెతో ఈ విషయంపై వాగ్వాదానికి దిగింది. ఇది కాస్తా వారి మధ్య ఘర్షణకు దారి తీసింది. ఈ నేపథ్యంలో వంట గదిలోని కత్తితో వృద్ధురాలైన తల్లి సబీరాను కుమార్తె పొడిచింది. ఆమె మరణించడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రేష్మా మానసిక పరిస్థితిని తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

# వైజాగ్ సెంట్రల్ జైలులో మళ్లీ కలకలం.. నర్మదా బ్లాక్‌లో మరో మొబైల్ స్వాధీనం



**వైజాగ్ :** వైజాగ్ సెంట్రల్ జైల్లో మరోసారి మొబైల్ ఫోన్లు దొరకడం కలకలం రేపింది. నర్మదా బ్లాక్‌లో శుక్రవారం మరో మొబైల్‌ను అధికారులు గుర్తించారు. సిమ్ కార్డు లేని మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నారు. సూపరింటెండెంట్ మహేశ్‌బాబు నేతృత్వరంలో సెంట్రల్ జైలులో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. రెండు రోజుల క్రితం విశాఖ సెంట్రల్ జైలులో రెగ్యులర్ తనిఖీలు చేపట్టగా.. పెన్నా బ్యారక్ సమీపంలో పోలీసులకు నాలుగు అడుగుల లోతులో పాతిపెట్టిన ఓ ప్యాకెట్ కనిపించింది. పెన్నా బ్యారక్ సమీపంలోని పూల కుండీల వద్ద భూమిలో 4 అడుగుల లోతులో ఈ ఫోన్లను కవర్‌లో పెట్టి పాతిపెట్టారు. వాటిపై రెండు రాళ్లు కప్పి పైన పూల కుండీని పెట్టారు. అనుమానాస్పదంగా కనిపించడంతో దాన్ని పరిశీలించగా అందులో రెండు సెల్‌ఫోన్లు, ఒక పవర్ బ్యాంక్, రెండు చార్జింగ్ వైర్లు, ఫోన్ బ్యాటరీ కనిపించాయి. సెల్‌ఫోన్లు దొరకడంతో పోలీసులు అప్రమత్తమై వాటిని స్వాధీనం చేసుకున్నారు. అయితే ఆ సెల్‌ఫోన్లలో సిమ్ కార్డులు లేకపోవడం పలు అనుమానాలను రేకెత్తించింది. రెండు మొబైల్ ఫోన్లు దొరికిన నేపథ్యంలో శుక్రవారం నాడు మరోసారి క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టగా నర్మదా బ్లాక్‌లో మరో మొబైల్ దొరికింది. ఇప్పటివరకు విశాఖ సెంట్రల్ జైలులో మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

# తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత.. ఆ రెండు జిల్లాలకు ఎల్లో అలర్ట్..



**హైదరాబాద్ :** తెలంగాణలో రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతోందని వాతావరణ శాఖ వెల్లడించింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదు అవుతున్నట్లు తెలిపింది. రాష్ట్రంలో ఈశాన్య గాలులు చురుకుగా వీస్తుండటంతో చలి తీవ్రత మరింత పెరిగిందని పేర్కొంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంది. ఆదిలాబాద్ జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రత 12.8 డిగ్రీల నుంచి 7.2 డిగ్రీలకు పడిపోయిందని తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాలకు రెండు రోజుల పాటు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. అత్యంత కనిష్ఠంగా హెచ్‌సీయూలో 8.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బీహెచ్ఈఎల్ వద్ద 8.8, రాజేంద్రనగర్‌లో 9.4, మౌలాలీలో 9.6, శివరాంపల్లిలో 10.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. దీంతో ప్రజలు చలికి వణికిపోయారు. శుక్రవారం రాత్రి కూడా ఇలాగే ఉంటుందని, ఉష్ణోగ్రతలు అతి తక్కువకు పడిపోతాయని వాతావరణ శాఖ తెలిపింది.

# నిర్మల్ ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు









**తేదీ, జనవరి 03, 2025, నిర్మల్:** జిల్లా కేంద్రంలోగురువారం రోజున సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ముధోల్ శాసనసభ్యులు రామారావు పటేల్ తో కలిసి నిర్మల్ ఉత్సవాల కార్యక్రమానిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 5, 6, 7 వ తేదీలలో మూడు రోజులపాటు జరగబోవు నిర్మల్ ఉత్సవాల కార్యక్రమాలను జిల్లా సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా నిర్వహించాలని ఆదేశించారు. అధికారులంతా శాఖల వారీగా కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి కార్యక్రమం విజయవంతానికి కృషి చేయాలన్నారు. ఎక్కువ సంఖ్యలో స్టాళ్లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా చరిత్రను తెలియజేసే విధంగా ప్రభుత్వ విద్యా సంస్థల విద్యార్థులచే సంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజలను ఆకట్టుకునే విధంగా హెూర్డింగులు ఏర్పాటు చేసి, కరపత్రాలను పంపిణీ చేయాలన్నారు. నిర్మల్ ఉత్సవాల కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సందర్శకులకు త్రాగునీరు, మరుగుదొడ్ల వంటి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వాహనాల పార్కింగ్ కు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలనీ, పోలీసు శాఖ వారి సహకారంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్మల్ ఉత్సవాలను నిర్వహించాలన్నారు. సందర్శకులకు అన్ని వివరాలు తెలిసే విధంగా సూచికల బోర్డులను ఏర్పాటు చేయాలని, కార్యక్రమాన్ని సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంచాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినప్పుడు విద్యుత్ సరఫరాలో ఆటంకం లేకుండా చూడాలన్నారు.
అనంతరం ముధోల్ శాసనసభ్యులు రామారావు పటేల్ మాట్లాడుతూ, నిర్మల్ ఉత్సవాల పేరిట కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమ విజయవంతానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, అదనపు ఎస్పీ ఉపేంద్ర రెడ్డి, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ సత్యం, బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

### ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా జరిపారు







**తేదీ, జనవరి 03, 2025- నిర్మల్:** జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజున కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, సాటి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని, తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రామారావు, సిపిఓ జీవరత్నం, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి శ్రీనివాస్, పరిశ్రమల మేనేజర్ నరసింహ రెడ్డి, ఏవో సూర్యారావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి



**మందమర్రి:**-కుల వివక్షతకు, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీర మహిళ, స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మొయ్య రాంబాబు, కనకం రవీందర్,
పల్లె నరసింహులు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంజీవ్, చంద్ర మొగిలి, ఉప్పులేటి నరేష్, పున్నం, సుమన్, క్రాంతి కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**మహబూబాబాద్ :**తెలంగాణ గిరిజన సంఘం(టీజీఎస్), కెవిపిఎస్ మహబూ బాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్థానిక ఓసి క్లబ్లో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శిలు భూక్య హరినాయక్, దుడ్డెల రామ్మూర్తి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న నాయక్ ,బిచ్చు నాయక్,ధరావత్ కోటేష్ మరియు కెవిపిఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు



**మందమర్రి:**-జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సావిత్రి బాయ్ పూలే 194వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ కమిటీ సభ్యులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పులమాల వేసి, కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కమిటీ అధ్యక్షుడు సకినాల శంకర్. పట్టణ గౌరవాధ్యక్షుడు పొలు శ్రీనివాస్ లు మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని అన్నారు. జ్యోతిరావు పూలే భార్య యాగు సావిత్రిబాయి పూలే కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అని, ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని, నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారని, కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారని తెలిపారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేశారని, సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు, కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ గౌరవ అధ్యక్షులు పోలు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బత్తుల సతీష్ బాబు, కోశాధికారి కాదలి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటేష్, పట్టణ ముఖ్య సలహాదారుడు రామసాని శేఖర్, మండల అధ్యక్షుడు కుదిరె అంజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బెర వేణుగోపాలరావు, వైస్ ప్రెసిడెంట్ దేవలపల్లి ప్రభాకర్, ఎదులపురం రాజు, పోలు సంపత్, గాండ్ల సంజీవ్, మాడగొని శంకర్, పొలు కుమార్, కొక్కుల సారంగపాణి, గట్ల సారంగపాణి, స్వచ్ఛంద సేవా అధ్యక్షులు ఇబ్రహీం, సామాజిక కవి రచయిత సుందిళ్ల రాజయ్య, రమేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దూస్ కల్ లో ఘనంగా మహిళా ఉపాధ్యాయదినోత్సవం



**షాద్ నగర్ జనవరి03:** రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ నియోజ కర్గంలోని ఫరూఖ్ నగర్ మండలంలోని దూస్ కల్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నేడు "మహిళా ఉపాధ్యాయదినోత్సవం" కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రాంగణంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలతో అలంకరించి తన జీవిత చరిత్ర మరియు మహిమ గురించి చిన్నారులు, ఉపాధ్యాయులు కొనియాడారు. మహిళా ఉపాధ్యాయినీలైన రేవతి, అన్నపూర్ణ, శైలజ, అవంతిక లను పాఠశాల సిబ్బంది శాలువాలు, బొకెలు, పూలమాలలతో సత్కరి ంచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు బుద్ధదేవ్, సతీష్, రెడ్యాలాల్, సంతోష్ బాబు, శ్రీనివాసులు, సర్ఫరాజ్ అన్వర్ లు పాల్గొనడం జరిగింది.

## కొందుర్గు మండల వివిధ గ్రామాలలో బూతు కమిటీల ఎన్నిక

### ఉత్సాహంగా పాల్గొన్న పార్టీ శ్రేణులు

**అన్ని వర్గాల ప్రజలు బీజేపీ వైపు మొగ్గ**

**కొందుర్గు మండల ఎన్నికల అధికారులుగా శ్రీ మచ్చ సుధాకర్ రావు రాష్ట్ర కన్వీనర్ చేనేత విభాగము మరియు శ్రీ చిట్టెం లక్ష్మి కాంత్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు**



**షాద్ నగర్ నగర్ జనవరి 03:**రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల 16 గ్రామాలలో విస్తృతంగా పర్యటించి బూతు కమిటీలు వెయ్యడం జరిగింది. అన్ని గ్రామాలలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొంటు ఏకగ్రీవంగా బూతు కమిటీ అధ్యక్ష,కార్యదర్శుల తో పాటు వివిధ పదవులకు ఏకగ్రీవంగాఎన్నుకున్నారు ,గ్రామాలలో అన్నీ వర్గాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మండలంలోని ఉమ్మెంత్యాల59,ఆర్ సి మర్రి56, బైరంపల్లి 66,శ్రీరంగాపుర్ 65, గంగన్న గూడ 76,తంగళ్లపల్లి 97,పర్వతాపూర్ 95,ఆగిర్యాల 109,లాల పేట 60,మూట్పూర్ 57,58 మరియు,చేరుకుపల్లి 77,విశ్వనాథ్ పూర్ 94 బూతులుపూర్తిస్థాయిలో కమిటీ వేసినట్లు ఎన్నికల అధికారులు మచ్చ సుధాకర్ రావు,చిట్టెం లక్ష్మికాంత్ రెడ్డి తెలియజేశారు. మిగిలిన బూతులు ఈ రోజు పూర్తి చేసి పార్టీకి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వతాపూర్ బోయ అశోక్ ,బావహ రెడ్డి పర్వతాపూర్ మాజీ సర్పంచ్,కిసాన్ మోర్చ జిల్లా అధికార ప్రతినిధి శివారెడ్డి ,అన్నిగ్రామల అధ్యక్షులు ముఖ్య నాయకులు మచ్చ సుధాకర్ రావు చిట్టెం లక్ష్మి కాంత్ రెడ్డి
కొందుర్గు మండల బీజేపీ ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### ధర్మారపు వెంకన్న జిల్లా ప్రధాన కార్యదర్శి



**:-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలో కేంద్రంలో మండల అధ్యక్షుడు భూక్యా లింగం నాయక్ అద్వర్యంలో జరిగిన సంస్థాగత ఎన్నికల సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా మం డల పరిశీలకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న పాల్గొని మండల ఎన్నికల అధికారి బానొత్ శ్రీను తో కలిసి మండల అధ్యక్ష పదవి కోసం అభ్యర్థనలు అభ్యర్థుల నుండి స్వీకరించడం జరిగింది. తర్వాత విలేకరుల సమావే శంలో మాట్లాడుతు ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలను అమలుపరచలేక మోసపూరిత మాటలు చెప్పి రోజు రోజు పబ్బం గడుపుతూ ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే వారి ఇచ్చిన 6 గ్యారంటీలను అమలుపరిచి సంస్థ గత ఎన్నికల్లో ఓటు అడగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జనార్ధన్, మండల ప్రధాన కార్యదర్శి హుస్సేన్,జగన్, పులి శ్రీనివాస్, పాల్వాయి భాస్కర్, మమత, నాగరాజుపాల్గొన్నారు

# సావిత్రిబాయి పూలే మహనీయురాలు



**భారతదేశంలో సమ సమాజ స్థాపన నిర్మాణం కోసం, మహిళా విద్యాభివృద్ధికి తోడ్పడిన ఉత్తమురాలు**

**సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరిపించడం సంతోషకరం**

**సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం గర్వకారణం**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్ నగర్ జనవరి03:**భారతదేశంలో సమ సమాజ స్థాపన నిర్మాణం కోసం, సమాజాన్ని అన్ని రకాలుగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో జ్యోతిబాపూలే, మరియు సతీమణి సావిత్రి భాయి పూలే ప్రభుత్వాలు సహకరించక పోయిన సొంత పాఠశాలలు ఏర్పాటు చేసి నిర్మాణం చేసి గొప్ప సామాజిక సేవ చేసిన సంఘసంస్కర్తలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా గల సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక గొప్ప నిర్ణయం తీసుకుందని సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా అధికారికంగా రాష్ట్రవ్యాప్తంగా జయంతి ఉత్సవాలు నిర్వహించడం, మహిళలకు కూడా గర్వకారణమైన 200 సంవత్సరాల కింద సావిత్రిబాయి పూలే ఆలోచనలు, మహిళా అభివృద్ధి, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై ఆలోచన చేసిన సావిత్రిబాయి పూలే గొప్ప మహనీయులని తెలిపారు. వారిద్దరి ఆశయాలను ఆలోచనలను మన మనసు నుంచి వారి మార్గంలో నడిచి వారిని ఆదర్శంగా తీసుకోని అందరం ముందుకు సాగాలన్నారు. పూలే దంపతుల కన్న కలలు నిజం కావాలంటే మనందరం వారి ఆశయ సాధనలో ముందు ండా లన్నారు. స్వాతంత్రం రాకముందే ప్రజాస్వామ్యం ఎలా ఉండాలో కలలుగొన్న పూలే దంప తు లు నిజంగా మహనీయులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్య కర్త లు అధిక సంఖ్యలో పాల్గొని మహనీయురాలు సావిత్రిబాయి పూలే ఘనంగా నివాళులు అర్పించారు.

## బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి

### కళ్లకు గంతలతో నిరసన



**మంచిర్యాల :**-బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం కండ్లకు గంతలు కట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి జిల్లాలో జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 5 ఏళ్లలో బీసీల సంక్షేమానికి లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని, బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి చట్టం చేస్తామని, ఎంబిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని, ప్రతి జిల్లా కేంద్రంలో బీసీ భవనం నిర్మిస్తామని తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన కాంగ్రెస్ అధికారం చేపట్టి సంవత్సరం కాలవుతున్న ఏ ఒక్క హామీని నెరవేర్చిన దాఖలు లేకపోవడం అంటే ఇది బీసీ సమాజాన్ని మభ్యపెట్టడమే అవుతుందని, బీసీల ఓట్లతో అధికారం చేపట్టిన విషయాన్ని కాంగ్రెస్ విస్మరిస్తుందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్, నాయకులు శాఖపురి భీమసేన్, కీర్తి బిక్షపతి, చంద్రగిరి చంద్రమౌళి, అంకం సతీష్, బండ సతీష్, అరెందుల రాజేశం, షేక్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రక్తదానం

### బీసీల ఆకాంక్షకను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్**




**మంచిర్యాల:**-సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్ శుక్రవారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనేక సంవత్సరాలుగా సావిత్రి బాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని బీసీలు, బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో తమ ఆకాంక్షకను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా సావిత్రిబాయి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని అలాగే ఆమెకు భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి శాఖపురి భీమ్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

### జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి

**మంచిర్యాల :**-పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే నిరుద్యోగ యువతకు ఉచిత ఫౌండేషన్ శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్-1, 2, 3, 4, కేంద్ర ప్రభుత్వ స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్, బ్యాంకింగ్ తదితర పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న మైనారిటీ అభ్యర్థులకు అనుభవజ్ఞులైన శిక్షకులతో 4 నెలల ఉచిత ఫౌండేషన్ శిక్షణ అందించడం జరుగుతుందని, అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల మైనారిటీ అభ్యర్థులు (ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సికులు) తమ దరఖాస్తు తో అవసరమైన ధృవపత్రాలు జతపరిచి ఈ నెల 10వ తేదీలోగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో మొదటి అంతస్తు ఎఫ్-5 లో గల జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో పని వేళల యందు అందించాలని తెలిపారు. ఇతర వివరాలకు 9063155001 నంబర్ లఛ సంప్రదించవచ్చని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఎస్ఎఫ్ఐ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ప్రిన్సిపాల్ కల్పన



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 03** :ములకలపల్లి ఎస్ఎఫ్ఐ నూతన 2025 సంవత్సర క్యాలెండర్ ను శుక్రవారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల నందు ములకలపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కల్పన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కల్పన మాట్లాడుతూ... విద్య హక్కుల కోసం పోరాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని, పరీక్షలలో మంచి ర్యాంకు సాధించాలని పట్టుదలతో చదువుకోవాలని అన్నారు. ఎస్ఎఫ్ఐ కాలేజీ నాయకులు సోహెల్ మాట్లాడుతూ... నిరంతరం విద్యార్థుల హక్కుల పోరాటాలలో విద్యార్థులకు అందుబాటులో ఉండే విద్యార్థి ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. 1970లో ఏర్పడిన ఎస్ఎఫ్ఐ 55 సంవత్సరాలుగా విద్యార్థుల సమస్యలపై హక్కుల కై అనేక ఉద్యమాలు,పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. విద్యార్థుల సమస్యల పై నిరంతరం గళం విప్పి సమస్యల పరిష్కరమైయ్యేవరకు పోరాడే ఎస్ఎఫ్ఐ నేనని అన్నారు. ఈకార్యక్రమంలో సమ్రీన్, పవన్, రాజేశ్వరి,ఇందు,కల్పన, సమీరా,కొండ చరణ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ చిల్డ్రన్ స్కూల్ లో
### ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 03 :**
పాల్వంచ మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో నాడు మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండ్ జి. భాస్కరరావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం హర్షించదగిన విషయమని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే స్త్రీల విద్యాభివృద్ధికి నిరంతరం పాటు పడిన మహిళా చైతన్య మూర్తి అని, బాల్య వివా హా లు మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా సత్యశోధక్
సమాజ్ ను స్థాపించి బలమైన ఉద్యమాన్ని నడిపించి మహిళోద్ధరణ కు విశేషంగా సావిత్రిబాయి పూలే కృషి చేశారని పేర్కొన్నారు. అన ంతరం స్కూలు గౌరవ సలహాదారులు పి.పుష్పలత దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పా ల్గొన్నారు. జి.భాస్కరరావు కరస్పాండెంట్ స్టార్ చిల్డ్రన్ హైస్కూల్, పాల్వంచ 9866806532

## సీఎం కప్ లో భాగంగా స్టేట్ పవర్ లిఫ్టింగ్ లో 2 బంగారు పతకాలు 1 కాంస్య పతకం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 03 :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు సీఎం కప్ లో భాగంగా, ఎల్బీ స్టేడియంలో డిసెంబర్ 31 నుంచి జనవరి 2వ తేదీ వరకు జరిగిన స్టేట్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు, రెండు బంగారు పతకాలు ఒక కాంస్య పతకం, సాధించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి తెలిపారు. గెలుపొందిన క్రీడాకారుల్లో 66 కేజీల పురుషుల విభాగంలో మోడెం వంశీకి బంగారు పతకం, 57 కేజీల మహిళల విభాగంలో బట్టు శ్వేత కి బంగారు పతకం, 62 కేజీల విభాగంలో ఎస్కే రేష్మా కి కాంస్య పతకం వచ్చినట్లు తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్, పరంధామ రెడ్డి రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఉపాధ్యక్షుడు, వి మల్లేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ జీవీ రామిరెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, జిల్లా కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి ( సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్ ) మరియు పట్టణ ప్రముఖులు, పలు క్రీడా సంఘాలు, పలువురు రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, పట్టణ ప్రముఖ సంఘ సేవకుడు, గాదె మాధవరెడ్డి, మరియు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సభ్యులు తదితరులు అభినందించడం జరిగింది.

## మహిళా సాధికారతకై కృషి చేసిన మహనీయులు
### రాష్ట్ర కార్యదర్శి బీ సియువజన సంఘం శికారి గోపికృష్ణ



**కోరుట్ల , జనవరి 03:** శుక్రవారం రోజున స్థానిక పట్టణములోని రామకృష్ణ డిగ్రీ పి జీ కళాశాలలో వీరనారి మహాత్మా సావిత్రీ బాయి పూలే 194 వ జయంతి తెలంగాణ రాష్ట్రబి.సి.యువజన సంఘ ము అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భం గా బి సి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శికారి గోపి కృష్ణ మాట్లాడుతూ .... గొప్ప మానవతా మూర్తి ,సంఘ సంస్కర్త సావిత్రీ భాయ్ పూలే వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బడుగు బలహీన వర్గాల ఉన్నతికి,విద్యార్థుల విద్యా భ్యాసం కోసం అలు పెరుగని కృషి చేసిన యోధులు,మహానుభావులు,వీరనారి సావిత్రీ భాయ్ పూలే సామాజిక ఉద్యమ స్ఫూర్తి ని ఆదర్శంగా తీసుకొని సమాజాన్ని చైతన్య పరచాల్సిన బాధ్యత యువ భారతీయుల భుజస్కంధాలపై ఉంది అని ఆశిస్తూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులని అన్నా రు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ బిజ్జారపు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రీ భాయ్ పూలే జయంతి ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయమని కొనియాడారు సావిత్రీ భాయ్ పూలే 194 వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి ఘన నివాళులు అర్పిస్తూ.ఇట్టి జయంతి కార్య క్రమంలో బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సం యుక్తకార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్,రాజ్ కుమార్,నాగరాజు,భూమారెడ్డి,రాజ గణేష్,నరేందర్,నాగభూషణ్, మనోహర్, శ్రీనివాస్,జితేంద్ర చారి.బి సి సంఘం నాయ కులు పాల్గొన్నారు .

## ఎంఎంఎస్ ఆధ్వర్యం లో సామాజిక, సాంఘిక విప్లవకారుని,చదువుల
# తల్లి సావిత్రిబాయి పూలే 193 వ జయంతి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 03 :**భద్రాచలం స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు మహాజన మహిళా సమైక్య, మాదిగ మహిళ సమైక్య ఎంఎంఎస్ ఆధ్వర్యంలో మదర్ ఆఫ్ ది నేషన్,చదువుల తల్లి సావిత్రిబాయి 193వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముందుగా ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి సాంఘిక సామాజిక విప్లవ కారిని సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ప్రముఖ హేతువాది సామాజిక ఉద్యమ నేత డాక్టర్ భాను ప్రసాద్, బహుజన నేత అంబేద్కర్ వాది ఈటె రాజేశ్వరరావులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మదర్ ఆఫ్ ది నేషన్, భారత జాతి మాత అని,భారత దేశంలో స్వదేశీ ఉద్యమ ప్రారంభకురాలని,దేశంలో తొలిసారిగా మహిళలకు పాఠశాలలు ప్రారంభించి చదువు చెప్పిన భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు అని అన్నారు.
వితంతు బ్రాహ్మణ గర్భవతి మహిళలకు ఆశ్రయమేర్పరచి



పురుడుపోసి , ఓ వితంతువుకు పుట్టిన కొడుకునే స్వంత కొడుకుగా సాదుకున్న మాతృమూర్తి అని,
బాల్య వివాహం , పరువు హత్యలను ఎదురించి కులాంతర వివాహాలు వితంతు పునర్వివాహాలు నిర్వహించిన మార్గదర్శి అని కొనియాడారు. భర్త మహాత్మ జ్యోతిబా పూలే మరణానంతరం దేశంలో తొలిసారిగా ఒక మహిళగా భర్త చితికి తనే స్వయంగా నిప్పు పెట్టి భర్త ఆశయాలను ముందుకు తీసుకెళ్లిన ఆచరణశీలి అని గుర్తు చేశారు. మహాత్మ జ్యోతిరావు పూలే. సావిత్రిబాయి పూలే దంపతుల జీవితం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదలు ఆదర్శంగా తీసుకొని ప్రజా పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్ జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క, ఉపాధ్యక్షురాలు కొచర్ల కుమారి, కొప్పుల నాగమణి, మండల అధ్యక్షురాలు గుండె సుహాసిని మాదిగ, తిప్పనపల్లి సమత మాదిగ,ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియార్, కొప్పుల తిరుపతి మాదగ, మండల సీనియర్ నాయకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాదిగ,కోట ప్రభాకర్ మాదిగ,బొక్క రాంబాబు మాదిగ, దేపంగి రామచంద్రం మాదిగ, మండల అధ్యక్షుడు బొక్క వీనేష్ మాదిగ, కారుమంచి సతీష్ మాదిగ, తిప్పనపల్లి సతీష్ మాదిగ,మెడ్జర్ల లక్ష్మణ్ మాదిగ, మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు గురిజాల వెంకటేశ్వర్లు మాదిగ, ఇసంపల్లి ముత్యం మాదిగ, మర్మం చిట్టిబాబు, అలవాల తిరుపతి, బహుజన సంఘం నాయకులు ఏవి రావు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ మండల కార్యవర్గ నియామకం



**హుజూరాబాద్, జనవరి 03:**కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలంలోని బీసీ ఆజాది యూత్ ఫెడరే షన్ ఆధ్వర్యంలో హుజూరాబాద్ మండల అధ్యక్షునిగా కాట్రపల్లికి చెందిన పెరుమా ండ్ల కోటేశ్వర్ గౌడ్ శుక్రవారం రోజున నియామకమయ్యారు. బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ వ్యవస్థపాక అధ్యక్షులు జక్కని సంజయ్, రాష్ట్రకార్యనిర్వాహక అధ్యక్షుడు కుడికాల భాస్కర్, జిల్లా కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు పంజాల తిరుపతి గౌడ్ అధ్యక్షతన శుక్రవారం రోజు హుజురాబాద్ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. మండల ఉపాధ్యక్షులుగా హుజూరాబాద్ కు చెందిన కందుకూరి భాస్కరా చారి, ప్రధాన కార్యదర్శిగా వేముల రమేష్, కార్యదర్శిగా కట్ల రవీందర్, ప్రచార కార్యదర్శిగా దాసరి రాజు, సోషల్ మీడియా కన్వీనర్ గా కోల సాయికుమార్, సోషల్ మీడియా కో కన్వీనర్ గా చిదురాల శ్రావణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా పత్తిపాక భావన ఋషి, నియామకమయ్యారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ మాట్లాడుతూ బీసీ హక్కుల సాధన మహనీయుల స్ఫూర్తితో, చిత్తశుద్ధితో కార్యవర్గం పనిచేయాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు బోయిన సంపత్ ముదిరాజ్, రావుల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రి బాయ్ పూలే జయంతి జయంతి వేడుకలు



**హుజూరాబాద్, జనవరి 3:**హుజూరాబాద్ పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం రోజున భారతీయ మొదటి మహిళా ఉపాధ్యా యురాలు సావిత్రి బాయ్ పూలే జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మొ దటగా కళాశాల ప్రిన్సిపాల్ వి.ఆంజనేయ రావు, సావిత్రి బాయ్ పూలే ఫోటోకు పూల మాలతో సత్కారం చేసి, పూలే గారిని ఆదర్శంగా తీసుకుని ఆడపిల్లలు విద్యార్థి దశ నుండే ధైర్యముగా ఉండి, ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా ప్రయత్నం చేసి, జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుగుణ, రేణుకా, శైలజ, సుహాసిని, రజిత, రజనీ, జ్యోతి, వనమాల, అధ్యాపకులు, విద్యార్థిని-విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి కి వినతి పత్రం అందజేసిన చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి

**రామవరానికి ఇండ్ల పట్టాలు అందజేయాలని వినతి పత్రం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 03 :**కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం ప్రాంత వాసుల వివిధ సమస్యలలు, డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించి వారికి పూర్తి స్థాయి నిర్మాణము చేసి అందజేయుట, గత ప్రభుత్వం మంజూరు చేసిన 75 గజాల స్థలంలో ఇండ్లు కట్టుకునేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లకు కొత్తగూడెం మున్సిపాలిటీ నుంచి 14,377 మంది దరఖాస్తు చేసుకోగా రామవరం పరిధిలో ఉన్న ఏడు వార్డులు



(6,7,8,9,10,11,12) దాదాపు 3,200 మంది నిరుపేదలు దరఖాస్తు చేసుకున్నారు. రామవరం ప్రాంత వాసులకు కేవలం కరెంటు బిల్లు, మున్సిపాలిటీ పన్ను చెల్లించే రశీదులు తప్ప ఎలాంటి హక్కు పత్రాలు లేవు. గతంలో రామవరంలో దాదాపు 1800 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారు. కానీ ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో డీ ఫాం పట్టా,సాదా సేల్, రిజిస్టర్డ్ సేల్ డీడ్, జీవో నెం.58, పొజిషన్ సర్టిఫికెట్, ప్రాపర్టీ ట్యాక్స్ రిసిప్ట్ వంటివి అడుగుతున్నారు. కావున రామవరం ప్రాంత వాసుల సమస్యలను గుర్తించి నిబంధనలు సవరించాలని కోరుతున్నాము. గత ప్రభుత్వంలో 75 గజాల స్థలం పొందిన కొత్తగూడెం వాసులకు ఆ స్థలంలో ఇండ్లు కట్టుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. రామవరం వాసులకు కనీసం పొజిషన్ సర్టిఫికెట్ అయినా ఇచ్చేలా చొరవ చూపాలని కోరుతున్నాము. కొత్తగూడెం పట్టణంలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లను లక్కీడ్రా ద్వారా 807 మందికి ఎమ్మెల్యేలు, అధికారుల సమక్షంలో కేటాయించడం జరిగింది. పూర్తి స్థాయిలో డబుల్ బెడ్ రూం ఇండ్లను పూర్తి చేసి నెంబర్ వచ్చిన వారికి త్వరతగతిన అందించాలని కొత్తగూడెం పట్టణ వాసుల తరపున కోరుతూ మంత్రి పొంగులేటికి వినతిపత్రం అందజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి.

## కోరుట్ల కళ్యాణ మండపం అభివృద్ధి పనుల అనుమతి కోసం టీటీడీకి నివేదించిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల , జనవరి 03:** నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో గతంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు హయంలో ఏర్పాటు నిర్మించిన టువంటి కళ్యాణ మండపం పనులు నేటికీ అసంపూర్తిగా మిగిలిపోవడంతో ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగరావు విజ్ఞప్తి మేరకు 60 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేసింది ఇట్టి పనుల ప్రారంభం కోసం నిబంధన మేరకు టీటీడీ తిరుమల తిరుపతి దేవస్థానంల అనుమతి అవసరం ఉండడంతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో ఉన్న టిటిడి కార్యాలయం నుండి తిరుమల తిరుపతి దేవస్థానంలో కార్యనిర్వహణ అధికారికి అభివృద్ధి పనులప్రారంభానికి అనుమతి కోరుతూ కార్యాలయం ద్వారా నివేదించారు ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మా దాయ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై నాగరాజు అసిస్టెంట్ ఇంజనీర్ సి నాగరాజు లు ఉన్నారు

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు.. విద్యార్థులకు పండ్ల పంపిణీ



**కోరుట్ల , జనవరి 03:**చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్లోని పాఠశాలలో సావిత్రిబాయి పూలే194 జయంతి వేడుకలను ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం కోరుట్ల డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళ ఉపాధ్యాయురాళ్లకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 174 సంవత్సరాల క్రితమే సావిత్రిబాయి పూలే మహిళల అభివృద్ధి కోసం, చైతన్యవంతం చేయడం కోసం పాఠశాలలను ఏర్పాటు చేసి, మహిళలను విద్యావంతురాలను చేశారన్నారు. అప్పుడే ఆమె సొంత ఖర్చులతో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారన్నారు. ఆమె మహిళల కోసం చేసిన సేవలను మరువలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య ,బలిజ రాజారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, కోశాధికారి భూపల్లి నగేష్, మాల సంఘం అధ్యక్షుడు పోట్ట లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు గురు మంతుల సత్తయ్య, కోశాధికారి సామల వేణుగోపాల్, పసుల కృష్ణ ప్రసాద్ ,సామల దశరథం, ఎడ్ల ప్రభాకర్, సామల రాజు నరసయ్య, ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ రావు, అఖిల్ అహ్మద్, ముక్క కవిత, రాచర్ల హరిత, చిలువేరి కవిత, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**కోరుట్ల , జనవరి 03:**యస్, ఆర్, యస్, పి,క్యాంప్ గడి కోరుట్ల పాఠశాలలో సావిత్రి బాయి పూలె జయంతి ని పురస్కరి ంచుకొని మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రధానోపా ధ్యాయులు నునావత్ రాజు మాట్లాడ ుతూ సావిత్రి బాయి పులే ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, బ్రిటిష్ పాలన కాలంలో ఉన్న దురాచారాలను అనగా సతీసహగమనం బాల్యవివాహాలు స్త్రీల పట్ల వివక్ష మొదలగు వాటి వల్ల కలత చెందింది. సమాజంలో గల మహిళా విద్య పట్ల వ్యతిరేకత ఉన్న కాలంలో సావిత్రిబాయి పూలే స్త్రీ విద్య కోసం పాటుపడింది. మహిళల కోసం మొదటిసారి పాఠశాలను స్థాపించింది. స్త్రీల విద్యాభివృద్ధికి పాటుపడిన ఉద్యమకారిణి. ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడుతూ, సమాజంలో దురాచారాలు రూపుమాపడానికి కృషి చేసింది. హరిజన విద్యకు కృషిచేసిన మహాత్మా జ్యోతిరావు పూలే యొక్క సతీమణి ఈమె. భర్తను ఆదర్శంగా తీసుకొని మహిళలకు కూడా పురుషులతో సమానంగా అవకాశాలు కల్పించడానికి కృషి చేశారు. ఇతర సంస్కర్తలను కదిలించి అనేక పాఠశాలలో స్థాపనకు దారితీసింది సావిత్రిబాయి స్వయంగా స్త్రీలలో చైతన్యాన్ని పెంపొందించేందుకు మహిళా సేవ మండలిని ప్రారంభించింది. ఇంతటి గొప్ప సంఘసంస్కర్తను గుర్తు చేసుకుంటూ ఈమె జయంతిని పురస్కరించుకొని ఈరోజు మనము మహిళా ఉపాధ్యాయ దినోత్సవం అధికారికంగా జరుపుకుంటున్నాము. అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నునవత్ రాజు మాట్లాడారు ఇట్టి కార్యక్రమం లో ఉపాధ్యాయులు పూర్ణ చందర్,సురేందర్,సురేఖ,ధన లక్ష్మి,సుమలత,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**ములుగు జిల్లా,ఏటూరునాగారం మండలం: జనవరి3,**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం నందు, ప్రభుత్వ ఆదేశాల మేరకు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డా . బి . రేణుక మరియు అధ్యాపక బృందము సావిత్రి భాయ్ - జ్యోతిరావు పూలే దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, ప్రసంగిస్తూ మహిళ విద్యాభివృద్ధి కోసం పూలే దంపతులు అనితరమైన సేవ చేయడం జరిగిందని, సావిత్రిబాయి పూలే దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యా యురాలు గా, మహిళా, దళిత,బడుగు, బలహీనవర్గాల విద్యా సామాజిక చైతన్యం కోసం ఎంతో కృషి చేయడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం మహిళ అధ్యాపకులందరిని శాలువాలతో సన్మానించి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త వెంకటయ్య, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డా. పి . జ్యోతి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఇంచార్జ్ ఫాతిమా, జీవవేణి, మున్ని, సుమలత, భావన, సంపత్, రమేష్, శేఖర్, అభిలాష్, భాస్కర్ తదితరులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## హనీ పాఠశాలలో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు




**సంగారెడ్డి జిల్లా, జరసంగం: జనవరి 3,** సంగారెడ్డి జిల్లా జరా సంఘం హనీ పాఠశాల యందు తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం శుక్రవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం జరిగింది.సావిత్రి బాయి దేశం లోనే మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయిని అని, ఆమె మహిళ అభివృద్ధికి చాలా కృషి చేశారని,అందుకు గాను మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నాం అని పాఠశాల ఉపాధ్యాయులు బీరయ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తో పాటు ఉపాధ్యాయులు శరనప్ప ,భీరయ్య, రేల,మనీలా,మౌనిక , ఆయా గీత మొదలగు వారు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగ భవనంలో
### ఘనంగా 194వ సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

విశ్రాంత ఉద్యోగులఆధ్వర్యంలో



**కాగజ్ నగర్ :జనవరి 03 :**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో సావిత్రిబాయి పూలే తొలిమహిళా ఉపాధ్యాయురాలి 194 వ జయంతి సందర్భంగా కాగజ్నగర్ లోని విశ్రాంత ఉద్యోగ భవనంలో శ్రీమతి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి కార్యక్రమం నిర్వహించినారు.అనంతరం వక్తలు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని అప్పటి కాలంలో, ఒక మహిళ ఉపాధ్యాయురాలుగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని బాలికలకు చదువు నేర్పడానికి మరియు వారికి న్యాయం చేయడం జరిగింది. అలాగే ఈ దేశానికి ఒక కొత్త సందేశాన్ని ఇవ్వడం, సమాజంలో స్త్రీ విద్యకున్న ప్రాధాన్యతతో ఒక విప్లవాత్మకమైన మార్పును, ఈ సమాజానికి అందించడం జరిగిందని కొనియాడారు. దాని ఫలితమే ఇప్పటి మహిళా రిజర్వేషన్లకు మహిళల అభ్యున్నతికి బాట వేసినారని తెలియజేసినారు. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం శుభ పరిమాణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జయదేవ అబ్రహం కార్యదర్శి ఎం. శివప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక బాలికల గురుకుల పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**దుబ్బాక : జనవరి 03,** :ఉమ్మడి మెదక్ జిల్లా దుబ్బాక మండలంలోని బాలికల గురుకుల పాఠశాల లో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి .నిహారిక సావిత్రిబాయి పూలే వేషా దా రణలో అలరించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయినిలను శాలువతో సన్మా నించారు. ప్రిన్సిపాల్ మణి, ఉపాధ్యాయ బృందం సహకారంతో ఈ ప్రోగ్రాం చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది.

## సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిద్దాం

**వరంగల్ : జనవరి 3. :** మల్లు స్వరాజ్యం నగర్ గుడిసె వాసుల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 194వ సావిత్రిబాయి పూలే జయంతిని పూలమాలతో సత్కరించి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గుడిసవాసుల అధ్యక్షుడు ముక్కెర రామస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1931 సంవత్సరం జనవరి 3న దక్షిణ మహారాష్ట్రలోని సగార సతారా జిల్లాలలోని నయాగావ్ పల్లెటూర్లో మారుమూల గ్రామం పుట్టారు ఆమె తండ్రి పేరు కండోజి సేవ నే పటేల్ తల్లి లక్ష్మీబాయి గార్లకు జన్మించిన స్త్రీ జాతి ఆణిముత్యం ఆమె అనేక వివక్షలకు అసమానతలకు అవమానాలను ధైర్యంగా ఎదుర్కొంటూ సహాసనారిగా మహిళ సాధికారక కొరకు స్త్రీలపై జరుగుతున్న దోపిడి పీడన కు వ్యతిరేకంగా ప్రతిఘటిస్తూ మహిళా విముక్తి పోరాటంలో



ప్రగతిశీల ప్రజలు మహిళలు ముందు బాగాన ఉండి సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కరుడుగట్టిన కబాన్ దాస్తాల నుంచి విముక్తి చెల్లించి, మహా సంకల్పం,మహా మూర్తి.స్త్రీ బయటికి వెళ్లాలన్న,సరదా చేసుకోవాలన్న భయపడే రోజులలో సమాజాన్ని చీల్చి స్వేచ్ఛ - స్వతంత్రాలు ప్రసాదించిన తను చదువుకొని సాటి స్త్రీలకు విద్య చెప్పడానికి రాళ్లు, రప్పలు, పేడ - పిడకలను తన మీద పడుతున్న వాటన్నిటిని పువ్వుల్లా భావించి లక్ష్యసాధనలో వెనకడుగు వేయకుండా, ముందుకు సాగిన మహిళ ఆణిముత్యం సావిత్రిబాయి పూలే. వేల సంవత్సరాలుగా భారత స్త్రీలకు అందు అందుబాటులో లేని విద్యను మహిళలందరికీ విద్య నేర్పిన త్యాగశీలి అని ముత్యం అన్నారు. ఆశాజ్యోతి ప్రసాదించిన మహా నాయకురాల ఆమె అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లు స్వరాజ్యం నగర్ అభివృద్ధి కమిటీ,గుడిసి వాసుల నాయకులు, కార్యదర్శులు శ్యాము, ఎస్కే ఇస్మాయిల్,రతన్ గౌడ్,ఎండి జుబేర,జహీదా,సూరయ్య, సమ్మక్క,సరూప,సదానందం, మురళి,కిరణ్,మల్లేశం, మాదాసు,దివ్య,మద్దూర్ రవీందర్,మాసు లక్ష్మి, బేగం,విమల, రాజ్ కుమార్, యాకూబ్ పాషా,యాకమ్మ, చంద్ర,యాకమ్మ, మహబూబ్,చిమ్మని భాగ్యమ్మ,గోపాల్, ఎల్లమ్మ యాకమ్మ, కట్టప్ప పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన చిన్న బంజారా గ్రామస్తులు



**గార్ల :జనవరి 3,** :ఇల్లెందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్యను కాంగ్రెస్ పార్టీ చిన్న బంజారా గ్రామ శాఖ అధ్యక్షులు బానోత్ మోతిలాల్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి మిఠాయి తినిపించారు. అనంతరం గ్రామ అభివృద్ధి పనుల గురించి చర్చించి,లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని, ప్రజలకు అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తూ గ్రామాలను అభివృద్ధి బాటలో నడపాలని స్థానిక ఎమ్మెల్యేను కోరినట్లు మోతిలాల్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సురేష్,నరేష్, భాను, హిరాలాల్, బోని, తదితరులు పాల్గొన్నారు.

## అమిత్షా ను మంత్రి వర్గం నుంచి తొలగించాలి

రామారావు,గుండా వెంకట్ రెడ్డి



**గార్ల :జనవరి 3,** :అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యాలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను మంత్రి వర్గం నుంచి భర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు గుండా వెంకట్ రెడ్డి,లు డిమాండ్ చేశారు. ఏఐసిసి, పీసీసీ పిలుపులో భాగంగా అంబేత్కర్ పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దనియాకుల రామారావు ఆధ్వర్యంలో జై భీమ్ ,జై సంవిధన్ అభియాన్ ర్యాలీని స్థానిక నెహ్రూ సెంటర్ నుంచి పుర వీధుల గుండా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గుగులోత్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా కన్వీనర్ బాపనపల్లి సుందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భుక్య నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అందనాల రాజీవ్ నాయుడు, కట్టా శ్రీనివాస్, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్యా అశోక్,జిల్లా కాంగ్రెస్ యూత్ నాయకులు షేక్ యాకుబ్ పాషా,గంగవత్ రాంసింగ్,తేజవత్ చిలకబాబు, నేతగాని నాగేశ్వరరావు, బానోత్ భీముడు,కోలా కుమార్ గౌడ్,బానోత్ హాథిరామ్ నాయక్,లింగాల నాగేశ్వరరావు,మలోత్ మన్సింగ్,మలోత్ రామారావు, బానోత్ మోతిలాల్, గులగట్టు బాబూరావు,బొడ్డు నరసింహారావు, సురేష్ ,మలోత్ సురేష్,కడియం వెంకన్న, ఇమ్మడి రామకృష్ణ, చిర్ల సుమంత్, చింతల కోటేశ్వరరావు, నాసర్ల వీరభద్రం,పడిత్య,మాణిక్యాలరావు, విఠల్ నాయక్,గోపి వెంకటేశ్వర్లు, భుక్య రావి నాయక్, భుక్య రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణకు వ్యతిరేకంగా కమిషనర్ కు వినతి పత్రం



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :జనవరి 03, :**
ఎస్సి వర్గీకరణపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు వచ్చిన డాక్టర్ జస్టిస్ శమిం అత్తర్ ఏక సభ్య కమిషనర్ కు వర్గీకరణకు వ్యతిరేకంగా సిర్పూర్ తాలూకా భారతీయ మహాసభ జిల్లా కమిటీ, కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గం మండలాల బౌద్ధ మహాసభ సభ్యులు చారి గోవిందరావుసిర్పూర్ తాలూకా బౌద్ధ మహాసభ ఉపాధ్యక్షులుఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో కొండగుర్లదేవాజీ, దుర్గం వెంకటి,ఈరమాన్, ముదిమాడా నర్సయ్య, పిప్రే ప్రభాకర్, కొండగుర్ల మారుతి, ప్రభాకర్,, చారి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎంఎస్ ఆధ్వర్యం లో సామాజిక, సాంఘిక విప్లవకారుని,చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194 వ జయంతి

**భద్రాచలం: జనవరి 03,** :స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు మహాజన మహిళా సమైక్య, మాదిగ మహిళ సమైక్య ఎంఎంఎస్ ఆధ్వర్యంలో మదర్ ఆఫ్ ది నేషన్,చదువుల తల్లి సావిత్రిబాయి 194 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముందుగా ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి సాంఘిక సామాజిక విప్లవ కారిని సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ప్రముఖ హేతువాది సామాజిక ఉద్యమ నేత డాక్టర్ భాను ప్రసాద్, బహుజన నేత అంబేద్కర్ వాది ఈటె రాజేశ్వరరావులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మదర్ ఆఫ్ ది నేషన్, భారత జాతి మాత అని,భారత దేశంలో స్వదేశీ ఉద్యమ ప్రారంభకురాలని,దేశంలో తొలిసారిగా మహిళలకు పాఠశాలలు ప్రారంభించి చదువు చెప్పిన భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు అని అన్నారు.వితంతు బ్రాహ్మణ గర్భవతి మహిళలకు ఆశ్రయమేర్పరచి పురుడుపోసి , ఓ వితంతువుకు పుట్టిన కొడుకునే స్వంత కొడుకుగా సాదుకున్న మాతృమూర్తి అని,బాల్య వివాహం , పరువు హత్యలను ఎదురించి కులాంతర వివాహాలు , వితంతు పునర్వివాహాలు నిర్వహించిన మార్గదర్శి అని కొనియాడారు.భర్త మహాత్మ జ్యోతిబా పూలే మరణా నంతరం దేశంలో తొలిసారిగా ఒక మహిళగా భర్త చితికి తనే స్వయంగా నిప్పు పెట్టి భర్త ఆశయాలను ముందుకు తీసుకెల్లిన ఆచరణశీలి అని గుర్తు చేశారు. మహాత్మ జ్యోతిరావు పూలే. సావి త్రిబాయి పూలే దంపతుల జీవితం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదలు ఆదర్శంగా తీసుకొని ప్రజా పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్ జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క, ఉపాధ్యక్షురాలు కొచర్ల కుమారి, కొప్పుల నాగమణి, మండల అధ్యక్షురాలు గుండె సుహా సిని మాదిగ, తిప్పనపల్లి సమత మాదిగ,ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియార్, కొప్పుల తిరుపతి మాదగ, మండల సీనియర్ నాయకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాదిగ,కోట ప్రభాకర్ మాదిగ,బొక్క రాంబాబు మాదిగ, దేపంగి రామచంద్రం మాదిగ, మండల అధ్యక్షుడు బొక్క వీనేష్ మాదిగ, కారుమంచి సతీష్ మాదిగ, తిప్పనపల్లి సతీష్ మా దిగ, మెడ్జర్ల లక్ష్మణ్ మాదిగ, మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు గు రిజ ాల వెంకటేశ్వర్లు మాదిగ, ఇసంపల్లి ముత్యం మాదిగ, మ ర్మం చిట్టిబాబు, అలవాల తిరుపతి, బహుజన సంఘం నాయకులు

## బారెగూడను గ్రామ పంచాయతీ గా ఎర్పాటు చేయండి ఎమ్మెల్సీ కి వినతి



ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ ని కలిసిన మాలి సంఘం నాయకులు

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా: డిసెంబర్ 03**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయం ఎమ్మెల్సీ దండే విఠల్ నివాసంలో చింతలమానేపల్లి మండలం డబ్బా బారేగూడ కి చెందిన మాలి సంక్షేమ సంఘం నాయకులు కలిసి గ్రామంలోని పలు సమస్యలను వివరించి అభివృద్ధి పనుల కోసం కృషి చేయాలని 509 ఓటర్లు ఉన్నా బారెగూడ గ్రామాన్ని గ్రామ పంచాయతీ గా ఎర్పాటు చేయాలని ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ కి వినతి పత్రాన్ని అందజేశారు.బారేగుడ గ్రామంలో ఉన్న రోడ్లన్నీ అద్వానంగా ఉన్నాయని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాల నుండి ఫారెస్ట్ వరకు బారెగూడ నుండి డబ్బా గ్రామానికి వెళ్ళడానికి కనీసం కాలినడకన కూడా వెళ్లలేని పరిస్థితి ఉందని గ్రామంలో ఉన్న రోడ్లన్నీ పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తా అని అభివృద్ధి పనులనుకూడా త్వరలోనే చేపడుతానని ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిపీసీసీ మెంబర్ ఆర్షధ్ హుస్సేన్ కాంగ్రెస్ నాయకులు ఉమ మహేష్ మాలి
సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు నీకోడె బాపూరావు వడై శ్రీనివాస్ నీకోడె పెద్ద బాపురావు గుర్లే విలాస్ నికోడే శ్రీనివాస్ గుర్లే అశోక్ సోన్లే సంతోష్ గుర్లే ఇస్తారు యూత్ అధ్యక్షుడు గుర్లె శ్రీనివాస్ మరియు మాలి సంఘం నాయకులు గ్రామస్థులు రైతులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## బెజ్జూరు మండల ఆర్ఎంపి మరియు పి.ఎం.పి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా: డిసెంబర్ 03,**
బెజ్జూరు మండల కేంద్రంలో ఆర్ఎంపి మరియు పిఎంపి భవనంలో శుక్రవారం రోజున ఆర్ఎంపి మరియు పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చేసినటువంటి బెజ్జూర్ మండల ఎమ్మార్వో మాట్లాడుతూ,ఆర్ఎంపి పిఎంపి సేవలు మరువలేనివని, మారుమూల ప్రాంతాల్లో నిత్యం అందుబాటులో ఉంటూ వైద్యం చేస్తూ మంచి పేరుగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. అదేవిధంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఆర్ఎంపి పిఎంపీలు రోడ్ల సౌకర్యం లేని ఊర్లలో నిత్యం తిరుగుతూ వైద్యం చేస్తూ ప్రజలలో మంచి పేరును తెచ్చుకున్నారని అన్నారు. అనంతరం ఎమ్మార్వో మరియు ఎంపీడీవో చేతుల మీదుగా నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బెజ్జూరు మండల ఎస్సై, కౌటల మండల ఆర్ఎంపి పి.ఎం.పి అధ్యక్షులు రాజేశ్వర్, చింతలమానపల్లి మండల అధ్యక్షులు హరి, పెంచికల్పేట్ మండల అధ్యక్షులు చారి, మరియు బెజ్జూరు మండల పి ఎం పి ఆర్ ఎం పి సభ్యులు పాల్గొన్నారు.

## టిజిటి డబ్ల్యూఓఆర్ జె ఐ సి తిర్యాని బాలికల గురుకు లంలో నీటి సౌకర్యం కల్పించాలి

**జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్ కు వినతి పత్రం సమర్పించిన పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగ జంపుల తిరుపతి**



**ఆసిఫాబాద్ జనవరి 3,**
: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ఆధ్వర్యంలో తిర్యాని మండల కేంద్రంలోని టి జి టి డబ్ల్యూఓ ఆర్ జేఐసి బాలికల వసతి గృహంలో మంచి నీటి సౌకర్యం కల్పించాలని,జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి మాట్లాడుతూ!తిర్యాని మండల కేంద్రంలో ఉన్న టిజిటి డబ్ల్యూఓఆర్ జేఐసి బాలికల గురుకుల పాఠశాల 2019- 2020 సంవత్సరంలో ప్రారంభం అయినప్పటికీ ఆ గురు కుల హాస్టల్ లో 537 మంది విద్యార్థులు విద్యను అభ్య సిస్తున్నారు. అప్పటి నుండి ఇప్పటివరకు కూడా ఆ స్కూల్ ఏరియాలో ఒక్క సారి కూడా బోర్ వేయించలేదని,అదంతా స్టోన్ ఏరియా కాబట్టి బోర్ లు పడుతలేదని,అక్కడి పాఠశాలకు సంబందించిన బోర్ ని చింతపల్లి గ్రామ పంచాయతీ లోని నాయికపు గులాడలో వేశారు. దీనితో ఆ పాఠశాలలో నీరు రావడానికి చాలా ఇబ్బందులు పడు తున్నారు. విద్యా ర్థులు నీటి సౌకర్యం లేక అనేక ఇబ్బందు లకు గురవుతున్నా రని అన్నారు.అక్కడి గ్రామ ప్రజలు కూడా నీటిని ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇప్పటికైన జిల్లా కలెక్టర్ ప్రజా ప్రతినిధులు తక్ష ణమే స్పందించి 537 మంది విద్యార్థుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని వారికి నీటి సౌకర్యం కల్పించాలనీ,అలాగే త్రాగు నీటికోసం ఆరో ప్లాంటు మంజూరు చేసి విద్యార్థినుల సమస్యలను వెంటనే పరిష్క రించాలనీ ప్రగతిశీల, ప్రజాస్వా మ్య,విద్యార్థి సంఘం పిడిఎ స్యు జిల్లా అధికారులను అదే విధంగా ప్రజా ప్రతినిధులను డిమాండ్ చేస్తున్నారు.లేనిపక్షం లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహి స్తామని హెచ్చరిం చారు.ఈకార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు లెనిన్, నాయకులు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై రియాజ్ ను మర్యాదపూర్వకంగా కలసిన కిషన్ నాయక్,తరుణ్ నాయక్



**గార్ల : జనవరి 3, :** బదిలీపై గార్ల మండల ఎస్సైగా పదవి చేపట్టిన ఎస్ కే రియాజ్ పాషా ను లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ధరావత్ కిషన్ నాయక్, సమాచార రక్షణ హక్కు చట్టం-2005 గార్ల మండల అధ్యక్షులు తేజావత్ తరుణ్ నాయక్, కుర్ర సైదులు వారికి మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు తినిపించారు. గార్ల మండల శాంతి భద్రతలను కాపాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సహకరించాలని , ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు కలగకుండా వారికి అందుబాటులో ఉండాలని కోరారు.

## మణుకా దేవాలయంకు వచ్చే భక్తులకు నీళ్లకష్టాలు



**బెజ్జూర్ :జనవరి 03,**
:కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండలంలోని హెటీ గూడ గ్రామ సమీపన దట్టమైన అటవీ ప్రాంతంలో మణుకా దేవాలయం వద్ద చేతి పంపు (బోరింగ్) చెడిపోయి 2 నెలలు గడుస్తు న్నా ఏ అధికారి కూడా కన్నెత్తి చూడడం లేదు. గ్రామస్తులు, బాటసారులు, చుట్టూ అటవీ, ఆ ప్రాంత ప్రజలకు రహదారి, ప్రక్కనే దేవాలయం ఉంది. వచ్చే వారికి కమ్మర్గాం, జిల్లెడ, మోర్లిగూడ, నందిగామ, మొట్లగూడ, రాంపూర్ ప్రజలు ప్రతిరోజు బెజ్జూర్ మండల కేంద్రానికి నిత్యావసర వస్తులకు వస్తూ పోతుంటారు. ఏ అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు చేతి పంపు (బోరింగ్) ను మరమత్తులు చేయాలనీ ఆ ప్రాంత గ్రామ ప్రజలు, మొక్కులు చెల్లించుటకు వచ్చు భక్తులు కోరుచున్నారు.

## సికింద్రాబాద్లో ఆర్మీ మేళ సందర్శించిన గవర్నర్



**సికింద్రాబాద్ : జనవరి 3,** :హైదరాబాద్లోని గోల్కొండ కోటలో ఆర్టిలరీ సెంటర్, సికిం ద్రాబాద్లో ఏర్పాటు చేసిన "నో యువర్ ఆర్మీ మేళా – ఆర్మీ డే పరేడ్కు ముందుమాట"ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సందర్శించారు.

# సమాచార హక్కు చట్టం పై ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలి

**సమాచారం కోరడం మన హక్కు**
**సమాచారం ఇవ్వడం వారి బాధ్యత**
**ప్రతి ప్రభుత్వ కార్యాలయాలల్లో సమాచార హక్కు చట్టం యొక్క బోర్డ్ లు ఏర్పాటు చేయ్యాలి**
**సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సంస్థ కొమురం భీం జిల్లా సెక్రటరీ వంగరి.ప్రవీణ్**



సమాచార హక్కు రక్షణ చట్టం 2005

**కాగజ్ నగర్ :జనవరి 03,:**సమాచార హక్కు చట్టం పై ప్రతి ఒక్క భారతీయ పౌరుడు అవగాహన కలిగి ఉండాలి, సామాన్య ప్రజలకు సమాచార హక్కు చట్టం అనేది ఒక వజ్రా ఆయుధంగా ఉపయోగపడుతుంది, బానిసత్వాన్ని వీడి ఎదురెళ్లి ప్రశ్నించేంతటి ధైర్యాన్ని అందించేలా ఒక చట్టాన్ని రూపొందించి మనకు అందించారు, అదే మన సమాచార హక్కు చట్టం అని అన్నారు. సమాచార హక్కు చట్టం అనేది భారత పార్లమెంటు ఆమోదించిన చట్టం, ఇది భారతీయ పౌరులు ప్రభుత్వ అధికారుల నుండి సమాచారాన్ని పొందేందుకు అనుమతిస్తుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) ప్రకారం ప్రతి ఒక్కరికీ భావప్రకటన, వాక్ స్వాతంత్ర్యం ఉంది. సమాచార హక్కు చట్టం భారతీయ పౌరుని ప్రాథమిక హక్కును పరిరక్షిస్తుంది. భారత ప్రభుత్వం 12అక్టోబర్ 2005 న ఈ సమాచార హక్కు చట్టం భారతదేశమంతటా అమలులోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకొని, ప్రభుత్వ పనులపై సమచారాన్ని పొందవచ్చు. ఇంతకుముందు పార్లమెంటు, లేక విధాన సభ లేక విధాన పరిషత్ సభ్యులకు మాత్రమే ఉన్నటువంటి ఈ సౌకర్యాన్ని, భారత దేశ ప్రజలందరికి హక్కు కల్పించింది. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్ళినా పనిచేయించుకోవటం, తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టటం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం సమాచార హక్కు చట్టం అమలులోకి తెచ్చింది. కాబట్టి ప్రతి ఒక్కరు ఈ చట్టం పై అవగాహన కలిగి ఉండాలి అదేవిధంగా ప్రభుత్వ అధికారులు కూడా ప్రజలు అడగ కపోయినా వారంతట వారే వారి విధి విధానాలు, ఉద్యోగుల బాధ్యతలు మొదలైన గురించి ప్రజలకు తెలియచేసేలా మరియు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సహాయ పౌర సమాచార అధికారి, పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లను, ప్రజలకు కనిపించే విధంగా బోర్డుమీద స్పష్టంగా రాసి ఉంచాలి మరియు కాలేజి లల్లో చదువుకుంటున్న వారికి కూడా పాఠాల రూపంలో సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పిస్తూ వారి అభ్యుదయకు తోడ్పాటు పడాలని కోరారు.

## రోడ్డు భద్రత నినాదం కాదు.ఒక జీవన విధానం. భీంసింగ్,ఫరూక్ డ్రైవర్లతో ప్రతిజ్ఞ చెపిస్తున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ భీంసింగ్,ఫరూక్

**రోడ్డు భద్రత ఒక నినాదం కాదు.ఒక జీవన విధానం.**
**పాల్వంచలో ఘనంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు**
**మద్యం సేవించి వాహనాలు నడపొద్దు**
**డ్రైవర్లు సీటుబెల్టు తప్పనిసరిగా ధరించాలి.**
**అతివేగం ఎంతో ప్రమాదకరం..మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ భీమ్ సింగ్**



**పాల్వంచ,జనవరి 03,** :36వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను రవాణా శాఖ పాల్వంచ, కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో శుక్రవారం పాల్వంచలో ఘనంగా నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో డ్రైవర్లు,ఒనర్లలతో ప్రతిజ్ఞ చేయించారు.ఈసందర్భంగా మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ లు భీంసింగ్,ఫరూక్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ఒక నినాధం కాదని ఒక జీవన విధానం అని అన్నారు. డ్రైవర్లు విధినిర్వహణలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలను నడపొద్దని విధిగా సీటుబెల్టు ధరించాలని సూచించారు.వాహనాలు నడిపేటప్పుడు అతి జాగ్రత్తగా ఉండాలని వాహనం యొక్క పూర్తి కండిషన్ చెక్ చేసుకున్న తర్వాతనే నడపాలని ఏమాత్రం సమస్య ఉందని అనిపించినా వెంటనే పరిష్కరించుకున్న తర్వాతనే వాహనాన్ని నడపాలని అన్నారు.మైనర్లకు ఎట్టిపరిస్థితుల్లో వాహనాలను నడప డానికి ఇవ్వవద్దని సూచించారు.అనునిత్యం రోడ్లపైకి లక్షల్లో వాహనాలు వస్తుంటాయని ఏమాత్రం అప్రమత్తంగా ఉన్నా ప్రాణాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంటుందని అన్నారు .మనం ప్రతీరోజూ ఎక్కడో ఒకచోట ప్రమాదాలను చూస్తూనే ఉన్నామని ఆ ప్రమాధాల కారణంగా ఎంతోమంది విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని కావున ఎప్పుడు అప్రమత్తంగా ఉం డాలని తెలిపారు.అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపడం పెద్ద నేరమని తప్పకుండా లైసెన్సు పొందిన తర్వాతనే వాహనాలను నడపాలని సూచించారు.వాహన ఓనర్లు కూడా డ్రైవర్లను నియమించుకునే ముందు లైసెన్సులను పరిశీలించిన తర్వాతనే నియమించుకోవాలని సూచించారు ఈకార్య్ర కమంలో గూడ్స్ వెహికిల్ ఒనర్స్ అధ్యక్షులు వెంకట్ డ్రైవర్లు,ఓనర్లు రవాణా శాఖ సిబ్బంది తదితరలు పాల్గొన్నారు

## పెంచికల్ పేట్ లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**పెంచికల పేట్ : జనవరి 03** :మహిళల విద్య సాధికారత కోసం అలుపెరగని పోరాటం చేసిన సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలను పెంచికల్ పేట్ గ్రామములో మాల మహానాడు మండల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలాలు వేసి నివాళు లు అర్పించారు. కార్యక్రమములో మండల అధ్యక్షుడు పళ్ళెం పురుషోత్తం మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త అని, మహిళల విద్యాభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు. బాల్య వివాహాలపై అలుపెరగని పోరాటం చేసిన సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో మహిళలు నడవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మేకల హన్మంతు ప్రచార కార్యదర్శి మేకల పురుషోత్తం కోశాధికారి పాముల వెంకటి సలహాదారు మేకల ఇస్తారి మహిళా సంఘం అధ్యక్షురాలు పాముల తిరుపతమ్మ యూత్ అధ్యక్షురాలు మేకల రాజేశ్వరి ప్రధాన కార్యదర్శి పళ్ళెం అంకుబాయి కోశాధికారి మేకల రాజ్యలక్ష్మి నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుక నిర్వహించిన ఖమ్మం న్యూ విక్టరి టాలెంట్ స్కూల్ పాఠశాల



**ఖమ్మం : జనవరి 3,** :ఖమ్మం నగరం లోని న్యూ విక్టరీ టాలెంట్ స్కూల్ పాఠశాల నందు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సావిత్రి బాయ్ పూలె చిత్రపటానికి దండవేసి మహిళా ఉపాద్యాయుల సమక్షం లో కేక్ కట్ చేసిన పాఠశాల కరెస్పాండెంట్ బోళ్ళ మోహన్ రెడ్డి మరియు డైరెక్టర్ బోళ్ళ రమేష్ రెడ్డి సమాజశ్రేయస్సులో మహిళల పాత్ర ముఖ్యంగా మహిళా ఉపాద్యాయుల పాత్ర చాల గొప్పదని కొనియాడారు.

## సావిత్రి బాయి పూలే చరిత్ర చరిత్రను విద్యార్థులకు బోధించాలి సావిత్రీబాయి పూలే జయంతి వేడుకల్లో నాయకులు

**హనుమకొండ:**భారతదేశంలోని మెజార్టీ ప్రజలకు విద్యతో పాటు నైతిక విలువలు, చైతన్యం అందించిన సావిత్రీబాయి పూలే చరిత్రను ఎదుగుతున్న విద్యార్థులకు బోధించాలని ప్రజా సంఘాల నాయకులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, సాయిని నరేందర్, పోతుల శ్రీమాన్ లు అన్నారు. సావిత్రీబాయి పూలే 194 వ జయంతి సందర్భంగా హన్మకొండ జిల్లా కేంద్రం న్యూ లయోలా పాఠశాలలో అమ్రీన్ సైయదా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. గ్రేటర్ వరంగల్ 5వ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ మాట్లాడుతూ భారత సమాజానికి సావిత్రీబాయి చేసిన సేవలను గుర్తించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మహాతల్లి పుట్టిన రోజును మహిళా ఉపాద్యాయ దినోత్సవంగా ప్రకటించడం గొప్ప విషయమని అన్నారు. సామాజిక న్యాయానికి పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో కుల జనగణన జరపడమే కాకుండా బహుజన సమాజం అభివృద్ధికి కృషి చేసిన మహనీయుల ఆశయాలను అమలు చేయడానికి ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వి.సి.కె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో సగబాగమైన మహిళల అభ్యున్నతికి త్యాగపూరిత ఉద్యమం చేసిన అమ్మ సావిత్రీబాయి పూలే స్పూర్తిని విద్యాలయాల్లో బోధించాలని, ఆనాడు మహిళలపై వివక్ష చూపినట్లుగానే నేటి సమాజంలో అడుగడుగునా మహిళలపై దాడులు జరుగుతున్నాయని, అణగారిన వర్గాల మహిళలను అన్ని రంగాల్లో అణచివేస్తున్నారని, సావిత్రీబాయి పూలే స్ఫూర్తితో మహిళా సాధికారితను, సమానత్వాన్ని సాధించాలని అన్నారు. ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ పూలే దంపతుల కృషి వల్ల ఎదిగిన బహుజన సమాజం మిగతా సమాజం ఎదగడానికి కృషి చేయాలని, ప్రజాస్వామ్యంలో ప్రధాన భూమిక పోషించే చట్టసభల్లో, మహిళా రిజర్వేషన్లలో బి.సి లకు రిజర్వేషన్లు లేకపోవడం దుర్మార్గమని అన్నారు. సావిత్రీబాయి స్ఫూర్తితో చట్టసభల్లో బి.సి రిజర్వేషన్లతో పాటు మహిళా బిల్లులో బి.సి మహిళా కోటాకై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫసర్ కొంగర సాంబలక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డి.కవిత మాట్లాడుతూ పూలే దంపతులు చేసిన పోరాటాన్ని లయోలా పాఠశాల విద్యార్థులు చాలా చక్కగా ప్రదర్శించారని, చిన్న వయసు నుండే మహనీయుల చరిత్రను, నైతిక విలువలను విద్యా సంస్థల్లో బోధించడం వల్ల అసమానతలు లేని సమాజం నిర్మితం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తాడిశెట్టి క్రాంతి మాట్లాడుతూ విద్య లేని కాలంలో త్యాగపూరిత ఉద్యమం ద్వారా పూలే దంపతులు అణగారిన వర్గాలకు విద్యానందిస్తే నేడు ప్రైవేట్, కార్పొరేట్ విద్య వల్ల అణగారిన వర్గాలకు నాణ్యమైన విద్య అందడం లేదని అన్నారు. సావిత్రీబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ రంగంలో పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయుల భద్రత, వేతనాల గురుంచి ఆలోచన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాది ఎగ్గడి సుందర్ రామ్ మాట్లాడుతూ పూలే దంపతులు ఒకరికి ఒకరు సహకారంతో సమాజానికి ఎంతో సేవ చేశారని, నేటి సామాజిక ఉద్యమకారులు కూడా సావిత్రీబాయి పూలే లాగా ఉద్యమించి న్యాయంగా దక్కాల్సిన వాటాను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పాఠశాల ఉపాధ్యా యులకు, అతిథులుగా వచ్చిన వారికి పాఠశాల ప్రిన్సిపాల్ కర్ర చంద్రశేఖర్ మెమోంటో లు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు కొంగర జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్ రాకకకు ముందే అనేక డిమాండ్లు

**వాషింగ్టన్,జనవరి3:** ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు స్వకరించడానికి ముందే అనేక అంవాలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి. ఇందులో వీసాలు మొదలు, ఓపిటి వరకు చర్చకు తెరతీసాయి. ఇదే సమయంలో అంతర్జాతీయ విద్యార్థులు పని అనుభవం సంపాదించేందుకు వాడే ది ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఓపీటీ) ప్రోగ్రామ్కు ముగింపు పలకాలన్న ఒత్తిడి పెరుగుతోంది. అమెరికన్లకు లభించాల్సిన జాబ్సను ఈ ప్రోగ్రాం కింద వచ్చిన విదేశీ విద్యార్థులు ఎగరేసుకుపోతున్నారనే ఆందోళనలు తీవ్రమయ్యాయి. సంప్రదాయ మార్గాలను బైపాస్ చేసి.. దీర్ఘకాలిక వలసలకు కూడా దీనిని విద్యార్థులు వాడుకొంటున్నారనే విమర్శలొస్తున్నాయి.

వాస్తవానికి ఓపీటీ కార్యక్రమాన్ని తాత్కాలికంగా స్కిల్ డెవలప్మెంట్ కోసం వినియోగిస్తారు. దీనికింద ఎఫ్-1 వీసా ఉన్న విద్యార్థులు స్టెమ్ డిగ్రీ పూర్తి చేస్తే అమెరికాలో మూడేళ్లపాటు పనిచేసే అవకాశం లభిస్తుంది. ఈ కార్యక్రమానికి ఆ దేశ కాంగ్రెస్ అనుమతి లేదని విమర్శకులు తరచూ ప్రస్తావిస్తుంటారు. అంతేకాదు..

# న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌ని వెనక్కి నెట్టి.. చెత్త రికార్డును ఖాతాలో వేసుకున్న టీమిండియా..!

ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా చెత్త ప్రదర్శన కొనసాగుతున్నది. శుక్రవారం మొదలైన సిడ్నీ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో మరోసారి విఫలమైంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్.. తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 185 పరుగులకు కుప్పకూలింది. టీమిండియా 72.2 ఓవర్లలోనే ఆలౌట్ అయ్యింది. 40 పరుగులతో రిషబ్ పంత్ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ మ్యాచ్‌కు రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మను టీమ్ మేనేజ్‌మెంట్ పక్కన పెట్టింది. అయినా, టీమిండియా బ్యాటింగ్‌లో పెద్ద తేడా మాత్రం కనిపించలేదు.



మ్యాచ్ స్టేటస్..బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో చివరిదైన ఐదో టెస్ట్ తొలిరోజు ఆట ముగిసింది. భారత్‌ను తొలి ఇన్నింగ్స్‌లో తక్కువ స్కోర్‌కే ఆలౌట్ చేసిన ఆస్ట్రేలియా.. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగింది. ఆతిథ్య జట్టు స్టంప్స్‌కు ఒక వికెట్ నష్టానికి 9 పరుగులు చేసింది. తొలిరోజు ఆట చివరి బంతినికి ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా (2రన్స్) అవుట్ అయ్యాడు. జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో కేఎల్ రాహుల్‌కు క్యాచి ఇచ్చి అవుట్ అయ్యాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియా 176 పరుగులు వెనుకంజలో ఉన్నది. ప్రస్తుతం సామ్ కాన్‌స్టాస్ నాటౌట్‌గా ఉన్నాడు.అత్యధిక సార్లు ఆలౌట్ అయిన రెండోజట్టు భారత్..టీమిండియా ఓ చెత్త రికార్డు సృష్టించింది. 2024 నుంచి అత్యధిక సార్లు టెస్టుల్లో 80 ఓవర్లలోపు ఆలౌట్ అయిన రెండో జట్టుగా భారత్ నిలిచింది. ఇప్పటి వరకు టీమిండియా 14 సార్లు టెస్టుల్లో 80 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేయలేకపోయింది. ఈ జాబితాలో ఇంగ్లండ్ అగ్రస్థానంలో ఉన్నది. ఇంతకు ఈ రికార్డు న్యూజిలాండ్, బంగ్లాదేశ్ పేరిట ఉండేది. ఆయా జట్లు 13సార్లు.. 80 ఓవర్లు ఆడకుండానే ఆలౌట్ అయ్యాయి. ప్రస్తుతం టీమిండియా.. ఆయా దేశాలను అధిగమించాయి.

2000 నుంచి మూడోసారి..సిడ్నీ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 200 పరుగులు చేయడంలో విఫలమైంది. ఇంతకుముందు 2000లో ఆస్ట్రేలియాతో జరిగిన తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 150 పరుగులకే కుప్పకూలింది. అయితే, 2012లో సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో 191 పరుగులు మాత్రమే చేసింది. తాజాగా మరోసారి టీమిండియా 185 పరుగులకు ఆలౌట్ అయ్యింది.

# మళ్లీ విఫలమైన విరాట్ కోహ్లీ.. ఏడాదిలో రెండుసార్లే 50 ప్లస్ స్కోర్ చేసిన మాజీ కెప్టెన్..!

భారత్-ఆస్ట్రేలియా మధ్య ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో చివరిదైన ఐదో టెస్టు సిడ్నీ వేదికగా జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో కెప్టెన్ బుమ్రా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఈ మ్యాచ్‌లో మరోసారి టాప్ ఆర్డర్ విఫలమైంది. సీనియర్ ప్లేయర్ విరాట్ కోహ్లీ సిడ్నీ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో విఫలమయ్యాడు. 69 బంతుల్లో 17 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. బ్యాటింగ్ చేసిన సమయంలో ఒక్క ఫోర్ సైతం కొట్టలేకపోయాడు. ఆస్ట్రేలియా పర్యటనలో పెర్త్‌లో జరిగిన టెస్టులో సెంచరీ చేసిన విరాట్.. ఆ తర్వాత వరుసగా ప్లాఫ్ షో కొనసాగిస్తున్నాడు. అంతే కాదు.. గతేడాది జనవరి 3 నుంచి నేటి సిడ్నీ వరకు టెస్టు వరకు కేవలం రెండుసార్లు మాత్రం 50 కంటే ఎక్కువ పరుగులు చేశాడు. ఈ ఆస్ట్రేలియా పర్యటనలో మొత్తం ఎనిమిది ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేశాడు. ఇందులో ఏడుసార్లు అవుట్ అయ్యాడు. అయితే, ఈ ఏడుసార్లు బంతి బ్యాట్ అంచును తాకి వికెట్ల వెనక్కి వెళ్లి కీపర్, స్లిప్ ఫిల్డర్ల చేతుల్లో పడింది.



ఎనిమిది ఇన్నింగ్స్‌లో 184 పరుగులు..ఈ సిరీస్‌లో ఇప్పటి వరకు విరాట్ కోహ్లీ 184 పరుగులు చేయగలిగాడు. గత ఇన్నింగ్స్‌లో 17, 5, 36, 3, 11, 7, 100 (నాటౌట్), 5 పరుగులు చేశాడు. ఏడుసార్లు క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. ఫాస్ట్ బౌలర్లు ఆఫ్ స్టంప్ ఆవల వేసే బంతిని ఆడేందుకు ప్రయత్నిస్తూ.. క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. స్కాట్ బోలాండ్ బౌలింగ్‌లో పలుసార్లు అవుట్ అయ్యాడు. బోలాండ్ బౌలింగ్‌లో 98 బంతులు ఆడి.. 32 పరుగులు చేశాడు. బోలాండ్ బౌలింగ్‌లో విరాట్ కీపర్, స్లిప్‌లో క్యాచ్ ఇచ్చి నాలుగు సార్లు అవుట్ అయ్యాడు.ఏడాదిలో రెండుసార్లు 50 ప్లస్ స్కోర్‌గత ఏడాది జనవరి 3 నుంచి విరాట్ ఇప్పటి వరకు రెండుసార్లు మాత్రమే 50 కంటే ఎక్కువ పరుగులు చేశాడు. ఇందులో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో న్యూజిలాండ్‌పై 70 రన్స్, పెర్త్‌లో 100 పరుగులతో అజేయంగా నిలిచాడు. 2024లో విరాట్ మొత్తం పది టెస్టుల్లో కలిపి 19 ఇన్నింగ్స్‌లో 24.52 సగటుతో 417 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, మరో ఆఫ్ సెంచరీ ఉన్నది. సిడ్నీ టెస్టులో 69 బంతులు ఆడిన కోహ్లీ ఒక్క బౌండరీ సైతం బాదలేకపోయాడు. విరాట్ టెస్ట్ క్రికెట్ కెరీర్‌లో ఒక్క బౌండరీ కొట్టకుండా ఆడిన సుదీర్ఘ ఇన్నింగ్స్ ఇదే కావడం గమనార్హం.సిడ్నీ టెస్టులో తండ్లాడుతున్న టీమిండియాసిడ్నీ టెస్టులో టీమిండియా పరుగులు చేసేందుకు తండ్లాడుతున్నది. రెండు సెషన్లు ముగిసే వరకే కీలకమైన నాలుగు వికెట్లను కోల్పోయింది. విరాట్‌తో పాటు యశస్వి జైస్వాల్ (10), కేఎల్ రాహుల్ (4), శుభ్‌మన్ గిల్ (20) పరుగులు చేసి పెవిలియన్‌కు చేరుకున్నారు. యశస్విని బోలాండ్, రాహుల్‌ను స్టార్క్, గిల్‌ను లియాన్ అవుట్ చేశారు. టీ బ్రేక్ తర్వాత వికెట్ కీపర్ రిషబ్ పంత్ భారీ షాట్‌కు యత్నించి బోలాండ్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన నితీశ్‌రెడ్డి డకౌట్‌గా వెనుదిరిగాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ లేకుండానే బరిలోకి దిగింది. ఫామ్ లేమితో ఇబ్బందిపడుతున్న రోహిత్.. ఈ మ్యాచ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాడు. హిట్‌మ్యాన్ స్థానంలో జస్ప్రీత్ బుమ్రా కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. ఐదు టెస్టుల సిరీస్‌లో టీమిండియా 2-1తో వెనుకలో ఉన్నది.

# సిడ్నీ టెస్టుకు దూరమై.. రికార్డు సృష్టించిన రోహిత్ శర్మ..! ఇంతకీ అదేంటో తెలుసుకోండి..!

భారత్-ఆస్ట్రేలియా మధ్య ఐదు టెస్టుల సిరీస్‌లో చివరి మ్యాచ్ సిడ్నీ వేదికగా జరుగుతున్నది. ఈ మ్యాచ్‌లో టీమిండియా రెండు మార్పులతో బరిలోకి దిగింది. ఈ మ్యాచ్‌కు రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ దూరమయ్యాడు. హిట్‌మ్యాన్ స్థానంలో శుభ్‌మన్ గిల్, ఆకాశ్ దీప్ స్థానంలో ప్రసిద్ధ్ కృష్ణకు చోటు దక్కింది. ఈ మ్యాచ్‌లో రోహిత్ విశ్రాంతి తీసుకున్నాడని స్టాండ్-ఇన్ కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా తెలిపాడు. ఇటీవల మ్యాచ్‌కు హిట్‌మ్యాన్ దూరం కానున్నట్లు వార్తలు రాగా.. నిజంగానే మ్యాచ్‌కు రోహిత్ విశ్రాంతి తీసుకోవడం ఊహాగానాలకు హైలెట్‌గా నిలిచింది.వైట్ జెర్సీలో మళ్లీ కనిపిం చడా..?టెస్టులకు రోహిత్ రిటైర్మెంట్ ప్రకటిస్తాడా? వైట్ జెర్సీలో మళ్లీ కనిపించడా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి కాల మే సమాధానం చెప్పనున్నది. అయితే, ఇకపై టెస్టుల్లో తాను ఆడబోనని.. ఈ నిర్ణయాన్ని సెలెక్టర్లు, టీమ్ మేనేజ్‌మెంట్‌కు చెప్పినట్లుగా పలు మీడియా కథనాలు పేర్కొన్నాయి. రోహిత్ తన నిర్ణయంతో ఏ స్థాయి ఆటగాడైనా.. జట్టే కీలకమని హిట్‌మ్యాన్ నిరూపించాడు.రోహిత్ రికార్డుసిడ్నీ టెస్టుకు దూరమైన రోహిత్ శర్మ ఓ రికార్డును సృష్టించాడు. ద్వైపాక్షిక సిరీస్ మధ్యలో తుది జట్టు నుంచి తొలగించిన బడిన తొలి టీమిండియా కెప్టెన్‌గా నిలిచాడు. గతంలో ఏ సిరీస్ మధ్యలో భారత కెప్టెన్‌ను పక్కన పెట్టిన దాఖలాలు లేవు. అయితే, ఓవరాల్‌గా ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ ఈ పరిణామం నాలుగుసార్లు జరిగింది. రోహిత్ కంటే ముందుగా పాక్ మాజీ కెప్టెన్ మిస్బా ఉల్ హక్, శ్రీలంక మాజీ కెప్టెన్ దినేష్ చండిమాల్, ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైక్ డెనెస్‌లను ప్లేయింగ్-11 నుంచి తొలగించారు.తొలిసారిగా 1974లో..తుది జట్టు నుంచి కెప్టెన్‌ను తొలగించిన ఉదంతం తొలిసారిగా 1974 యాషెస్‌లో చోటు చేసుకున్నది. సిరీస్‌లో నాలుగో టెస్ట్ నుంచి డన్నెస్ స్వయంగా తప్పుకోవాలని నిర్ణయించుకున్నాడు. అతని స్థానంలో జాన్ ఎడ్రిచ్ కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించాడు. ఆ తర్వాత డెన్నె అడిలైడ్ టెస్టులో పునరాగమనం చేసి.. తొలి ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీ చేశాడు. ఆ తర్వాత మెల్‌బోర్న్‌లో జరిగిన సిరీస్‌లోని ఆరో టెస్టులో 181 పరుగులు చేయగా.. ఇంగ్లండ్ ఇన్నింగ్స్ తేడాతో విజయం సాధించింది.2014లో.. మిస్బా, చండీమాల్ఇదే తరహా ఘటన 2014లో రెండుసార్లు చోటు చేసుకున్నది. పాకిస్థాన్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన వన్డే సిరీస్‌లో మిస్బా మూడో మ్యాచ్‌లో తప్పుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఆ తర్వాత అతని స్థానంలో షాహిద్ అఫ్రిది పగ్గాలు చేపట్టాడు. అదే ఏడాది 2014 టీ20 ప్రపంచకప్ సమయంలో చివరి మూడు మ్యాచ్‌లు ఉన్న సమయంలో.. శ్రీలంక కెప్టెన్ దినేష్ చండిమాల్ తప్పుకున్నాడు. అతని స్థానంలో లసిత్ మలింగ పగ్గాలు చేపట్టాడు. మలింగ కెప్టెన్సీలో శ్రీలంక జట్టు చాంపియన్‌గా నిలిచింది. టెస్టు సిరీస్‌లో కెప్టెన్ తప్పుకోవడం 1974 తర్వాత అంటే 51 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి.ఆస్ట్రేలియా పర్యటనలో రాణించని రోహిత్‌బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న ప్రస్తుత సిరీస్‌లో వ్యక్తిగత కారణాలతో తొలి టెస్టుకు రోహిత్ దూరమయ్యాడు. అడిలైడ్ వేదికగా జరిగిన రెండు టెస్టులోకి అందుబాటులోకి వచ్చాడు. మొన్నటి మెల్‌బోర్న్ టెస్టు వరకు రోహిత్ బ్యాట్‌తో రాణించలేకపోయాడు. మూడు మ్యాచుల్లోని ఐదు ఇన్నింగ్స్‌లో కేవలం 31 పరుగులు మాత్రమే చేయగలిగాడు. సిరీస్‌లోని ఐదు ఇన్నింగ్స్‌లో వరుసగా 9, 3, 10, 6, 3 పరుగుల మాత్రమే చేయగలిగాడు. అంతకు ముందు స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్టుల్లో 93 పరుగులు మాత్రమే చేశాడు. న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో టీమిండియా 3-0 తేడాతో వైట్‌వాష్‌కు గురైంది. ఇక మెల్‌బోర్న్ టెస్టులో ప్లేయింగ్ లెవెన్ నుంచి శుభ్‌మన్ గిల్‌ను తొలగించి.. యశస్వి జైస్వాల్‌తో ఓపెనింగ్‌కు వచ్చాడు. కేఎల్ రాహుల్ మూడోస్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. ఫామ్‌లో ఉన్న శుభ్‌మన్ గిల్‌ను పక్కనపెట్టడంతో రోహిత్‌పై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి.దారుణంగా రోహిత్ ఫామ్..హిట్‌మ్యాన్ సారథ్యంలో టీమిండియా న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్టుల్లోనూ ఘోరంగా ఓటమిపాలైంది. ప్రస్తుత ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా రెండు టెస్టుల్లో పరాజయం పాలైంది. రోహిత్ కెప్టెన్సీలో భారత్ గత ఆరు టెస్టుల్లో ఐదు టెస్టుల్లో ఓడిపోయింది. ఒక టెస్టు డ్రాగా ముగిసింది. ఇక గత 15 టెస్టు ఇన్నింగ్స్‌ల్లో రోహిత్ 164 పరుగులు సాధించాడు. ఇందులో ఒక అర్ధ సెంచరీ మాత్రమే ఉన్నది. వరుసగా 6, 5, 23, 8, 2, 52, 0, 8, 18, 11, 3, 6, 10, 3 (మెల్‌బోర్న్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో), 9 (మెల్‌బోర్న్ రెండో ఇన్నింగ్స్‌లో) పరుగులు మాత్రమే చేయగలిగాడు. గత ఏడాది 14 టెస్టులు ఆడిన రోహిత్ 24.76 సగటుతో 619 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, రెండు అర్ధ సెంచరీలున్నాయి.



# మళ్లీ విఫలమైన టీమిండియా.. సిడ్నీ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 185 ఆలౌట్

**సిడ్నీ:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న సిడ్నీ టెస్టు. ఇండియా ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 185 పరుగులకు ఆలౌటైంది. చివర్లో కెప్టెన్ బుమ్రా కొన్ని మెరుపులు మెరిపించాడు. అతను 22 రన్స్ చేసి ఔటయ్యాడు. బుమ్రా ఇన్నింగ్స్‌లో మూడు బౌండరీలు, ఓ సిక్సర్ ఉన్నాయి. బోలాండ్, కమ్మిన్స్ బౌలింగ్‌లో బుమ్రా కొన్ని డేరింగ్ షాట్స్ ఆడాడు.



అయితే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఇండియా మరోసారి తన ఫస్ట్ ఇన్నింగ్స్‌లో విఫలమైంది. కనీసం 200 రన్స్ కూడా చేయలేకపోయింది.ఆస్ట్రేలియా స్పీడ్ బౌలర్లు దుమ్ము రేపారు. సిడ్నీ మైదానంలో స్పీడ్ బౌలర్లకే 9 వికెట్లు దక్కాయి. బోలాండ్ 4, స్టార్క్ 3, కమ్మిన్స్ రెండు వికెట్లు తీసుకున్నారు. అంతకముందు టాస్ గెలిచిన ఇండియా మొదట బ్యాటింగ్ ఎంచుకున్నది. ఇండియన్ టాప్ ఆర్డర్ మరోసారి పేలవ ప్రదర్శన ఇచ్చింది. జైస్వాల్ 10, రాహుల్ 4, గిల్ 20, కోహ్లీ 17, పంత్ 40 రన్స్ చేసి ఔటయ్యారు.సిడ్నీ టెస్టుకు బుమ్రా కెప్టెన్సీ బాధ్యతలు నిర్వర్తించాడు. ఫామ్‌లో లేని రోహిత్ శర్మకు రెస్ట్ ఇవ్వడంతో.. ఫాస్ట్ బౌలర్ ఆ రోల్ ప్లే చేస్తున్నాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా ఒక వికెట్ కోల్పోయి 9 రన్స్ చేసింది. ఖవాజా వికెట్‌ను బుమ్రా తీశాడు. అతను 2 రన్స్ చేసి ఔటయ్యాడు.

# రిషబ్ పంత్ భారీ సిక్సర్.. నిచ్చెనెక్కి బంతిని తీశారు..



**సిడ్నీ:** సిడ్నీ టెస్టులో రిషబ్ పంత్ ఓ భారీ సిక్సర్ కొట్టాడు. అతను కొట్టిన పవర్ షాట్‌కు.. బంతి ఏకంగా సైడ్‌స్క్రీన్‌పై చిక్కుకుపోయింది. బ్యూ వెబ్‌స్టర్ వేసిన 46వ ఓవర్‌లో .. పంత్ తన పవర్ స్ట్రోక్‌తో అలరించాడు. నిజానికి ఈ మ్యాచ్‌లో పంత్ పలుమార్లు బౌలర్ల ఆగ్రహానికి గురయ్యాడు. అనేక బంతులు అతని శరీరానికి బలంగా తగిలాయి. కొన్ని దెబ్బలకు అతను ఫిజియో నుంచి చికిత్స కూడా తీసుకున్నాడు. అయితే వెన్నుచూపని పంత్.. కొత్త బౌలర్ వెబ్‌స్టర్ బౌలింగ్ లో లాంగ్ ఆన్ మీదుగా భారీ షాట్ కొట్టాడు. బంతి సైట్ స్క్రీన్‌పై చిక్కుకోవడాన్ని దాన్ని తీసేందుకు గ్రౌండ్ స్టాఫ్ రంగంలోకి దిగింది. నిచ్చెన వేసుకుని మరీ ఆ బంతిని తీశారు. ఆ షాట్ వీడియోను ఎంజాయ్ చేయండి.


## ఆసీస్ పదునైన బౌలింగ్.. పంత్‌కు అన్నీ దెబ్బలే

**సిడ్నీ:** ఆస్ట్రేలియాతో సిడ్నీలో జరుగుతున్న చివరి టెస్టులో భారత బ్యాటర్ రిషబ్ పంత్ తీవ్రంగా పోరాడాడు. ఆస్ట్రేలియా బౌలర్లలు బాడీలైన్ బంతులతో ఇబ్బంది పెడుతున్నా.. ధైర్యంగా ఎదుర్కొన్నాడు. ఇప్పటికే పలుమార్లు రిషబ్ శరీరానికి బంతులు బలంగా తగిలాయి. వికెట్‌ను కాపాడేందుకు తీవ్రంగా శ్రమించాడు. రెండు సార్లు ఫిజియో కూడా గ్రౌండ్‌లోకి వెళ్లాల్సి వచ్చింది. ఓసారి స్టార్క్ వేసిన బౌన్సర్.. పంత్ భుజం వద్ద తగిలింది. బోలాండ్ వేసిన మరో బంతి అతని థై ప్యాడ్స్ పైభాగాన తగిలింది. దీంతో ఫిజియో వచ్చి పంత్‌కు చికిత్స అందించాల్సి వచ్చింది.ఆస్ట్రేలియా బౌలర్లు ఇవాళ ఉదయం నుంచి తమ స్పీడ్ బౌలింగ్‌తో భారత బ్యాటర్లను ముప్పుతిప్పలుపెడుతున్నారు.



అయినా కానీ పంత్ నిలకడగా స్కోరింగ్ చేసి .. చివరకు బోలాండ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. రవీంద్ర జడేజాతో కలిసి కీలక ఇన్నింగ్స్ ఆడాడు పంత్. ఆ ఇద్దరూ అయిదో వికెట్‌కు ఇప్పటికే 48 రన్స్ జోడించారు. మెల్‌బోర్న్ టెస్టు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో సెంచరీ చేసిన నితీశ్ రెడ్డి.. సిడ్నీ టెస్టులో డకౌట్ అయ్యాడు. పంత్ అవుటైన తర్వాత బంతికే నితీశ్ రెడ్డి కూడా ఔటయ్యాడు. 57 ఓవర్లలో ఇండియా ఆరు వికెట్ల నష్టానికి 120 రన్స్ చేసింది.

# 72 రన్స్‌కే 4 వికెట్లు.. ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే పనిలో పంత్, జడేజా



**సిడ్నీ:** టీమ్‌ఇండియా బ్యాట్స్‌మెన్ మరోసారి మెల్‌బోర్న్ టెస్టును గుర్తుచేశారు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా సిడ్నీ వేదికగా జరుగుతున్న చివరి టెస్టులోనూ భారత ఆటగాళ్లు వైఫల్యాల బాటవీడలేదు. వరుసగా విఫలమవుతున్న రోహిత్‌పై విశ్రాంతి పేరుతో టీమ్‌మేనేజ్‌మెంట్ వేటు వేయడంతో ఏస్ పేస్ బౌలర్ బుమ్రా జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన టీమ్‌ఇండియాకు ఆసీసీ బౌలర్లు చుక్కలు చూపిస్తున్నారు. పదునైన బౌలింగ్‌తో బెంబేలెత్తిన భారత్ టాప్‌ఆర్డర్ కుప్పకూలింది. లంచ్ విరామ సమయానికి 57 రన్స్ మాత్రమే చేసి మూడు వికెట్లు కోల్పోయింది పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది.లంచ్ తర్వాత ఆచితూచి ఆడుతున్న సీనియర్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీని బోలాండ్ బోల్తా కొట్టించాడు. ఇన్నింగ్ 31.3వ ఓవర్‌లో ఆఫ్‌సైడ్ వెళ్తున్న బంతిని వెంటాడిన కోహ్లీ (17) స్లిప్‌లో దొరికిపోయాడు. దీంతో 72 రన్స్ వద్ద నాలుగో వికెట్ కోల్పోయింది. ప్రస్తుతం క్రీజులో రిషభ్ పంత్ (15), జడేజా (4) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే పనిలో పడ్డారు. 42 ఓవర్లు ముగిసే సరికి టీమ్‌ఇండియా 4 వికెట్ల నష్టానికి 82 రన్స్ చేసింది.

# రోహిత్ శర్మ కెరీర్‌పై ఉత్కంఠ..! ఇక రిటైర్మెంట్ తప్పదా?

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో వెనుకంజలో ఉన్న టీమిండియా.. కీలకమైన సిడ్నీ టెస్టులో రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మను టీమ్ మేనేజ్‌మెంట్ పక్కనపెట్టింది. మెల్‌బోర్న్ టెస్టులో పరాజయం అనంతరం కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు టీమిండియా తీవ్ర విమర్శలను ఎదుర్కొంటున్నది. సిడ్నీ టెస్టుకు హిట్‌మ్యాన్‌ను పక్కన పెట్టే అవకాశాలున్నాయని వార్తలు వచ్చాయి. అందరూ ఊహించినట్లుగానే టీమ్ మేనేజ్‌మెంట్ రోహిత్‌పై వేటు వేసింది. కెప్టెన్సీ పగ్గాలను ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు అప్పగించింది. టాస్ సమయంలో మైదానంలోకి వచ్చిన కెప్టెన్ బుమ్రా.. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ విశ్రాంతి తీసుకుంటున్నాడని తెలిపాడు.రోహిత్ భవితవ్యంపై ఊహాగానాలు.సిడ్నీ టెస్టుకు రోహిత్ శర్మ దూరమైన నేపథ్యంలో టెస్టుల్లో అతని భవితవ్యంపై ఊహాగానాలు మొదలయ్యాయి. ఇప్పటికే హిట్‌మ్యాన్ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించాడు. అమెరికా, వెస్టిండిస్ వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్‌ను నెగ్గిన తర్వాత విరాట్‌తో పాటు రోహిత్ సైతం రిటైర్మెంట్‌ను ప్రకటించారు. తాజాగా టెస్టుల్లో కొనసాగింపుపై ఉత్కంఠ నెలకొన్నది. ఇకపై రోహిత్ ఈ ఫార్మాట్‌లో కనిపించే అవకాశం లేదని.. రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని పలువురు మాజీ ఆటగాళ్లు పేర్కొన్నారు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అల్లు అర్జున్ మాస్ తాండవం చూశారా.. ‘పుష్ప 2’ నుంచి ‘గంగో రేణుక తల్లి’ వీడియో సాంగ్ రిలీజ్.!

అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ చిత్రం ‘పుష్ప 2 ది రూల్’ . సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో రష్మిక కథానాయిక నటించింది. డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వరల్డ్ వైడ్‌గా రూ.1760 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. మరికొన్ని రోజుల్లో అత్యధిక కలెక్షన్స్ సాధించిన బాహుబలి(రూ.1804 కోట్ల) సినిమా రికార్డును కూడా ఈ చిత్రం అధిగమించనుంది.ఇదిలావుంటే.. ఈ మూవీ నుంచి ఫుల్ వీడియో సాంగ్‌లను చిత్రబృందం ఒక్కొక్కటిగా వదులుతున్న విషయం తెలిసిందే.




ఇప్పటికే ‘పుష్ప రాజ్’సాంగ్‌తో పాటు ‘కిస్సిక్’దమ్ముంటే పట్టుకోరా షెకావత్ సూసేకి.. అగ్గిరవ్వ మాదిరే ఉంటాడే నా సామి సాంగ్‌లను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా ‘గంగో రేణుక తల్లి’ జాతర వీడియో సాంగ్‌ను విడుదల చేసింది. ఈ జాతర ఎపిసోడ్‌లో అల్లు అర్జున్ మాస్ తాండవం చేశాడు. దాదాపు 30 నిమిషాలకు పైగా ఉన్న ఈ సీన్ బన్నీ కెరీర్‌కు హైలెట్‌గా నిలిచింది. ఆస్కార్ అవార్డు విజేత చంద్రబోస్ ఈ పాటకు లిరిక్స్ అందించగా.. మహాలింగం పాడాడు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించాడు. థియేటర్‌లో ఉర్రుతలు ఊగించిన ఈ సాంగ్‌ను మీరు కూడా చూసేయండి.

# నెగెటివ్ ఫీడ్‌బ్యాక్ ఎఫెక్ట్.. ఏంటీ చిరంజీవి విశ్వంభర టీం మారిందా..?

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవిబ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి విశ్వంభర సోషియో ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రానికి బింబిసార ఫేం వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆష్రిత వేముగంటి నండూరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.కాగా షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి ఇంట్రెస్టింగ్ న్యూస్ ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది. గతేడాది విడుదల చేసిన టీజర్‌పై నెగెటివ్ ఫీడ్ బ్యాక్ రావడంతో విశ్వంభర టీం ఒరిజినల్ సీజీ టీంను మార్చేసిందట. ఈ వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్ చేస్తుండగా మేకర్స్ నుంచి స్పష్టత రావాల్సి ఉంది. మరి ఇదే



నిజమైతే విశ్వంభర ట్రైలర్‌ను ఎలా కట్ చేయబోతున్నారన్నది సర్వత్రా ఆసక్తికరంగా మారనుందడంలో ఎలాంటి సందేహం లేదు.ఈ చిత్రాన్ని 2025 జనవరి 10న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించగా.. పలు కారణాల వల్ల వాయిదా పడ్డది. కొత్త డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి ఆర్ఆర్ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సంగీతం ఒదిస్తున్నారు.విశ్వంభర టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. సినిమాపై అంచనాలు పెంచడమే కాకుండా సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. విశ్వంభర వీఎఫ్ఎక్స్ పార్ట్ ప్రేక్షకుల అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్.

# ధిమాకున్నోడు చేయాలే.. ఆసక్తికరంగా సత్యరాజ్ త్రిబాణధారి బార్బరిక్ టీజర్

బాహుబలి ఫేం సత్యరాజ్ లీడ్ రోల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం త్రిబాణధారి బార్బరిక్ . మైథలాజికల్ కాన్సెప్ట్‌తో వస్తోన్న ఈ చిత్రానికి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షేర్ చేసిన టైటిల్ గ్లింప్స్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. మరోవైపు సత్యరాజ్ పోషిస్తున్న డ్యాక్టర్ శ్యామ్ కథు పాత్ర లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ముందుగా ప్రకటించిన ప్రకారం టీజర్ లాంచ్ చేశారు మేకర్స్.
స్వీయ నాశనానికి మూడు ద్వారాలున్నాయంటూ మొదలైంది టీజర్. గిది నువ్వో నేనో చేసే పని కాదు.. ధిమాకున్నోడు చేయాలే. ఒకడు తాచుపాము తోకను తొక్కాడు. ఆ పాము తొక్కినవాడిని కాటేయబోతుంది. మరి తొక్కించిన వాడి సంగతేంటి..? అంటూ సాగుతున్న సంభాషణలు సినిమాపై క్యూరియాసిటీ పెంచుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. సత్యరాజ్ బార్బరిక్ పాత్రలో జీవించేశాడని టీజర్ క్లారిటీ ఇచ్చేస్తుంది.ఈ మూవీలో వశిష్ఠ ఎన్ సింహా, సంచి రాయ్, సత్యం రాజేశ్, క్రాంతి కిరణ్, వీటీవీ గణేశ్, మొట్ట రాజేంద్ర, ఉదయ భాను ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని టాలీవుడ్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్‌పై విజయ్‌పాల్ రెడ్డి అడిధాలా నిర్మిస్తున్నారు. పోషిస్తున్నారు.ఈ సినిమా భీముడు మనవడు, ఘటోత్కచుడు కుమారుడు బార్బరిక్ కథ ఆధారంగా వస్తోంది. ఎవరు తాతా



ఇతను..? అని చిన్నారి అడుగగా.. ప్రపంచం గుర్తించని గొప్ప యోధుడమ్మా.. భీష్ముడా తాతా..? హహ కాదమ్మా.. అంటూ సాగే డైలాగ్స్‌తోపాటు మాధవా.. వెయ్యేనుగుల బలశాలి భీముడికి మనవడిని. ఘటోత్కచుడుకు కుమారుడిని అంటూ బార్బరిక్ పాత్ర ఇంట్రడక్షన్ వీడియో సినిమాపై అంచనాలు పెంచుతోంది.

# 12 ఏండ్లకు థియేటర్లలోకి.. విశాల్ మదగజరాజ రిలీజ్ టైం ఫిక్స్

తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ విశాల్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న విశాల్‌కు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి బయటకు వచ్చింది. విశాల్ నటించిన చిత్రాల్లో ఒకటి మదగజరాజ యాక్షన్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రాన్ని సుందర్ సీ డైరెక్ట్ చేశాడు. అంజలి, వరలక్ష్మి శరత్‌కుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. సంతానం, సోనూసూద్ కీలక పాత్రల్లో



నటించారు. 2013 పొంగల్ కానుకగా జనవరిలోనే విడుదల కావాల్సిన ఈ సినిమా పలు కారణాలతో వాయిదా పడ్డది. 12 ఏండ్ల లాంగ్ గ్యాప్ తర్వాత థియేటర్లలో సందడి చేసేందుకు రెడీ అయింది.జెమినీ ఫిల్మ్ సర్క్యూట్ తెరకెక్కించిన ఈ చిత్రం జనవరి 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. అజిత్‌కుమార్ నటి ంచిన విదాముయార్చి సంక్రాంతి బరిలో నుంచి తప్పుక ోవడంతో విశాల్ టీం ఈ నిర్ణయం తీసుకుందట.


# కోటి రూపాయలు అయిన ఇస్తాను కానీ నా పుస్తకాలు ఇవ్వను : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



విజయవాడలోని ఇందిరాగాంధీ మైదానంలో 35వ బుక్ ఫెస్టివల్ ప్రారంభమయిన విషయం తెలిసిందే. ఈ బుక్ ఫెస్టివల్‌ను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జనవరి 2న సాయంత్రం లాంఛనంగా ప్రారంభించారు. 234 స్టాళ్లతో అనేకమంది ప్రచురణకర్తలు ఈ మహోత్సవంలో పాల్గొననున్నారు. సాహితీ నవజీవన్ బుక్ లింక్స్ అధినేత పిడికిలి రామకోటేశ్వరరావు పేరును ఈ బుక్ ఫెస్టివల్ ప్రాంగణానికి పెట్టారు. ప్రధాన సాహితీవేదికకు ఈనాడు అధినేత దివంగత రామోజీరావు పేరు పెట్టారు. విద్యార్థుల కార్యక్రమాలు జరిగే ప్రతిభా వేదికకు దివంగత పారిశ్రామిక వేత్త రతన్ టాటాపేరు పెట్టారు. ఈ పుస్తక మహోత్సవం 2వ తేదీనుంచి 12వ తేదీ వరకు జరుగనున్నాయి.అయితే ఈ బుక్ ఫెస్టివల్‌లో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. కోటి రూపాయలు అయిన ఇవ్వడానికి వెనుకాడను కానీ నా దగ్గర పుస్తకాలు ఉన్న ఇవ్వడానికి ఆలోచిస్తాను. పుస్తకాన్ని ఇవ్వాలి అంటే నా సంపదను ఇచ్చినట్లే అని నాకు అనిపిస్తుంది. కర్ణుడు కవచ కుండలాలను కోసేస్తే ఎలా బాధ పడుతాడో తెలీదు కానీ..
నా పుస్తకం ఇవ్వాలంటే కింద, మీద పడిపోతాను అంత మమకారం పుస్తకాలు అంటే అని పవన్ చెప్పుకోచ్చాడు. పుస్తక పఠనం లేకపోతే నేను ఎలా ఉండేవాడినో అనిపిస్తది. నేను ఇంటర్ కూడా ఎందుకు ఆపేశాను అంటే నేను కోరుకుంటున్న చదువు పుస్తకాల్లో, క్లాస్ రూంలో లేదు అందుకే ఇంటర్ ఆపేశాను. రవీంద్రనాథ్ ఠాగూర్ స్కూలుకి వెళ్లకుండా ఇంట్లోనే కూర్చొని చదువుకున్నాడు.. నేను ఠాగూర్ గారి ప్రేరణతో ఆయన లాగే చెట్లు, మొక్కలు చూస్తూ పుస్తకాలు పెట్టుకొని ఉండిపోయాను అంటూ పవన్ కళ్యాణ్ చెప్పుకోచ్చాడు.

# ఫైనల్‌గా తెలుగులో.. కవిన్ బ్లడీ బెగ్గర్ ఓటీటీ స్ట్రీమింగ్ అప్‌డేట్

కోలీవుడ్ యాక్టర్ కవిన్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం బ్లడీ బెగ్గర్ శివ బాలన్ ముత్తుకుమార్ దర్శకత్వం వహించిన ఈ మూవీ దీపావళి కానుకగా థియేటర్లలో విడుదలై మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. మరోవైపు డిజిటల్ ప్లాట్‌ఫాంలో తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు




ఓటీటీలోకి కూడా వచ్చేసింది.బ్లడీ బెగ్గర్ ప్రస్తుతం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియోలో తమిళంలో ప్రీమియర్ అవుతుండగా.. తెలుగు వెర్షన్ కూడా అందుబాటులోకి వచ్చేసింది. బ్లడ్ బెగ్గర్ తెలుగు వెర్షన్ ఇప్పుడిక ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇప్పటివరకు బ్లడీ బెగ్గర్ తెలుగు వెర్షన్ భారతీయేతర (ఇండియా బయట) ప్రేక్షకులకు సన్ నెక్స్ట్‌లో అందుబాటులో ఉంది. తాజాగా అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందరూ వీక్షించే అవకాశం వచ్చేసింది. ఇంకేంటి మరి బ్లడీ బెగ్గర్‌పై మీరూ ఓ లుక్కేయండి. ఈ చిత్రాన్ని బ్యానర్‌పై స్టార్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ నిర్మించారు.నెల్సన్ దిలీప్‌కుమార్ తొలి ప్రొడక్షన్ వెంచర్‌గా వచ్చిన బ్లడీ బెగ్గర్ మరి తెలుగు ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన రాబట్టుకుంటుందనేది మారింది.

# ట్రిప్‌కు రకుల్ ప్రీత్ సింగ్, ప్రగ్యా జైశ్వాల్ బైబై.. ఎక్కడికెళ్లారో తెలుసా..?



రకుల్ ప్రీత్ సింగ్ ప్రగ్యా జైశ్వాల్ ఈ ఇద్దరు భామల గురించి తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అక్కర్లేదు. తెలుగులో టాప్ యాక్టర్లతో నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న రకుల్, ప్రగ్యా ప్రొఫెషనల్ కమిట్‌మెంట్స్‌తో బిజీగా ఉన్నారు. ఈ ముద్దుగుమ్మలు బెస్ట్ ఫ్రెండ్స్ అని తెలిసిందే.ఇక ఎప్పుడూ ఏదో ఒక షూటింగ్ షెడ్యూల్‌తో బిజీగా ఉండే ఇటీవలే కాస్త విరామం తీసుకుని ట్రిప్ వేశారు. ఇంతకీ వీళ్లిద్దరూ ఎక్కడికెళ్లారనే కదా మీ డౌటు. ఇటీవలే ఇద్దరూ కలిసి లండన్ వెకేషన్‌కు వెళ్లారు. నా బెస్ట్ బంచ్‌తో బెస్ట్ సిటీకి. గుడ్‌బై లండన్.. మీరు ఆతిథ్యం అపూర్వం.. అంటూ ప్రగ్యాజైశ్వాల్ ట్రిప్ ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది.లండన్ వీధుల్లో చక్కర్లు కొడుతూ క్రిస్మస్‌ను సెలబ్రేట్ చేసుకున్నారు. తమకిష్టమైన ఆహారాన్ని ఎంజాయ్ చేశారు. ప్రగ్యాజైశ్వాల్ అంతకుముందు రకుల్ ప్రీత్ సింగ్ భర్త జాకీ భగ్నానీ బర్త్ డే సెలబ్రేషన్స్‌లో సందడి చేసింది. ప్రగ్యా జైశ్వాల్ ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# మహేశ్, రాజమౌళి ప్రాజెక్ట్ రిలీజ్ ఎప్పుడో చెప్పిన రామ్ చరణ్..

అగ్ర నటుడు రామ్ చరణ్ తేజ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో ఈ సినిమా వస్తుండగా.. దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ మూవీ సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా గురువారం మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. రామ్ చరణ్



డ్యూయల్ రోల్స్‌లో నటించిన ఈ ట్రైలర్ ఫుల్ యాక్షన్ ప్యాక్డ్‌గా సాగగా.. సినిమపై అంచనాలను మరింత పెంచింది. అయితే ఈ ట్రైలర్ ఈవెంట్‌కి రాజమౌళి ముఖ్య అతిథిగా వచ్చి సందడి చేశాడు.అయితే ఈ వేడుకలో యాంకర్ సుమ రాజమౌళి ముందు రామ్ చరణ్‌ని అడుగుతూ.. చరణ్ గారు మహేశ్ బాబు రాజమౌళి ప్రాజెక్ట్ ఎప్పుడు విడుదల అవుతుందో చెప్పగలుగుతారా అని అడుగుతుంది. దీనికి రామ్ చరణ్ సమాధానమిస్తూ.. మళ్లీ కోవిడ్ లాంటివి ఉంటే లేట్ అవుతుందేమో కానీ ఇప్పుడు అవి లేవు కదా.. ఏడాదిన్నరలోపు ఈ సినిమా వచ్చేస్తుంది అంటూ రామ్ చరణ్ చెప్పుకోచ్చాడు. దీంతో పక్కనే రాజమౌళి మాట్లాడుతూ.. బాగానే ట్రైనింగ్ ఇచ్చాను అందుకే ఇలా చెబుతున్నాడు అంటూ నవ్వులు పూయించాడు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861